


TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 143 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 29 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# అకస్మాత్తుగా సీఎం రేవంత్ రెడ్డి

# సెక్యూరిటీలో భారీ మార్పులు!

- బెటాలియన్ పోలీసుల ఆందోళన నేపథ్యంలో మార్పు
- సీఎం ఇంటి వద్ద బెటాలియన్ పోలీసులను తప్పించిన సీఎం సెక్యూరిటీ వింగ్
- వారి స్థానంలో ఆర్మ్ డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రత



**శాసనసభ / హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా వ్యవహారాలు చూసుకునే సీఎం సెక్యూరిటీ వింగ్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రతలో ఈ మార్పులు జరిగాయి. ఇప్పటివరకు సీఎం ఇంటి వద్ద బెటాలియన్ పోలీస్ సిబ్బంది భద్రతను చూసుకునేవారు. ముఖ్యమంత్రి ఇంటి వద్దకు వచ్చే వారి తనిఖీలు, భద్రత అన్నీ వీరే చూసుకునేవారు. అయితే ఇప్పుడు అకస్మాత్తుగా సీఎం సెక్యూరిటీ వింగ్ వారిని తొలగించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి ఆ బాధ్యత అప్పగించారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి ఇంటికి మూడు వైపులా 22 మంది టీజీఎస్పీ సిబ్బంది ఉండేవారు. ఇక నుంచి వారి స్థానాల్లో ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది విధులు నిర్వహిస్తారు.పోలీసుల ఆందోళనల నేపథ్యంలో మార్పులు ప్రస్తుతం రాష్ట్రంలో బెటాలియన్ పోలీసుల ఆందోళన జరుగుతోంది. 'ఒకే పోలీస్ – ఒకే రాష్ట్రం' పేరుతో గత 5 రోజులుగా ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. తమకు సాధారణ పోలీసుల తరహాలో డ్యూటీలు వేయాలని, సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. సెలవుల విషయంలో పాత పద్ధతినే అనుసరిస్తామని డీజీపీ జితేందర్ ప్రకటించినా వారు ఆందోళనలు విరమించలేదు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి 10 మందిని ఉద్యోగాల నుంచి తొలగించారు. మరో 39 మందిని సస్పెండ్ చేశారు.ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి ఇంటి వద్ద ఎలాంటి సమస్య రాకుండా ఉండేందుకు సీఎం సెక్యూరిటీ వింగ్ అక్కడ ఉన్న టీజీఎస్పీ సిబ్బందిని తొలగించి ఆ డ్యూటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందికి అప్పగించారు. మరోవైపు సచివాలయం వద్ద విధుల్లో ఉన్న సిబ్బందికి కూడా సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు చేయరాదని, లైక్ చేయడం, ఫార్వర్డ్ చేయడం కూడా వద్దని సెక్రటేరియెట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సిబ్బందికి సూచించారు.

# మోదీ నాలుగవసారి

## ప్రధాని అవుతారు...

### బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు



- నాలుగోసారి ప్రధాని చేసేందుకు కట్టుబడి పనిచేయాలని పార్టీ నేతలకు పిలుపు 2
- మోదీ ప్రధాని అయిన నాటి నుంచి ప్రత్యేక ప్రేమను చూపుతూ మద్దతిస్తున్నారని ప్రశంస
- ఇటీవల జరిగిన ఎన్డీయే భేటీలో ఆసక్తికర వ్యాఖ్యలు

**ఢిల్లీ / శాసనసభ :** నరేంద్ర మోదీని నాలుగవసారి ప్రధానమంత్రిని చేసేందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలంటూ పార్టీ నేతలకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ పిలుపునిచ్చారు. మోదీ నాలుగవసారి ప్రధాని అవుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇటీవల జరిగిన ఎన్డీయే భేటీలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేసినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.ఎన్డీయే భేటీలో నరేంద్ర మోడీపై నితీశ్ కుమార్ ప్రశంసలు జల్లు కురిపించారు.

# హైడ్రా బ్లాక్‌మెయిల్ సంస్థ...

## రేవంత్ రెడ్డిపై

## హత్య కేసు నమోదు చేయాలి

- కూకట్‌పల్లిలో బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
- నోటీసులు ఇవ్వకుండానే పేదల ఇళ్లు కూలగొడతారా? అని ఆగ్రహం
- ప్రభుత్వమే అనుమతులిచ్చి...ఇప్పుడు కూలగొట్టడంపై కేటీఆర్ ఆగ్రహం



**శాసనసభ / హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రాపై హత్య కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతల భయంతో కూకట్‌పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... అర్థం పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్‌పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేశారని మండిపడ్డారు.

మిగతా »»2లో

## మట్టితో చేసిన దీపాలతో పర్యావరణానికి,

# ఆరోగ్యానికి ఎంతో మేలు



- మట్టి దీపాల వాడకంతో కులవృత్తులకు రక్షణ కలుగుతుందన్న పొన్నం
- మట్టితో చేసిన ఉత్పత్తుల వినియోగంతో కుమ్మర్లకు ఉపాధి అవకాశం అని వెల్లడి
- చేతివృత్తిదారులకు అవకాశాలు పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి

మిగతా »»2లో

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన

# అదానీ గ్రూప్ సంస్థల అధినేతలు



- చంద్రబాబుతో రాజేశ్ అదానీ, కరణ్ అదానీ సమావేశం
- ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చ
- కీలక రంగాల్లో పెట్టుబడులపై ప్రజంటేషన్

**అమరావతి / శాసనసభ :** అదానీ ఎక్స్ పోర్ట్స్ లిమిటెడ్ ఎండీ రాజేశ్ అదానీ,అదానీ పోర్ట్స్, సెజ్ లిమిటెడ్ ఎండీ కరణ్ అదానీ నేడు ఏపీ సీఎం చంద్రబాబును కలిశారు.ఏపీలో పెట్టుబడులకుగల అవకాశాలపై వారు చర్చించారు. పోర్టులు,మైనింగ్,రింగ్ రోడ్, ఐటీ, టూరిజం, ఏఐ వంటి కీలక రంగాల్లో రాష్ట్రవ్యాప్త ంగా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించే ప్రాజెక్టుల ఏర్పాటుపై వారు సీఎంకు ప్రజంటేషన్ ఇచ్చారు. అంతేకాకుండా, అమరావతి పునర్ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని,స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ సాకారం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ మేరకు అదానీలతో సమావేశంపై చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

# ప్రచారంలో మదర్ థెరిస్సా

## ప్రస్తావన..పాత జ్ఞాపకాలు

## పంచుకున్న ప్రియాంక



**ఢిల్లీ / శాసనసభ :** వయనాడ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకాగాంధీ దూసుకుపోతున్నారు. సోమవారం కొండ నియోజకవర్గంలో ప్రియాంక ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మిగతా »»2లో

# రాష్ట్రంలో నడుస్తున్నది

## ప్రజాపాలన కాదు. ప్రజా పీడన



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదు. ప్రజా పీడన అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ..11 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ వర్గానికి మేలు చేయలేదని,ధర్నాలతో రాష్ట్రం అట్టుడికి పోతుందన్నారు హరీష్ రావు. నోటికి వచ్చినట్లు మాట్లాడటం మాత్రమే సీఎం రేవంత్ రెడ్డికి తెలుసు అని, హామీలు అమలు చేయమని అడిగితే నోటికి వచ్చినట్లు సీఎం తిడుతున్నారన్నారు. కేసీఆర్ పథకాలను రేవంత్ రెడ్డి కొనసాగించడం లేదని, రెండు పంటలకు కేసీఆర్ రైతు బంధు ఇచ్చారని, రైతులకు రైతుబంధు రాలేదన్నారు. రాష్ట్రంలో పత్తి రైతులకు మద్దతు ధర రావడం లేదని ఆయన మండిపడ్డారు. రైతులు రోడ్డు ఎక్కితే రేవంత్ రెడ్డి మొద్దునిద్ర పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. వరి పండించిన రైతులకు బోనస్ రావడం లేదని, అశోక్ నగర్ కు వెళ్లి రాహుల్ గాంధీ

మిగతా »»2లో

# సీవీ ఆనంద్ సంచలనం:

# హైదరాబాద్‌లో 144 సెక్షన్



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్.. సంచలన నిర్ణయం తీసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. నెల రోజుల పాటు అంటే– నవంబర్ 28వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఇది అమలులో ఉండబోతోంది. అనంతరం అప్పటి పరిస్థితులను బట్టి దీన్ని ఎత్తివేయాలా?లేక కొనసాగించాలా?అనేది నిర్ణయిస్తారు. హైదరాబాద్‌లో తరచూ వివిధ ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు ధర్నాలు, ఆందోళనలు,రాస్తారోకోలు, బైఠాయింపులు, నిరసన ప్రదర్శనలను నిర్వహిస్తూ వస్తోండటం వల్ల నగర ప్రజలు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోన్నారని,శాంతి భద్రతల సమస్య లు తలెత్తుతున్నాయనే కారణంతో 144 సెక్షన్ విధించామని సీవీ ఆనంద్ వెల్లడించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023లోని సెక్షన్ 163 ద్వారా తనకు సంక్రమించిన అధికారాల ఆదారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సెక్షన్ 144 అమలులో ఉన్న ఈ నెల రోజుల పాటు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలకు అనుమతి ఉండదు.

మిగతా »»2లో

శాసనసభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 29 అక్టోబర్ - 2024

# స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ అవగాహన సదస్సు పాల్గొన్న ఏసిపి జి.శంకర్ రాజు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/అల్వాల్ శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 28:** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్ సూచనల మేరకు ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ వన్ బి.కె రాహుల్ హెగ్డే పర్యవేక్షణలో పోలీస్ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మహంకాళీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులకు శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజు హాజరై ఓపెన్ హౌస్ నిర్వహించారు.ఇందులో భాగంగా స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,వాడే పరికరాల గురించి,సిగ్నల్స్ గురించి రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలతో పాటు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అలాగే పిల్లలు కూడా చిన్నతనం నుండి ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కలిగి ప్రాణాలను కాపాడుకుంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ మహంకాళీ ట్రాఫిక్ ఎస్ఐ పి.మహేష్,ఏఎస్ఐ శివరాజు,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఉమ్మడి జిల్లాకి ఒక ఆయిల్ ఫెడ్ కేంద్రం



**శాసనసభ / హైదరాబాద్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గండుగులపల్లి తన నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించి.. మలేషియా టూర్ పూర్తి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఆయిల్ ఫామ్ పెద్ద ఎత్తున సాగుచేయడం కోసం మన రాష్ట్రం లో 31 జిల్లాలకు అనుమతులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ తో పాటుగా 14 ప్రయివేటు కంపెనీలు పామాయిల్ విస్తరణ కు ముందుకొచ్చాయని, ప్రతి ఉమ్మడి జిల్లాకి ఒక ఆయిల్ ఫెడ్ కేంద్రం ఉంటుందన్నారు. ఏడాదికి లక్ష ఎకరాల లక్ష్యం ఉంది కాని ముందుకు వెళ్లడం లేదని, రాష్ట్రంలో 80 శాతం చిన్న సన్నకారు రైతులున్నారన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. పామాయిల్ సాగులో అంతర పంటలకు సైతం సబ్సిడీ ఇస్తామని, మలేషియా లో అంతర పంటలు లేవని, గుట్టల పైనే సాగు చేస్తున్నారన్నారు. పొట్టి విత్తనం, మిషన్ లు పరిశీలన కు వెళ్లామని, ఫైబర్ గెడలు సౌకర్యంగా ఉన్నాయన్నారు. సబ్సిడీ తో గెడలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, మనకంటే మెరుగైన పద్ధతులు అన్వేషించాం కానీ ఆశించినంతగా లేవని ఆయన వ్యాఖ్యానించారు. పామాయిల్ వ్యర్థాలతో వస్తువుల తయారీ యూనిట్ లు పెట్టుకోమని మలేషియా వారిని అడిగామని, 70 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే దిగుమతి అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల.అంతేకాకుండా.. రైతుకు ఉన్న శాపాలు ఎవరికి ఉండవు. నష్టం రాని పంట వెయ్యాలి. పామాయిల్ వల్ల ఈ పదేళ్లలో రైతులు స్థిరపడ్డారు. వక్క, పామాయిల్, కోకో, మిరియం, జాజి. పంటలపై దృష్టి పెడదాం. పామాయిల్ కు 20 వేలు కనీస ధర ఇచ్చేలా డిమాండ్ చేస్తున్నా. లక్ష కోట్లు బయటకి ఇచ్చే బదులు వడ్డీ ఖర్చుతో లక్షల ఎకరాలు సాగు చేయవచ్చు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

# మట్టితో చేసిన దీపాలతో పర్యావరణానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు: మంత్రి పొన్నం ప్రభాకర్

మట్టితో చేసిన ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దీపావళి పండగను పురస్కరించుకొని మట్టి దీపాలు మాత్రమే వినియోగించాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మట్టితో తయారు చేసిన వస్తువులకు ప్రధాన్యం ఇవ్వాలని బలహీన వర్గాల శాఖ మంత్రిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మట్టి చాయ్ కప్పులు, మట్టితో చేసిన వాటర్ బాటిల్స్ వాడుతూ చేతివృత్తిదారులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు దోహదపడాలని మంత్రి కోరారు.

# ప్రచారంలో మదర్ థెరిస్సా ప్రస్తావన.. పాత జ్ఞాపకాలు పంచుకున్న ప్రియాంక

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. మదర్ థెరిస్సాను గుర్తుచేసుకున్నారు. తన తండ్రి రాజీవ్ గాంధీ హత్య జరిగిన కొద్ది రోజులకు మదర్ థెరెసా మమ్మల్ని పలకరించడానికి ఇంటికి వచ్చారని.. అప్పుడు తనకు 19ఏళ్లు అని చెప్పారు. ఆమె వచ్చిన సమయంలో జ్వరంతో బాధపడుతున్నానని.. అమ్మను పలకరించిన అనంతరం థెరెసా తన దగ్గరికి వచ్చి తలపై చేయి పెట్టి ఆశీర్వదించారన్నారు. నిరుపేదల కోసం పని చేయాలని తనను ఆహ్వానించారని గుర్తుచేశారు. దాదాపు 6 సంవత్సరాల తర్వాత తాను వారి సంస్థతో కలిసి పని చేయడానికి వెళ్లినట్లు చెప్పారు. అక్కడ ఉన్న సోదరీమణులతో కలిసి బాత్రూంలు శుభ్రం చేయడం, వంట చేయడం వంటి పనులు చేసినట్లు తెలిపారు. అప్పుడే కష్టాల్లో ఉన్న వారికి సమాజం ఎలా చేయూతనందిస్తుందో తెలుసుకున్నానన్నారు. వయనాడ్ విపత్తు సమయంలో తోటివారికి ఎలా సాయం చేయాలో మదర్ థెరెస్సా మాటలు రుజువు చేశాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల సమస్యల గురించి ఆలోచిస్తుందని ప్రియాంక అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వ్యాపారవేత్తలైన తన స్నేహితులకు అనుకూలంగా పాలసీలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. నవంబర్ 13న వయనాడ్ బైపోల్ ఎన్నిక జరగనుంది. ఇప్పటికే ప్రియాంకపై పోటీగా బీజేపీ కూడా బలమైన అభ్యర్థిని నిలబెట్టింది. బీజేపీలో క్రియాశీలకంగా ఉన్న నవ్య హరిదాస్‌ను బరిలోకి దింపింది. ఈమె కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. రెండు జాతీయ పార్టీలు పోటీపోటీగా ప్రచారం చేస్తున్నారు.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి పోటీ చేశారు. రెండు చోట్ల నుంచి భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే గాంధీ కుటుంబానికి కుంచుకోట అయిన రాయ్‌బరేలీ స్థానాన్ని ఉంచుకుని..స్థానాన్ని రాహుల్‌గాంధీ వదులుకున్నారు.వయనాడ్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 13న పోలింగ్ జరుగుతుండగా.. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి.

# జన్వాడ ఫామ్ హౌస్ కేసు: రాజ్ పాకాల పిటీషన్ పై హైకోర్టు కీలక ఆదేశాలు!

**శాసనసభ / హైదరాబాద్ :** జన్వాడ ఫామ్ హౌస్ పార్టీకి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య రగడ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు మోకిలా పోలీసులు నోటీసులను జారీ చెయ్యగా, ఆయన విచారణకు హాజరు కాకుండా కోర్టును ఆశ్రయించారు.ఇక ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్ విచారించిన హైకోర్టు ధర్మాసనం ఆయనకు కాస్త ఊరట కలిగించే నిర్ణయం వెల్లడించింది.పోలీస్ నోటీసులు ఇచ్చినా పోలీసుల ఎదుట హాజరుకాని కేటీఆర్ బావమరిది.ఈరోజు ఉదయం 11 గంటలకు తమ ముందు హాజరు కావాలని కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు మోకిలా పోలీసులు నోటీసులు జారీ చేశారు .అడ్రస్ ప్రూఫ్ లతో పాటు కేసుకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలని పోలీసులు కోరారు ఇక విచారణకు రాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా పోలీసులు నోటీసులలో హెచ్చరికలు జారీ చేశారు. కానీ ఆయన పోలీసుల ఎదుట హాజరు కాలేదు.

**కోర్టు కీలక ఆదేశాలు**

ఇక కోర్టులో రాజ్ పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ విచారించిన హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసుల విచారణకు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారమే ఈ కేసులో దర్యాప్తుకు ముందుకు వెళ్లాలని కోర్టు పోలీసులకు సూచించింది.

**రాజ్ పాకాల తరపు వాదనలు ఇలా**

ఈరోజు విచారణ జరపగా పిటిషనర్ తరపు న్యాయవాది మయూర్ రెడ్డి తన వాదనలు వినిపించారు. రాజ్ పాకాల ఇంట్లో పార్టీ చేసుకుంటే



అక్రమంగా పోలీసులు వచ్చి దాడి చేశారని, రాజ్ పాకాల ఉద్యోగికి డ్రగ్ పాజిటివ్ వస్తే, రాజ్ పాకాల ను నిందితుడిగా చేర్చారని పేర్కొన్నారు. డ్రగ్స్ టెస్టుకు శాంపిల్స్ ఇవ్వాలని మహిళలను కూడా ఇబ్బంది పెట్టారని, వారు కోర్టు ధర్మాసనం ముందు వాదించారు.

**ఎవరిని అరెస్టు చేయలేదన్న ప్రభుత్వం తరపు న్యాయవాది**

ప్రతిపక్ష నేత కేటీఆర్ బావమరిది కాబట్టే ఆయనను టార్గెట్ చేశారని, రాజకీయ దురుద్దేశంతోనే ఆయన పైన కేసులు పెట్టారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనను వినిపించి ఇప్పటివరకు కేసులో ఎవరిని అరెస్టు చేయలేదని అక్రమంగా మద్యం బాటిల్స్ లభించడంతో పాటు ఒక వ్యక్తికి డ్రగ్స్ తీసుకున్నట్టు పాజిటివ్ రావడంతో విచారణ జరుపుతున్నామని తెలిపారు.రాజ్ పాకాలకు నిబంధనల మేరకే 41 నోటీసులు ఇచ్చామని వెల్లడి మేము ఎవరిని అరెస్టు చేస్తామని ఎక్కడా చెప్పలేదని పేర్కొన్నారు. ఇందులో రాజకీయ దురుద్దేశం లేదని రాజ్ పాకాలకు నిబంధనల మేరకే 41 నోటీసులు ఇచ్చామని కోర్టుకు ఏఏజీ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. ఇక విచారణలో సమాచారం లేదా ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తరపున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు.

# బానిస బ్రతుకులు బ్రతుకుతున్నాం.. సీఎం రేవంత్ రెడ్డికి, డీజీపీకి పోలీస్ కుటుంబాల సంచలన లేఖ!

**శాసనసభ / హైదరాబాద్ :** టీజీఎస్పీ పోలీస్ కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , డీజీపీ జితేందర్ కు, అలాగే టీఎస్ఎస్పీ ఏడీజీపీకి వన్ స్టేట్ వన్ పోలీస్ విధానం అమలు కోసం తమ ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటితో తమ బాధను అర్థం చేసుకోవాలని లేఖ రాశారు.తాము శాంతియుత మార్గంలో నిరసన తెలుపుతున్నామని, రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానం అమలు చెయ్యాలని కోరారు.

**తీవ్ర ఒత్తిడిలో రిజర్వ్ పోలీస్ కుటుంబాలు**

తాము ఒక చోట తమ భర్తలు మరోచోట ఉండాల్సి వస్తుందన, ఏదైనా హెల్త్ ఎమర్జెన్సీ వచ్చినా వారు రాలేకపోతున్నారని, అయితే తమకు సెలవు కావాలని గట్టిగా అడిగితే పై అధికారులు ఇబ్బంది పెడుతున్నారని వారు తమ గోడు వ్యక్తం చేశారు.కుటుంబాలకు దూరంగా వారు, మాకు అవసరం అయినప్పుడు అండగా మా వాళ్ళు లేకపోవటం కారణంగా మేము చాలా ఒత్తిడికి గురవుతున్నామని పేర్కొన్నారు.

**బానిస బ్రతుకులు బ్రతుకుతున్నాం**

ఒక్కోసారి రెండు నెలలైనా ఇంటికి రాని పరిస్థితులు మమ్ములను ఆవేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఉద్యోగానికి ఆబ్సేంట్ కాలేక ఆత్మ స్థైర్యాన్ని కోల్పోయి బానిస బ్రతుకులు బ్రతుకుతున్నారని వాపోయారు. నెలల పాటు దూరంగా ఉండటం కారణంగా ఇంటికి వచ్చిన తండ్రిని సొంత బిడ్డలు గుర్తు పట్టటం లేదని, తండ్రి ప్రేమకు దూరంగా తమ పిల్లలు పెరుగుతున్నారని అన్నారు.

**పశువుల కొట్టం కంటే దారుణంగా వసతి**

అదే విధంగా హైదరాబాదులో టీజీఎస్పీ వారికి ఇచ్చే వసతి కూడా దారణం అన్నారు. హుస్సేనీ ఆలం, కవాడిగూడ, రాజేంద్రనగర్, బేగంపేట్ మొదలగు పోస్టింగ్స్ పశువులు, పందులు నివసించే దానికన్నా దారుణంగా ఉంటాయని, అలాంటి చోట తమ వారిని ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న రూములలో పది పది మందికి పైగా ఉంటూ.. అందులోనే టాయిలెట్స్, ఆ దుర్వాసనలతో ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు.

**తమ పిల్లల భవిష్యత్ ఏంటి?**

రాత్రిపూట దోమలు, బొద్దింకలు, నల్లులు బాధ భరించలేక



ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వారి గోడు పట్టించుకోవాలన్నారు.తమ భర్తలను సిక్స్ మంత్స్ బెటాలియన్‌లో సిక్స్ మంత్స్ హైదరాబాద్‌లో తిప్పుతుంటే, మా పిల్లలను స్థిరంగా ఎక్కడ చదివించుకోలేకపోతున్నామని, తమ పిల్లల స్థానికత ప్రశ్నార్థకం అవుతుందని తాము ఒకే చోట ఉంటే, తమ భర్తలకు దూరంగా జీవితాంతం బ్రతకాల్సి వచ్చేలా ఉందని వాపోయారు.

**టీజీఎస్పీ పోలీసుల్లో భాగం కావడం తప్పా?**

తమ వాళ్ళు ఇంటికి వచ్చిన సంతోషం ఎంతో సేపు ఉండటం లేదని, ఎప్పుడు వెళ్తారో అన్న ఆందోళన ప్రతీ క్షణం తమను బాధిస్తుందన్నారు. తమ వారిని అసలే పోలీసుల మాదిరిగా పరిగణించటంలేదని, టీజీఎస్పీ పోలీసుల్లో భాగం కావడం తప్పా? అని వారు లేఖలో ప్రశ్నించారు. సివిల్ ఏఆర్ వర్కర్ల కుటుంబాలు ఒకే పరీక్షకు హాజరై పోలీసు అధికారులుగా మారినంత సంతోషంగా ఈరోజు తమ కుటుంబాలు ఎందుకు లేవు? అని వారు ప్రశ్నించారు.

**తమ ఆందోళనలో ఎవరి ప్రమేయం లేదు**

దయచేసి తామంతా ఎందుకు ఆవేదనలో ఉన్నామో ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తాము జీతాలు పెంచాలని, టీఏ, డీఏ పెంచాలని ఆందోళన చేయటం లేదని, ఇందులో ఎలాంటి ప్రలోభాలు, ఎవరి ప్రమేయాలు లేవని పేర్కొన్నారు. మా పిల్లల మీద ప్రమాణం చేసి చెప్తున్నాం ఇది నిజం అంటూ వారు తమ కన్నీటి లేఖలో పేర్కొన్నారు. సివిల్ కానిస్టేబుల్ తరహాలో తమకు కూడా కుటుంబంతో గడిపేలా సమయం ఇచ్చేలా డ్యూటీలు ఇవ్వాలని, ఏక్ పోలీస్ విధానం అమలు చెయ్యాలని వారు లేఖలో పేర్కొన్నారు.

# టపాసుల షాపు నిర్వాహకులు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**శాసనసభ/హైదరాబాద్ :** టపాసుల దుకాణ దారులు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్. అబిడ్స్ బొగ్గులకుంటలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదానికి గురైన క్రాకర్స్ దుకాణ ప్రాంతాన్ని పరిశీలించారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన క్రాకర్స్ దుకాణాన్ని ఆ పక్కనే ఆహుతి అయిన టిఫిన్ సెంటర్‌ను పరిశీలించి ప్రమాదానికి కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు ఏవీ రంగనాథ్. అగ్నికి పూర్తిగా తగలబడిన దుకాణం పరిసరాలను, దుకాణం లోపలి భాగం ఏ మేర దెబ్బతిన్నది



అనేది నేరుగా షట్టర్‌లోకి వెళ్లి రంగనాథ్ పరిశీలించారు. టపాసుల దుకాణ దారులు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లోనే క్రాకర్స్ దుకాణాలను ఏర్పాటు చేయాలని రంగనాథ్ తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన దుకాణానికి అనుమతులు లేవని.. ఆ దగ్గర్లోని బహిరంగ ప్రదేశంలో దీపావళి సందర్భంగా తాత్కాలిక క్రాకర్స్ దుకాణం ఏర్పాటు చేయడానికి అనుమతులు పొంది.. ఇక్కడ షట్టర్లో ఎలాంటి అనుమతులు లేకుండా.. అమ్మకాలు చేపట్టారని స్థానిక అధికారులు హైడ్రా కమిషనర్‌కు వివరించారు.

( మొదటి పేజీ తరువాయి )

# హైడ్రా బ్లాక్‌మెయిల్ సంస్థ... రేవంత్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేయాలి: కేటీఆర్

హైడ్రా అనే బ్లాక్‌మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి.. నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడతామంటూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం భయానక వాతావరణం సృష్టించిందని ఆరోపించారు. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ తన ఇల్లు కూలగొడతారేమోనని ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. బుచ్చమ్మ కుటుంబాన్ని చూస్తే బాధేస్తోందన్నారు. బుచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి... పన్నులు కట్టించుకొని... ఇప్పుడు అదే ప్రభుత్వం కూలగొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా కారణంగానే బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుందన్నారు. ఇది ఆత్మహత్య కాదని, హైడ్రా అనే సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన హత్య అన్నారు. రేవంత్ ప్రభుత్వం దిక్కుమాలిన చర్యలతో పేదలు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదశ్రీ అనే పాప ఏడుస్తూ పుస్తకాలు తీసుకుంటానంటే కూడా తీసుకోనీయకుండా ఇల్లు కూల్చారని విమర్శించారు. ఇంత అమానవీయంగా ప్రవర్తించడం దారుణమన్నారు.అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు కడతామని... ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కట్టింది లేదు... పేదల ఇళ్లను మాత్రం కూల్చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌లోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రేవంత్ రెడ్డి అరాచకం గురించి చర్చించుకుంటున్నారని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి, ఆయన కేబినెట్ మంత్రులు ఏం చేస్తున్నారో ప్రజలంతా చూస్తున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్ దందా చేస్తున్నారా? అని నిలదీశారు. నీ మంత్రులది, నీ తమ్ముళ్లదీ ఇదే దందానా? బిల్డర్లను బెదిరించి చందాలు తీసుకోవడానికే ఈ ప్రభుత్వం ఉందా? గరీబోళ్ళ ఇళ్లు కూలగొట్టి హైడ్రా పేరుతో దందా చేస్తున్నారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో ఈరోజు అరాచక ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. గరీబోళ్ల పొట్ట కొట్టే ప్రభుత్వ చర్యలపై తాము పోరాడుతామన్నారు. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగ బట్టిందన్నారు. కచ్చితంగా ఈ ప్రభుత్వం మీద మనమంతా తిరగబడాలని పిలుపునిచ్చారు.

# మోదీ నాలుగవసారి ప్రధాని అవుతారు... బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రధానిగా మోదీ అధికారం చేపట్టిన నాటి నుంచి బీహార్‌కు తిరుగులేని మద్దతు అందిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రం పట్ల ప్రత్యేక ప్రేమను చూపుతూ అభివృద్ధికి పాటుపడుతున్నారని నితీశ్ కుమార్ కొనియాడారు.రాష్ట్రానికి చక్కగా సేవ చేస్తున్న బీజేపీతో సుదీర్ఘ కాలం నుంచి పొత్తు ఉందని ఈ సందర్భంగా నితీశ్ కుమార్ పేర్కొన్నారు. బీజేపీ బలమైన భాగస్వామి అని వ్యాఖ్యానించారు. అయితే కొన్ని సంకీర్ణ భాగస్వామ్య పక్షాల ప్రభావంతో కూటమి పలు సవాళ్లను ఎదుర్కొందని ఆయన అంగీకరించారు. ఆర్జేడీతో పొత్తు పెట్టుకోవడానికి, తన మునుపటి నిర్ణయాలలో మంత్రి విజేంద్ర యాదవ్‌తో పాటు కొంతమంది వ్యక్తులు కారణమని వ్యాఖ్యానించారు. "ఈ వ్యక్తులే ఆర్జేడీతో జతకట్టమని నాకు సలహా ఇచ్చారు" అని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదు.ప్రజా పీడన

ఫీజు రియంబర్ మెంట్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఉద్యోగులను రేవంత్‌రెడ్డి మోసం చేశారన్నారు హరీష్ రావు.అంతేకాకుండా. .'బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు 15 డీఏలు ఇచ్చింది. కనీసం ఒక్క డీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ఒక్క రూపాయి ఇవ్వడం లేదు. రేవంత్ రెడ్డికి విషం తప్ప విజన్ లేదు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి నన్ను బాడీ షేమింగ్ చేశారు. మూసీ విషయంలో కేటీఆర్ రేవంత్ రెడ్డి అవినీతిని బయటపెట్టారు. కేటీఆర్ కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి డ్రామా అట్టర్ ఫ్లాఫ్ అయింది. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు ఎక్కుతున్నారు. ఫ్యామిలీ ఫంక్షన్ జరిగితే దుష్ప్రచారం చేస్తున్నారు. అది ఫార్మ్ హౌస్ కాదు ఇళ్ళు.. రేవ్ పార్టీ అయితే ఫ్యామిలీ మెంబర్స్ ఉంటారా%ౄ%? క్యారెక్టర్ ను దెబ్బతీయడం సరికాదు. కేటీఆర్, కేటీఆర్ సతీమణి వెళ్లారని అసత్య ప్రచారం చేస్తున్నారు. మా పైన కుట్రతో దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. మూసీ పేరుతో ఢీల్లికి మూటలు పంపాలని అనుకుంటున్నారు. నల్గొండ జిల్లా రైతులతో రాజకీయం చేస్తున్నారు. మూసీ శుద్దిని ప్రారంభించింది కేసీఆర్. కాంగ్రెస్ ఎమ్మెల్సీ రోడ్డు ఎక్కిన పరిస్థితి చూస్తున్నాం.రేవంత్ రెడ్డి ఉద్యోగాలు ఊడగొడుతున్నారు. పోలీసులు సెలవు కావాలంటే సర్వీసు నుండి తొలగిస్తున్నారు. పండుగ,పెళ్లిళ్ల సీజన్ లో ఎవరైనా 144 సెక్షన్ పెడతారా. కంచెలు లేని పాలన అని ఆంక్షల పాలన తెచ్చారు. బండి సంజయ్ తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తానా అంటే బండి సంజయ్ తందానా అంటున్నారు. సీనియర్ మంత్రులు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారని బండి సంజయ్ అన్నారు. బండి సంజయ్ రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. బండి సంజయ్ రాష్ట్రంలో సమస్యలపై ఎందుకు స్పందించడంలేదు. ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీపై బీజేపీ ఎందుకు కొట్లాడటం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందా%ౄ%ఆర్.ఎస్.బ్రదర్స్ ప్రభుత్వం నడుస్తోందా. పోలీస్ కానిస్టేబుల్స్ గురించి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదు.' అని హరీష్ రావు మండిపడ్డారు.

# సీవీ ఆనంద్ సంచలనం: హైదరాబాద్‌లో 144 సెక్షన్

బహిరంగ సభలు, ర్యాలీలను నిర్వహించడం నిషేధం. ఎలాంటి ప్లకార్డులు, జెండాలను ప్రదర్శించడానికీ పోలీసులు అనుమతి ఇవ్వరు. అయిదుగురు కంటే ఎక్కువ మంది ఒకేచోట గుమికూడి ఉండకూడదు. ధర్నాలను లోయర్ ట్యాంక్ బండ్, ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లల్లో ఆందోళనలను నిర్వహించడానికి అనుమతి లేదు.ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో తరచూ ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతూ వస్తోన్నందున నగర పోలీస్ కమిషనర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇటీవలే గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనలు పెద్ద ఎత్తున జరిగిన విషయం తెలిసిందే. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సైతం అరెస్ట్ అయ్యారు.తాజాగా రాష్ట్రంలో ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని, సెలవుల విధానంలో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ బెటాలియన్లల్లో పని చేస్తోన్న స్పెషల్ పోలీసులు ఆందోళనలకు దిగుతున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సచివాలయం వద్ద బైఠాయించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సెక్షన్ 144ను విధించినట్లు తెలుస్తోంది.

శాసనసభ



## తెరెటి యాదయ్య ఘనంగా ప్రథమ వర్థంతి ఆయన సేవలు మరువలేని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు





**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 28) :** యాచారం మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి తెరేటి యాదయ్య ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన సతీమణి లక్ష్మమ్మ సర్పంచిగా, ఆయన ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు యాచారం గ్రామపంచాయతీకి ప్రజాప్రతినిధిగా సేవలందించారు. వారి సేవలు గ్రామ ప్రజలు కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో కీలకమైన పదవులు చేపట్టారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీ మండలానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు. చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీని అభివృద్ధికి కృషి చేశాడు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు శ్రీనివాస్, జంగయ్య గౌడ్, బిక్షమయ్య గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తీవ్రమైన దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ప్రజలు



**చండూరు అక్టోబర్ 28 (శాసనసభ న్యూస్ ) :** చండూరు మున్సిపల్ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రోడ్డుపై దుమ్ము ధూళి లేవకుండా వాటర్ కొట్టించాలని ప్రజలు కాంట్రాక్టర్ ని వేడుకుంటున్నారు. ఈ తీవ్రమైన దుమ్ము ధూళితో ప్రతిరోజు వాహనదారులు స్కూల్ కి వెళ్లే విద్యార్థులు గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నామని వెంటనే రోడ్డుపై వాటర్ కొట్టించాలని మున్సిపల్ ప్రజలు కోరుచున్నారు కోట్ల రూపాయల పెట్టి రోడ్డు పనులు చేయిస్తున్నారు కానీ ప్రజల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని దుమ్ము దూళి రాకుండా వాటర్ రోడ్డుపై ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి రోడ్డుపై దుమ్ము ధూళి లేవకుండా వాటర్ కొట్టించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీని నియమించాలని ప్రయత్నిస్తున్న అధికారులు

**చండూర్ అక్టోబర్ 28 (శాసనసభ న్యూస్):** చండూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిడ్ డే మీల్స్ కు సంబంధించిన ఏజెన్సీని నియమ నిబంధనలకు విరుద్ధంగా నియమించాలని ప్రయత్నిస్తున్న అధికారులు. విద్యార్థిని, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నియమ నిబంధనల ప్రకారం ఏజెన్సీని నియమించాలి.

## పేద విద్యార్థినికి రూ.లక్ష సాయం చేసిన తీన్మార్ మల్లన్న



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28 :** ఎమ్మెల్సీ తీన్మాన్ మల్లన్న మానవత్వం చాటుకున్నారు. నల్గొండ జిల్లా చింతపల్లికి చెందిన ఇటిక్యాల మంజులకి ముగ్గురు సంతానం. అందులో రెండో అమ్మాయికి ఎంబీబీఎస్ సీట్ వచ్చింది. చదివించేంత స్తోమత లేకపోవడంతో మల్లన్న సాయం చేసేందుకు ముందుకొచ్చారు. సోమవారం నాడు రూ.లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేద విద్యార్థినికి సాయం చేసిన మలన్నను కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

## ఆదిభట్ల లో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభం





**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. 15వ వార్డు పటేల్ గూడలో 30 లక్షల రూపాయల నిధులతో ఇందిరా గాంధీ చౌరస్తా నుండి వీర హనుమాన్ పొదుపు సంఘం వరకు, 9వ వార్డు మమ్మరాజుగూడ 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, 11వ వార్డు బొంగులూరు దర్గా నుండి బద్దం ధనమ్మ ఇంటి వరకు 10 లక్షల రూపాయల సిసి రోడ్డు, 1వ వార్డ్ ఆదిభట్లలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సాయశక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల కోరిక మేరకు అవసరమైన చోట ప్రజల అభిప్రాయం తీసుకొని ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించి మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ప్రభుత్వం సహకారంతో మరిన్ని నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, కౌన్సిలర్లు మర్రి అర్చన రామ్ రెడ్డి, కమిషనర్ బాలకృష్ణ,డి ఈ స్వరన్ కుమార్,స్థానిక నాయకులు, ప్రజలు, వివిధ కాలనీల పెద్దలు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు సీడ్స్ వారి ఆధ్య ప్రతి పంట పై క్షేత్ర ప్రదర్శన





**చండూర్ అక్టోబర్ 28 (శాసనసభ న్యూస్) :** చండూరు మండల కేంద్రం లోని దోనిపాముల గ్రామానికి చెందిన నీలకంఠం నరసింహ అనే ఆదర్శ రైతు సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి ఆధ్య (ఎన్.సి.ఎస్.- 1134) అనే పత్తి రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు ఆధ్య అనే పత్తి వంగడం అన్ని రకాల నేలలకు అనుకూలం, అన్ని రకాల చీడ పీడలను తట్టు కొనే శక్తి కలిగి వుంటుంది ఈ రకం పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది, అలాగే గులాబి రంగు పురుగు ఉధృతి నుండీ తప్పించుకొని మొదటి కోతలోనే 80% పత్తి తీసుకోవడానికి అనుకూలంగా ఉండి అధిక దిగుబడి అందిస్తుంది. అధిక మొక్కల సాంద్రత పద్ధతికి అనుకూలంగా ఉంటుందని టి.ఎస్.ఎల్. సైదులు చెప్పినారు. స్థానిక డీలర్స్ మాట్లాడుతు ఖర్చు తక్కువ దిగుబడి అధికం అన్నారు. అలాగే వివిధ గ్రామాలనుండి రైతులు పాల్గొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు ప్రతినిధి ఎమ్.ఒ. సతీష్ కుమార్ రెడ్డి పాల్గోన్నారు.

## అక్రమ వెంచర్ ను నెలమట్టం చేసిన అబ్దుల్లాపూర్మెట్ రెవేన్యూ అధికారులు




**అబ్దుల్లాపూర్ మెట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28 :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం లష్కర్ గూడా గ్రామపంచాయతీ పరిధిలోని సూరమయ్యగూడలో పట్ట భూమితో పాటు ప్రభుత్వానికి చెందిన సర్వే నంబర్ 128/1 లో 0-25 గుంటల భూమిని కలుపుకొని అక్రమ లేఔట్ చేసి,ఏలాంటి ఆధారాలు లేకుండా పాత లేఔట్ చూపిస్తూ ప్రజలకు అమ్మడం జరిగింది. అయితే ఈ వెంచర్ను మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అప్పటి ప్రభుత్వ అండదండలతో తతంగం నడిపించినట్టు సమాచారం. అయితే ఈ విషయం అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దార్ దృష్టికి రాగా స్థానిక అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, తహసిల్దార్ తో సహా రెవెన్యూ సిబ్బంది సోమవారం ఈ అక్రమ వెంచర్లో జెసిబి సహాయంతో కడిలను తీసివేసి నెలమట్టం చేయడం జరిగింది. ఈ భూమి పూర్తిగా ప్రభుత్వానికి చెందినదని తెలిపే బోర్డును అక్కడ పాత రు. ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దార్ హెచ్చరించారు.

## ఈడీ ఆఫీసుకు ఐఏఎస్ అమోయ్ కుమార్ బాధితులు



**శాసనసభ /హైదరాబాద్ :** ఐఏఎస్ అమోయ్ కుమార్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని పలువురు బాధితులు హైదరాబాద్ బషీర్ బాగ్ లో ఈడీ అధికారులను కలిశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా గతంలో పనిచేసిన అమోయ్ కుమార్ పై రంగారెడ్డి జిల్లా వట్టినపులపల్లిలోని.. శంకర్ హిల్స్ ప్లాట్స్ పర్చేజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. 1983లో రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టి నాగులపల్లిలోని 460 ఎకరాల్లో.. 3,333 ప్లాట్లను కొనుగోలు చేశామని అసోసియేషన్ సభ్యులు లక్ష్మీ కుమారి, కృష్ణారెడ్డి లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా తమ ప్లాట్ లను వేరే వారిపై రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఇప్పుడు ఓనర్లమైన తమను ప్లాట్ల దగ్గరికి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి అండతో తమ ప్లాట్ లను వ్యవసాయ భూమిగా చిత్రీకరించి..విద్యుత్ పర్మిషన్ తీసుకొని కబ్జా చేశారని తెలిపారు. కేటిఆర్ స్నేహితుల కంపెనీలు అయిన ఫోనెక్స్, శ్రీనిధి కంపెనీలకు కట్టబెట్టారని ఆరోపించారు. అప్పటి మంత్రి ప్రోద్భలంతోనే కలెక్టర్ అమోయ్ కుమార్ స్థలాల బదలాయింపు చేశారని పేర్కొన్నారు. అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు సుమారు 200 ఎకరాల తమ ఫ్లాట్ లను వేరే వారికి రిజిస్ట్రేషన్లు చేయించారన్నారు. తమ స్థలాన్ని గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు , బ్యూరోక్రాట్స్ ఉన్నారని.. వేల కోట్లు విలువ చేసే తమ ప్లాట్ లను తమకు ఇప్పించాలని.. అవినీతికి పాల్పడిన ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం గోగిరెడ్డి లచ్చిరెడ్డి



**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 28) :** స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యాచారం మండలంలో అత్యధిక సర్పంచ్, ఎంపీటీ స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లచ్చిరెడ్డి అన్నారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో చౌదర్పల్లి, మంతన్ గౌరెల్లి లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మిగతా గ్రామాలను రెండు రోజుల్లో పూర్తి చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకత్వానికి, మండల పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టి కోటి అంజి కి ఘనంగా సన్మానం



**చండూరు అక్టోబర్ 28 (శాసనసభ న్యూస్) :** ఒకే రోజులో 100 సభ్యత్వాలు పూర్తి చేసినందుకు గాను వడ్డేపల్లి గ్రామ బిజెపి నాయకులు వట్టికోటి అంజి కి భారతీయ జనత పార్టీ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సన్మానం చేయడం జరిగింది.

## బీసీల కోసం మరో ఉద్యమం తప్పదు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య




**కొండమల్లేపల్లి, శాసనసభ న్యూస్ అక్టోబర్ 28 :** సోమవారం దేవరకొండ లో నిర్వహించే బీసీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వస్తున్న ఆయనను కొండమల్లేపల్లి మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో అన్ని కులాల నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఎస్వీ కాంప్లెక్స్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు న్యాయం జరిగేలా మరో ఉద్యమం చేపట్టాలని, దానికి అందరి సహకారం కావాలని అన్నారు .నాటి నుండి నేటి వరకు అణగారిన బీసీ వర్గాల కోసం నిర్వరామ కృషి చేస్తున్నానన్నారు .బీసీల పిల్లలను ఉన్నతంగా చదివించి, ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సూచించారు. రాజకీయంగా అగ్రవర్ణాలకు అతీతంగా మేమేం తక్కువ కాదంటూ నిలదొక్కుకోవాలని అన్నారు. పార్టీలకతీతంగా కలుపుకొని పోవాలని బీసీల ఎదుగుదలకు బీసీలే తోడ్పడాలని ఆయన అన్నారు. బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు మాట్లాడారు . బీసీల ఉద్యమం నేడే మొదలైందని అందరం ఏకతాటిపై నడుస్తూ దీనిని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ , అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్ ,గుండెబోయిన లింగం యాదవ్, కొడిదాల వెంకటయ్య, దుర్గయ్య, ఏరుకొండ రాము ,శ్రీహరి గోపాల చారి, నూతన కంటి ఈశ్వర్ ,తోటపల్లి వెంకటయ్య, తోటపల్లి కృష్ణ, తోటపల్లి కిరణ్, రామకృష్ణ ,బొడ్డుపల్లి ముత్యాలు, బొడ్డుపల్లి కిరణ్ ,ఏరుకొండ సైదులు, రవి , సత్యనారాయణ, చనగోని గణేష్,భూతరాజు దాసు, భూతరాజు లింగం, ఊతరాజు భరత్, సల్లోజు శ్రీనివాస చారి, జంగా చారి ,నా రోజు సైదాచారి ,సురేష్, నరేంద్ర చారి ,పరమేష్, పిల్లి కృష్ణ ,మావిళ్ళ శేఖర్ ,పిల్లి సత్యనారి, సతీష్,అంజి, తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా సీ. నారాయణ రెడ్డి.



**రంగా రెడ్డి, ప్రతినిధి, (శాసన సభ) :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా సీ. నారాయణ రెడ్డి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సాదరంగా స్వాగతం పలికారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, కలెక్టరేట్ ఏవో సునీల్, కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు లోబడి భూ సమస్యలను పరిష్కా రించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తూ... జిల్లాలోని ప్రజాప్రతినిధుల సహకారంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అడుగులు వేస్తానని తెలిపారు.అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏ లక్ష్యం కోసమైతే రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేసిందో ఆ ఆశయం కోసం పనిచేస్తానని అన్నారు.

## ఆడపడుచులకు దీపావళి కానుక - కెఎల్ఆర్ చేతుల మీదుగా పంపిణీ.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28 :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీ ఆడపడుచులకు కేఎల్ఆర్...దీపావళి కానుక అందజేశారు. మైనార్టీ ఛైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, ఆహార పదార్థాలు, చీరెలను పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కేఎల్ఆర్ సహా దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ పేదలకు మానవతా దృక్పథంతో సరుకులు పంపిణీ చేయడం సంతోషం అన్నారు.ప్రతీ నాయకుడు, కార్యకర్త, కార్పొరేట్ సంస్థలు పండుగలకు వెస్ట్ ఖర్చులు చేయకుండా బస్తీల్లో సేవ కార్యక్రమాలు చేస్తే పేదరికం పోతుందన్నారు.తనతో పాటు ఇతర నాయకులతో వస్త్రాలు పంపిణీ చేయించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు




**తుర్కయంజాల్, అక్టోబర్ 28(శాసన సభ ) :** రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో పొంగులేటిని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కలిశారు. శాలువా కప్పి సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు

## రాష్ట్రంలో 70 మంది రెవెన్యూ అధికారుల బదిలీ



**శాసనసభ /హైదరాబాద్** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖలో పెద్ద మార్పులను ప్రారంభించారు. ఆయన పుట్టిన రోజునే 70 మంది డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఒకేసారి బదిలీ చేశారు.ఇటీవల రెవెన్యూ సంఘాలు ప్రమోషన్స్ , బదిలీలపై మంత్రిని కలిసి ప్రస్తావించడంతో, ఈ మార్పులు జరిగినాయి. ఈ బదిలీల విండో చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే పలు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు , సివిల్ సప్లయిస్ శాఖల్లో పనిచేసే అధికారులను కూడా బదిలీ చేశారు. కొందరు తమ కోరిక మేరకు స్థానాలు పొందలేక పోయారు, అయితే మరికొందరు ప్రాధాన్యత కలిగిన డివిజన్లకు అనూహ్యంగా బదిలీ అయ్యారు.వేడింగ్‌లో ఉన్న పది ఆర్డీవోలకు పోస్టింగ్స్ లభించాయి, కానీ డిప్యూటీ కలెక్టర్లు ఎల్. రమేష్, ఎన్. ఆనంద్ కుమార్, వి. హనుమా నాయక్‌కు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. వీరిని రెవెన్యూ శాఖలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, భూమాత చట్టం, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం , ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేక అంశాల నేపథ్యములో ఈ బదిలీలు జరిగాయని సమాచారం. భూ పరిపాలనలో అనేక సంస్కరణలు త్వరలో రానున్నాయి. వీటన్నింటిని సమర్థంగా అమలు చేయడానికి అవసరమైన ప్లాట్ ఫారాన్ని మంత్రి పొంగులేటి ఏర్పాటు చేస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



**చండూర్ అక్టోబర్ 28 (శాసనసభ న్యూస్):** మునుగోడు నియోజకవర్గం ఎంపికైన ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటుకు మా గ్రామ పరిధిలో అనువైన స్థలంలో అవసరమైన 29 ఎకరాల అసైన్ భూమి ఎంపిక చేసి పాఠశాల నిర్మాణానికి తోడ్పడగలరని ప్రజలు కోరుతున్నారు. పెరికె .అంజయ్య తండ్రి ముత్తయ్య తాస్కాని గూడెం గ్రామ మాజీ ఉప సర్పంచ్ మాట్లాడుతూ చండూరు మండలంలో 2012లో ఏర్పాటు కావాల్సిన మోడల్ స్కూల్ కొన్ని కారణాల వల్ల ఏర్పాటు కాలేకపోయింది తద్వారా 640 మంది పేద పిల్లలకు ప్రభుత్వ విద్య దూరమైంది కానీ మన చుట్టూ అన్ని మండలాల్లో మోడల్ స్కూల్ విజయవంతంగా నడుస్తున్నాయి. తిరిగి మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న అప్పటి ప్రభుత్వం మారి ఈ కార్యక్రమం రద్దయింది . మన మండలంలోని చాలా మంది పిల్లలు మోడల్ స్కూల్లో చదవాల్సిన పరిస్థితి దాపురించింది . నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వచ్చిన తెలంగాణ గురుకుల పాఠశాలలు ఏర్పాటులో మన మండలానికి కేవలం ఒక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ బాలురు ఏర్పాటయింది కానీ అట్టి భవనం నేడు చండూరు మండలంలో కాకుండా నల్లగొండలోని డాన్ బాస్కో కళాశాలలో తరగతులు నిర్వహణ జరుగుతుంది . చండూరు మండలంలో ప్రభుత్వ విద్య కేవలం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల తప్ప మరో అవకాశాలు లేకుండా పోయింది . అట్టి పాఠశాలలు పరిస్థితి లో భవనాలు ఇదిలావస్థలో మరియు సౌకర్యాలు లేనిచో కొట్టుమిట్టాడుతున్నాయి . అనగా గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఉన్నారు కానీ భవనాలు లేక మండలానికి దూరంగా నిర్వహించబడుతున్నాయి. జిల్లా పరిషత్ పాఠశాలలో భవనాలు ఉన్నాయి కానీ మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు రావడం లేదు . మొత్తం మీద చండూరు మండల ప్రజలు గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించాల్సిన అవసరం ఏర్పడింది . ప్రస్తుతం నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటు మరియు స్థలాల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది . దీనిలో భాగంగా అధికారులు స్థలాల ఎంపికలో నిమగ్నమై ఉన్నారు. దీనికి మా గ్రామంలోని అసైన్డ్ భూమి ప్రధాన రహదారి పక్కన 29 ఎకరాలు అందుబాటులో ఉంది . ఈ స్థలం ప్రధాన రహదారికి ఇరువైపులా చండూరు , మునుగోడు ,గట్టుప్పల్ , నాంపల్లి మండలాలకు వెళ్లె రహదారులకు కూడలిగా ఉంటూ చుట్టూ ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో అందరికీ అందుబాటులో ఉంటుంది దీనికి సంబంధించి గతవారం మా గ్రామ తరపున నేను మాజీ ఉపసర్పంచ్ గా, చండూరు మండల తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కావున పై విషయంలో తమ వంతు కృషి చేసి ఆ స్థలంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు ఎంపిక చేసి దాదాపు 4000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కార్యక్రమంలో తమ వంతు కృషి చేయాలని మనవి . మీరు చేసే ఈ కృషి ఆ 4,000 మంది విద్యార్థుల కుటుంబాల్లో వెలుగులు నింపగలదని ఆశిస్తున్నాను . తద్వారా గ్రామ అభివృద్ధికి సంపూర్ణమైన సహకారం అందించగలరని కోరుతున్నాను.

## 8,300 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్, వెంటనే విడుదల చేయాలి





**ఇబ్రహీంపట్నం శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28 :** సోమవారం ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఎమ్మెల్యే లేకపోవడం తో గేట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ఇబ్రహింపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లోని ప్రజాభవనం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8,300 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ప్రైవేటు యజమాన్యాలు కళాశాలలు బందు పెట్టడం వలన విద్యార్థులు అయోమయంలో పడుతున్నారన్నారు ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు . లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. కనీసం వినతి పత్రం తీసుకోవడానికి కూడా స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడం దుర్మార్గమని అన్నారు స్థానిక ఎమ్మెల్యేలు కూడా అందుబాటులో లేకపోతే విద్యార్థులకు చెప్పుకోవాలని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాబట్టి ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీల్ పేపర్స్ నాకు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యేలను మంత్రులను ఇక్కడ వచ్చిన అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల శ్రీకాంత్ , ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బోడ వంశీ , ఏర్పుల తరంగ్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విప్లవకుమార్ , అలాగే ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్ , మధు , సంపత్ , సందీప్ విక్కీ , వినయ్ 1000 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం పరిసరాల్లో 163 సెక్షన్?



**శాసనసభ న్యూస్, స్టేట్ నెట్వర్క్ ఇంచార్జ్ అక్టోబర్ 28 :** టీజీఎస్పీ కానిస్టేబుళు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో పోలీసులు సోమవారం ఉదయం నుండి సెక్రటేరి యట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులు మోహరించారు.పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు.ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా,వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.ఆదివారం భార్యాపిల్లలతో రోడ్డెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది.తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు.గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రోడ్డెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర నలుమూలల నుంచి బెటాలియన్ కానిస్టేబుళ్లు నగరానికి బయలుదేరినట్టు సమా చారం. పోలీసుల ఆంక్షలు, తనిఖీలు నడుమ.. ఎత్తుకు పైఎత్తులు వేస్తూ నగరబాట పట్టిన బెటాలియన్ కానిస్టే బుళ్ల సచివాలయ ముట్టడి ఎక్కడికి దారితీస్తుందోనని, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28 :** నల్గొండ జిల్లా కలెక్టర్ గా ఇలా త్రిపాఠి, నల్గొండలో పని చేసిన నారాయణరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లారు.

## బిసిఆత్మీయ సమ్మేళనంలో మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్ కు ఘనంగా సన్మానం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 28 :** దేవరకొండ వైష్ణవి గార్డెన్లో జరిగిన బీసీ ఆత్మీయ సమ్మేళనంలో బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పాల్గొని చింతపల్లి మండలం తక్కలపల్లి గ్రామానికి ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు తన ఐదు సంవత్సరాల గౌరవ వేతనాన్ని గ్రామ మౌలిక సదుపాయాల కోసం వాడినందుకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్ కు సేవలందించినందుకుగాను బహుజన సాహిత్య నేషనల్ అవార్డు వచ్చినందుకు ఆర్ కృష్ణయ్య చేతుల మీదిగా ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.

## బీఆర్ఎస్ అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఎవరిని సూచిస్తే వారినే పీఏసీ ఛైర్మన్‌గా నియమించాం



**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పీఏసీ సభ్యుల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రిష్ణారెడ్డి, గీతారెడ్డిని పీఏసీ చైర్మన్లుగా చేశామని, కేంద్రంలో రాహుల్ గాంధీ సూచించిన కేసీ వేణుగోపాల్ పీఏసీ చైర్మన్ అయ్యారని ఆయన గుర్తు చేశారు. హరీష్ రావు నామినేషన్ ఎందుకు తిరస్కరించారని మేము అడిగామని, ఇప్పటికైనా ప్రతిపక్ష నేత కేసీఆర్ సూచించిన హరీష్ రావును పీఏసీ చైర్మన్ ను చేయాలన్నారు ప్రశాంత్ రెడ్డి. ఆస్తులు కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలు పార్టీ మారారని పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ చెప్పారని, సాంప్రదాయాలకు విరుద్ధంగా పీఏసీ చైర్మన్ ను నియమించారని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని ఆయన కోరారు. కేసీఆర్ సూచించిన వారిని పీఏసీ చైర్మన్ గా నియమించాలన్నారు ప్రశాంత్ గౌడ్.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వార్షికోత్సవ వేడుకలు



**శాసనసభ / ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం పెద్ద పెండ్యాల గ్రామంలో సోమవారం రాజారపు రాజు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి హాజరై మాట్లాడుతూ.దేశ స్వతంత్ర పోరాటంలో సిపిఐ పార్టీ గణనీయ పాత్ర పోషించిందని అన్నారు. అంతరాలేని సమాజం కోసం దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ ప్రజా ఉద్యమాలు నిర్మించిన చరిత్ర సిపిఐ పార్టీదే అన్నారు.భూస్వాముల చేతుల్లో ఉన్న భూమిని పేదలకు పంచాలని భూసంస్కరణ అమలు చేయాలని భూ పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉంది అన్నారు. ప్రశ్నించే గొంతుకగా దేశవ్యాప్తంగా భారత స్వాతంత్ర ఉద్యమంలో అనేక కుట్ర కేసులలో కమ్యూనిస్టు కార్యకర్తలు నాయకుల పై కేసులు మోపి జైలుకు పంపించిన చరిత్ర మరువలేనిదన్నారు.తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు నాయకులు తమ రక్తం చిందించి పది లక్షల ఎకరాల భూమిని 3000 గ్రామాలను విముక్తి చేసి ఈ ప్రాంత దొరల గడిలను పడగొట్టిన చరిత్ర ప్రజలు ఊపిరిపించుకున్న సంగతి తెలిసిందే అన్నారు. డిసెంబర్ పదో తేదీ నుండి 26 వరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ వార్షికోత్సవము గ్రామ గ్రామాన జెండాలు ఎగరవేసి పార్టీ చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని.. అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి ప్రజా ఉద్యమాలు నడిపిన సిపిఐ పార్టీ చరిత్రను ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ధర్మసాగర్ సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, జిల్లా కార్య వర్గసభ్యులు మునిగాల బిక్షపతి, కర్రే లక్ష్మణ్, బట్టు మల్లయ్య, గోకల రాజయ్య మాలతి శంకర్ నాయక్, మమత గట్టయ్య, ప్రతాప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మరపల్లి సుధాకర్

**శాసనసభ / శాయంపేట :** పరకాల నుండి శాయంపేట మీదుగా వరంగల్ బస్ స్టేషన్ కు వెళ్లేందుకు బస్సును ప్రత్యేక దృష్టి సారించి ప్రజల కోరిక మేరకు ప్రజల పనుల నిమిత్తం బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు అని మరపెల్లి సుధాకర్ అన్నారు వరంగల్ వెళ్లడానికి ప్రజలకు ములుగు రోడ్డు నుండి తిరిగి వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉండేదని అలాంటిది ఈ బస్సుతో అట్లాంటి ఇబ్బంది తప్పిందని తెలిపారు. ఈ బస్సు పున ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కరాటే విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే నాయిని



**శాసనసభ / కాజీపేట :** హనుమకొండ స్పోర్ట్స్: ఆత్మరక్షణకు దోహదపడే మార్షల్ ఆర్ట్స్ శిక్షణతో శారీరక దృఢత్వమే కాకుండా మానసి కంగా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి అన్నారు.విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఫాతిమా నగర్, దర్గా, పద్మశాలి ఫంక్షన్ హాల్ లో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు జరిగాయి. ఆ పోటీల్లో హనుమకొండ సుబేదారి లో ఐ వి వై ఇంటర్నేషనల్ స్కూల్ కి చెందిన విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, బి.సమత రాజ్, కరాటే విద్యార్థులను ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి సన్మానించారు. స్పారింగ్ విభాగంలో శ్రీహాన్, అబ్దుల్, విరాజ్, జయ్యద్, లక్ష్మి, రోహిత, విహాన్, సుహాన్,టియాజ్, కోచ్,మాతంగి.ప్రవీణ్,రవళి, రామకృష్ణ పాల్గొన్నారు.

# నేడు బుగులోని జాతర వేలం పాటలు



**శాసనసభ / రేగొండ :** మండలంలోని తిరుమలగిరి శివారు గుట్టల్లో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర వేలం పాటలు నేడు మంగళవారం రోజు నిర్వహించనున్నట్లు. జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, లడ్డు పులిహోర, పుట్నాలు పేలాలు అమ్ముకొనుటకు వేలంపాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమలగిరి గ్రామపంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు ఈ వేలంపాటలు నిర్వహిస్తామని అన్నారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు 50,000 రూపాయలు, లడ్డు, ప్రసాదం అమ్ముకొనుటకు 50,000, పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు 3000 రూపాయలు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని చైర్మన్ వెంకటస్వామి తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**శాసనసభ / ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో డిఆర్డిఎ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం పరిశీలించారు.సన్న, దొడ్డు రకం ధాన్యాలు కొనుగోలుకు ఏర్పాటు చేసిన రెండు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు సరిపోను బస్తాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దొడ్డు,సన్న రకాల ధాన్యం వస్తుందని, తేమశాతాన్ని పరిశీలిస్తున్నారా అని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉందా, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారా, ధాన్యాన్ని సరిగ్గా క్లీనింగ్ చేస్తున్నారా అని అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, టెంటు, తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. అదే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఆరా



**శాసనసభ / హనుమకొండ :**హనుమకొండ నియోజకవర్గ అభివృద్ధి , సంక్షేమం పట్ల కూడా కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, GWMC కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే అడిగిన ప్రశ్నలకు చాలా వరకు పనులు కావచ్చాయని అధికారులు తెలియజేశారు. టెండర్ లు వేసి ఇంకా పనులను ప్రారంభించని కంట్రాక్టరలకు నోటీసులు అందించి మళ్ళీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.పనులపై జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, భద్రకాళీ బండు పనులు దాదాపు పూర్తి కావచ్చునని తెలిపారు, బొంది వాగు పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో నిర్మించిన శంకు చుట్టూ వాహనాలు నిలిపి ఉండటం వలన చూపరులకు ఇబ్బంది ఉందని తక్షణమే స్థానిక వాహనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని లేని పక్షంలో ట్రాఫిక్ పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహా నగరంలో ఉన్న మున్సిపల్ జవాన్ మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు స్థానికంగా ఉంటూ చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు.వెంటనే పనిచేయని సానిటర్ ఇన్స్పెక్టర్ లను కానీ, జవాన్ లను కానీ వేంటనే పనుల నుంచి తోలగించాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో చాలా చోట్ల డ్రైన్ లు నిండి కనపడటం పట్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.కాజిపేట మార్కెట్, బాలసముద్రం LIC పక్కన మరియు పలు ప్రధాన కూడలిలా వద్ద చిరు వ్యాపారాలు కేటాయించిన స్థలాలలో కాకుండా రోడ్డు మీద వచ్చి వ్యాపారలు చేయడం పట్ల ట్రాఫిక్ కీ, ప్రజా రవాణాకు చాలా ఇబ్బందులు వాస్తున్నాయి సంబంధిత శాఖల అధికారులు పోలీస్ వారి సహాయంతో కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.స్ట్రీట్ వెండర్ లను ఉపయోగించుకోకపోవడం చాలా దురదృష్టకరం. అందరికీ 15రోజుల నిర్ణత సమయం తెలియజేసి సమస్య పరిస్కరించాలి. కాజిపేట్, సోమిడి, గోపాలపురం ప్రాంతాలలో చిన్నపాటి నీటి అసౌకర్యము ఉందని వెంటనే పరిష్కరించాలని, రానున్న వేసవి కాలం నాటికి నగరంలో ఎక్కడ కూడ నీటి ఏద్దడి లేకుండా చూడలని లికేజీలు లేకుండా చూడాలని చిన్న చిన్న పనులను వేంటనే పరిష్కరించాలని తెలిపారు.ఉదృతంగా వ్యాప్తి చెందుతున్న కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కోతుల సంతతికి నివారణ చర్యలు చేపడుతూనే పట్టుకున్న లోతులను పరిసర ప్రాంతాల్లో కాకుండా సూదురా అడవి ప్రాంతాల్లో వదిలేలా చూడాలని తెలిపారు.కుక్కలా బెడదా వలన కూడా చాలా వరకు సమస్యలు తలెత్తున్నాయి. కుక్కలకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ టీకాలు ఇవ్వాలని పట్టిన వాటిని పక్క కాలనీల్లో వదిలివేయడం వలన ఇబ్బందులు పెరుగుతున్నాయి. రెడ్ క్రాస్ వారితో సంప్రదించి వాటి నివారణ పై మరింత అధ్యయనం చేయాలాని తెలిపారు. నగరంలో ఇప్పటికే ఉన్న మరియు నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లు, హాస్పిటల్ లలో మూత్ర విసర్జన శాలలు మరియు పార్కింగ్ తప్పనిరిగా ఉండేలా అధికారులు ఆదేశాలు జారిచేయాలి. పార్కింగ్ ఇవ్వకుండా సెల్లార్ లలో వారి వ్యాపారలు కొనసాగిస్తూ పార్కింగ్ రోడ్డుపై వదిలేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని అన్నారు. కాళోజి కళక్షేత్ర నామకరణ బోర్డులలో తెలుగు, ఇంగ్లిష్ లలో ఉన్నప్పటికి ఉర్దూ బోర్డు కూడా ఉండాలని తెలియజేశారు.శరవేంగంగా పరిణితి చెందుతున్న నేపథ్యంలో నగరంలోని పలు జంక్షన్ లలో ట్రాఫిక్ సిస్టం ఏర్పాటు చేయాలాని గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాల ప్రాంతాలలో వెడల్పు కార్యక్రమం మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు కలిసి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్, రోడ్లు భవనలు,విద్యుత్తు శాఖ,స్మార్ట్ సిటీ, మున్సిపల్ శాఖ,కూడా అధికారులు, దేవదాయ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# 8 కి.మీ.కు ఒక ఆరోగ్య కేంద్రం మంత్రి దామోదర రాజనర్సింహా

**రేగోడు, అక్టోబరు 28 శాసనసభ :** అందరికీ వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రతి 8 కి.మీ.కు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.సోమవారం మెదక్ జిల్లాలో రూ.7 కోట్లతో మంజూరైన బోరంచ నల్లపోచమ్మ ఎత్తిపోతల పథకం అదనపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే రేగోడు–మర్పల్లి, చౌదర్పల్లి– కొత్వాల్‌పల్లి చెరువులకు సింగూర్ జలాలను కాలువల ద్వారా నింపే పనులను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని, మిగిలిన వారికి త్వరలోనే రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. అందోల్ నారాయణ ఖేడ్ మధ్యలో రేగోడు మండలంలో ఐటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.



# అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రమదానం




**శాసనసభ / శాయంపేట :** గట్ల కానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గట్లకానిపర్తి గ్రామం నుండి నరసిములపల్లి కి వెళ్లే దారిలో పిన్నచెరువు (పింజరువు) కట్టమీద ఉన్న ముళ్ల చెట్లను డోజర్ సాయంతో తొలగించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్లు కో కన్వీనర్లు, కమిటీ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్టీసీ బస్సు రావడానికి అన్ని రకాల వాహనాలు రావడానికి, గ్రామ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ అభివృద్ధి కమిటీకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలీస్ జాగృతి కళాబృందం ప్రదర్శన



**శాసనసభ / శాయంపేట :** శాయంపేట మండల కేంద్రంలో వరంగల్ పోలీస్ జాగృతి కళాబృందం వారు సైబర్ నేరాల గురించి రోడ్ యాక్సిడెంట్ ల గురించి మూఢనమ్మకాల ప్రదర్శన ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో పెడదారి పట్టకుండా, మద్యం మత్తులో రోడ్ యాక్సిడెంట్లు గంజాయి గురించి చేతబడుల గురించి ఈ కళాకారులు ప్రదర్శనలు ఇస్తారని దీనిని ప్రజలు ప్రత్యేకంగా అవగాహన కల్పించుకొని ప్రత్యేక శ్రద్ధతో విని పాటించాలని కోరారు ఇలా ప్రదర్శనలువిని ప్రజలలో యువతలో మార్పులు వస్తాయని కోరుకుంటున్నామని గంజాయికి మద్యం మత్తుకు యువత దూరంగా ఉండి భవిష్యత్తును సన్మార్గంలో నడిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లు



**శాసనసభ / నల్లబెల్లి:** నల్లబెల్లి మండలంలోని రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు ( క్రయ విక్రయాలు) అమ్మకం, కొనుగోలు కు సంబంధించిన సరియైన పత్రాలు కలిగి ఉండాలని అమ్మకం దారి యొక్క భూమికి సరియైన పత్రాలు ఉండి స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని. అమ్మకం దారు రైతు భూమి పత్రాలలో ఏ ఒక్క ఆధారం సరిగా లేకున్నా వారు విక్రయించే భూమి రిజిస్ట్రేషన్ చేయబడదని. రిజిస్ట్రేషన్లు సైతం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే చేయడం జరుగుతుందని, మండల ప్రజలు ఎలాంటి పైరవీలు, అపోహాలు లేకుండా నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో పనులు చేసుకోవచ్చునని , తనతోపాటు సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని .వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు మరియు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగానే జారీ చేయబడతాయని. అదేవిధంగా మండల ప్రజలు రెవెన్యూ సిబ్బందికి సహకరించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి తమ పనులు చేయించుకోవాల్సిందిగా కోరుతున్నామని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ అన్నారు

# బాసర పూర్వ విద్యార్థికి ధ్రువపత్రాలు



**బాసర, అక్టోబరు 28 శాసనసభ :** హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థి ఫణికుమార్‌కు యూనివర్సిటీ అధికారులు సోమవారం విద్యార్హత ధ్రువపత్రాలు అందజేశారు.ఫణికుమార్ ఆరేళ్ల పాటు ఇక్కడ చదువుకొని బీటెక్ పూర్తి చేశాడు. అయితే ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ రాకపోవడంతో.. రూ.86 వేల బకాయిలు చెలిస్తేనే ధ్రువపత్రాలు ఇస్తామని అధికారులు తెగేసి చెప్పారు.దీంతో ఫణికుమార్ హైకోర్టును ఆశ్రయించగా.. అతడికి సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందేనంటూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఈ నేపథ్యంలోనే రెండేళ్లుగా సర్టిఫికెట్ల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్న మిగతా 5 వేల మంది కూడా తమకు కూడా సర్టిఫికెట్లు ఇస్తారేమోనని అంతా భావించారు. కానీ వర్సిటీ అధికారులు మిగతా వారికి ధ్రువపత్రాలిచ్చేందుకు సుముఖంగా లేకపోవడంతో.. వారు హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

## 'ధరణి'తో మా ప్లాట్ల కబ్జా

### మధురానగర్ ప్లాట్ యజమానుల ఆరోపణలు



**పంజాగుట్ట,అక్టోబరు28 శాసనసభ** : 'ధరణి' పోర్టల్ సాయంతో తమ ప్లాట్లు కబ్జా చేశారని తట్టి అన్నారం సమీపంలోని మధురానగర్ ప్లాట్ యజమానులు ఆరోపించారు.అప్పటి రంగారెడ్డి కలెక్టర్ అమేయ్ కుమార్ సూచనలతో తమ ప్లాట్లను ధరణిలో ఓ కంపెనీ పేరుపై మార్చారని తెలిపారు. ఇప్పుడు వాటిని చూడడానికి వెళ్తుంటే రౌడీలు బెదిరిస్తున్నారు వాపోయారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిల పేర్లు చెప్పి హెచ్చరిస్తున్నారని తెలిపారు. సోమవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో మధురానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆంజనేయులు, కోశాధికారి పి.నర్సింహారెడ్డి, తదితరులు మాట్లాడారు.1978లో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారం గ్రామంలోని సర్వే నెంబర్ 108, 109, 110, 111ల్లోని సుమారు 70.39 ఎకరాల భూమిని స్థల యజమానులు ఎం.సత్యనారాయణ రెడ్డి, ఎం.బాల్ రెడ్డిలు గ్రామ పంచాయతీ లేఅవుట్ ద్వారా 800 ప్లాట్లుగా చేసి విక్రయించారని తెలిపారు. వారు 1980లో ఎంవీ రంగాచారికి జీపీఏ ఇవ్వడంతో ఆయన కూడా విక్రయించాడు. మధ్యలో కొంతమంది తమ అవసరాల కోసం విక్రయించగా వేరేవారు వాటిని కొనుగోలు చేశారు. ఆ తరువాత కొందరు నకిలీ పత్రాలు సృష్టించి అది తమ స్థలమే అని చెప్పడంతో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు.తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని చెప్పారు. అనంతరం తహసీల్దార్ ట్రైబ్యునల్ అప్పీలు దాఖలు కావడంతో 2012 నుంచి అది పెండింగ్‌లో ఉందని అన్నారు. 2020లో కలెక్టర్‌గా అమేయ్ కుమార్ వచ్చిన తరువాత తమకు ఇబ్బందులు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. తహసీల్దార్ ట్రైబ్యునల్‌లో కేసు పెండింగులో ఉన్నప్పటికీ స్థలాలను ఆయన ధరణిలో ఓ కంపెనీ పేరు మీదికి మార్చారని ఆరోపించారు.


## మేడిగడ్డతో ముంపు



**మహదేవపూర్ రూరల్, అక్టోబరు 28 శాసనసభ** : కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా తమ సాగు భూములు ముంపునకు గురవుతున్నాయని మహారాష్ట్ర రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీతో మహారాష్ట్ర వైపు నష్టపోతున్న ముంపు భూములను గుర్తించడంలో తెలంగాణ, మహారాష్ట్ర అధికారులు అలసత్వం వహించారని, ఫలితంగా తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇరు రాష్ట్రాలకు చెందిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ చైర్మన్ పినాకి చంద్రఘోషకు మహారాష్ట్ర రైతులు సోమవారం లేఖ రాశారు. బ్యారేజీలో పూర్తి స్థాయిలో నీటిని నింపితే మహారాష్ట్ర వైపు అదనంగా 400 ఎకరాల వరకు పంట భూములు నీటమునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముంపు భూముల వివరాలను తప్పుగా చూపిస్తూ అధికారులు చేసిన సర్వేతోపాటు పరిహారం చెల్లింపులోనూ జాప్యం వహించారని పేర్కొన్నారు. ఫలితంగా తామంతా ఆందోళనలకు దిగడంతో మహారాష్ట్ర ప్రభుత్వమే పరిహారం ఇచ్చిందని వెల్లడించారు. బ్యారేజీలో నీటినిల్వ 100 ఎఫ్ఆర్ఎల్ చేరితే అదనంగా ముంపునకు గురయ్యే భూముల సర్వే, పరిహారంపై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టతనివ్వకుండా తమ జీవితాలతో ఇరురాష్ట్రాల ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మరోమారు మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచా మండల కేంద్రంలో తాము నిరసన కార్యక్రమాలు చేపట్టిన క్రమంలోనే అక్కడ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, ఫలితంగా నిరసనను తాత్కాలికంగా విరమించుకున్నామని పేర్కొన్నారు. ప్రాజెక్టుపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో మహారాష్ట్ర వైపు ముంపునకు గురవుతున్న భూములు, పరిహారంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పీసీ ఘోష్‌కు లేఖ రాసిన మహారాష్ట్ర రైతులు భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ పోస్టాఫీసులో రిజిస్టర్ పోస్ట్ చేశారు.

## ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన పత్తి

### ఈ సీజన్‌లో తొలిసారి 40 వేల బస్తాల రాక



**ఖమ్మం మార్కెట్ , అక్టోబరు 28 శాసనసభ** : భారీ ఎత్తున పోటెత్తిన తెల్ల బంగారం (పత్తి)తో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కళకళలాడింది. సోమవారం మార్కెట్‌కు సుమారు 40 వేల పత్తి బస్తాలు అమ్మకానికి వచ్చాయి. కొత్త పత్తి సీజన్‌లో మార్కెట్‌కు ఇంత భారీగా పంట రావడం ఇదే ప్రథమం. మార్కెట్‌కు శని, ఆదివారాలు వరుసగా రెండు రోజులు సెలవులు కావడంతో సోమవారం రైతులు భారీగా తమ పంటను మార్కెట్‌కు తెచ్చారు.మార్కెట్‌కు గత కొద్ది రోజులుగా రోజుకు 8 నుంచి 10 వేల బస్తాల పత్తి వస్తుండగా సోమవారం ఒక్కసారిగా 40 వేల బస్తాలకు పైగా అమ్మకానికి రావడం విశేషం. కాగా, మార్కెట్‌లో క్వింటాలు పత్తిని నాణ్యతను బట్టి గరిష్టంగా రూ.6,800లకు, కనిష్టంగా రూ.5,900లు కొనుగోలు చేస్తున్నారు. నమూనా రకాలను రూ.6,600 ఆన్‌లైన్ బిడ్డింగ్ ధరకు వ్యాపారులు కొనుగోలు చేశారు.

## ఈద్గా, శ్మశాన వాటికకు స్థల సేకరణ చేయండి

# వరంగల్ కలెక్టర్




**శాసనసభ / కాశీబుగ్గ :** "ఈద్గా, శ్మశాన వాటికకు స్థల సేకరణ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సోమవారం ఆదేశాలు ఇచ్చారు" రెండు రోజుల క్రితం జమియత్ అహ్లే హదీస్ ముస్లిం మత పెద్దలు మంత్రి కొండా సురేఖని కలిసి ఈద్గా, శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే.మత పెద్దల ముందే మంత్రి సురేఖ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి ఈ విషయాలు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో మత పెద్దలు సోమవారం కలెక్టర్ ను కలవగా వెంటనే రెవెన్యూ అధికారులకు స్థలం సేకరించాలని ఆదేశాలు ఇవ్వడంతో ముస్లిం మత పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. వేగంగా దస్త్రం ముందుకు కదలడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.వరంగల్ కాశీబుగ్గ 21 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అమీర్ పాషా (చోటు) ఆధ్వర్యంలో జమేతుల్ అహ్లే హదీస్ వరంగల్ కు చెందిన మత పెద్దలు సయ్యద్ ఫారూఖ్ సిటీ ప్రెసిడెంట్, మొహమ్మద్ అబ్దుల్ రషీద్ , అబ్దుల్ అమ్మార్, షాదాన్ రషీద్ ,మొహమ్మద్ అక్బర్ జామా మస్జీద్ కమిటీ సభ్యులు, మసూద్ ,అబ్దుల్ రెహ్మాన్ మదని జాన్ పాక్ అహ్లే హదీస్ మస్జీద్ ఏ ఇమామ్ ఓ ఖతీబ్, సాబీర్ నయ్యర్,అబ్దుల్ రషీద్ మస్జీద్ ఏ మోహమ్మదియా అధ్యక్షుడు,రాఫే,యునుస్, సయీద్, సాజిద్, జానీ,జహంగీర్ మొహమ్మద్ అబ్దుల్ శుఖుర్ కలెక్టర్ ను కలిశారు. వెంటనే స్పందించిన మంత్రి సురేఖకు కలెక్టర్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించి ముందుండి నడిపిస్తున్న హజరత్ మశూఖే రబ్బానీ దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## తిలక్ రోడ్డులో వెలుగని వీధిలైట్లు

### పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు



**శాసనసభ / కాశీబుగ్గ :** గ్రేటర్ వరంగల్ కాశీబుగ్గ మున్సిపాలిటీ -1 ప్రధాన అధికారులు అందరూ అక్కడ నుంచే విధులు నిర్వహిస్తుంటారు. కానీ,కాశిబుగ్గ తిలక్ రోడ్ గణేష్ వీధి స్కాలర్ స్కూల్ ఎదురుగా ఉన్న తిలక్ మెయిన్ రోడ్ లో ఆ ప్రాంతం నందు 20,21వ డివిజన్ లో రాత్రిపూట అడుగు పెడితే నలభై ఏళ్లు వెనక్కి వెళ్లినట్లు అనిపిస్తుంది. నెల పదిహేను రోజుల నుంచి 20,21 డివిజన్ లో అంధకారం రాజ్యమేలుతున్నా పాలకులు ఎవరూ పట్టించుకోవడం లేదు. పైపెచ్చు ఈ డివిజనులకు ఇద్దరు కార్పోరేటర్లు ఉన్నఅభివృద్ధికి నోచుకున్నట్లే కానీ కార్పొరేటర్లు ఉన్నా చీకట్లు తొలగకపోవడం గమనార్హం.రెండు డివిజన్లు కలుపుకొని ఉన్నాయి స్కాలర్ స్కూల్ కారఖాన ఎదురుగా ఉన్న వీధిలైట్లు రాత్రయితే చాలు కన్నుపొడుచుకున్నా కనిపించదు. ప్రధాన వీధులతోపాటు కాలనీల్లోనూ అంధకారం నెలకొంది. వీధిలైట్లు ఉన్నట్లు డివిజన్ లో ఆనవాళ్లే కనిపించడం లేదు. కొత్తవి వేయించడం అటుంచితే.. చిన్నచిన్న మరమ్మతులు చేస్తే వెలిగే లైట్లు కూడా అలానే వదిలేశారు. నిధుల సమస్యతో కునారిల్లుతుండడంతో డివిజన్ లో వీధులు కాలనీలు బాగోగులు పట్టించుకునే నాథుడే లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అడపాదడపా కురిసిన వర్షాలతో వర్షపు నీళ్లు నిల్వ ఉండడంతో, విషపురుగులు, సర్పాలు బయట సంచరిస్తుండడంతో రాత్రి ఏడు గంటలు అయితే చాలు వీధుల్లోకి రావాలంటేనే జనం భయపడుతున్నారు. పలుకాలనీలో ఒక్కలైటు కూడా వెలగడం లేదని ఆయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిలక్ రోడ్డుప్రాంతాల్లో చీకట్లు ముసురుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. వీధిలైట్లువెలగక రోడ్లపై తిరిగే పరిస్థితి లేదని పలు కాలనీలవాసులు వాపోతున్నారు.

## గాడిదలు కొనిపించి.. కోట్లు గుంజేశాడు

- భారీ ఆదాయం వస్తుందని ఆశపెట్టి తమిళనాడు వ్యక్తి కుచ్చుటోపీ
- ఏపీ, తెలంగాణలో కోట్లు వసూలు
- రెండు రాష్ట్రాల్లో 350 మంది బాధితులు



**అమరావతి / శాసనసభ :** గాడిదల పెంపకంతో భారీ లాభాలుంటాయని, వాటి పాలను తానే కొనుగోలు చేస్తానంటూ తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయలకు మోసం చేశాడు.తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి తిరునల్వేలి జిల్లా ముక్కుడల్‌లో డాంకీ ఫారమ్ పెట్టాడు. యూట్యూబ్‌లో వీడియోలు చేస్తూ, లీటరు గాడిద పాలను రూ.1600 నుంచి రూ.1800కు కొంటానంటూ ఎర వేశాడు. తన యూట్యూబ్ చానల్ వీక్షకులకు ఫోన్లు చేసి మేలుజాతి గాడిదలు కొనుగోలు చేస్తే మంచి లాభాలు వస్తాయని గేలం వేశాడు. 2022, 2023లో విల్లుపురంలో డాంకీ సెమినార్లు పెట్టాడు. జాతి ఆధారంగా ఒక్కో గాడిదకు కనీస ధర 90 వేలు, మేలు రకమైతే లక్షన్నర వరకూ తీసుకుని విక్రయించాడు.గాడిద పాలు గంటకు మించి నిల్వ ఉండవని, సేకరించేందుకు 24 గంటలకు పైగా పడుతుందని చెప్పి హై కెపాసిటీ ఫ్రీజర్లు కొనాలంటూ 75 వేల నుంచి లక్షన్నర వరకూ వసూలు చేశాడు. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పదుల సంఖ్యలో తమిళనాడు వ్యక్తి వలలో పడ్డారు. మొదట్లో లీటరుకు 1600 నుంచి 1800 చెల్లించాడు. ఏపీతో పాటు తెలంగాణకూ ఈ వ్యాపారం పాకింది. దీంతో ఫ్రాంచైజీలు ఇస్తానంటూ ఒక్కొక్కరి నుంచి ఐదు లక్షల చొప్పున తీసుకున్నాడు. ఇలా రెండు రాష్ట్రాల్లో సుమారు 350 మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ధనికుల పిల్లలు ఫ్రాంచైజీలు తీసుకుని, గాడిదలు కొని పాల విక్రయాలు ప్రారంభించారు.ఆ తర్వాతే అసలు కథ ప్రారంభమైంది. పాలను సేకరించిన తమిళనాడు వ్యక్తి తనకు పైనుంచి బిల్లులు రాలేదంటూ వారికి పెండింగ్ పెట్టాడు. పాల నిల్వలు పెరిగి పోవడంతో ఫ్రాంచైజీలు తీసుకున్నవారు ఫోన్లు చేస్తున్నా ఎత్తకుండా ముఖం చాటేశాడు. కొత్త నంబర్‌తో ఫోను చేస్తే 'నేనూ నష్టపోయా.. నాతో అగ్రిమెంటు చేసుకున్న ఫార్మా పరిశ్రమ పాలు కొనట్లేదు' అంటూ బాంబు పేల్చాడు. మోసపోయామని గుర్తించినవారు గాడిదలను మేపలేక, పనోళ్లకు జీతాలు ఇవ్వలేక వాటిని రోడ్డుపైకి వదిలేయడంతో ఎటో వెళ్లిపోయాయి. హై కెపాసిటీ ఫ్రీజర్లకు కరెంటు బిల్లులు ఎలా చెల్లించాలో దిక్కు తెలియక కొందరు వందల లీటర్ల పాలు పారబోశారు. ఏపీలో ఇప్పటి వరకూ 46 మంది బాధితులకు సుమారు 9 కోట్లు రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది.

## ఇప్పుడు ఓబీసీ కులగణన వీళ్లకు గుర్తుకు వచ్చింది




**శాసనసభ / హైదరాబాద్ :** ఏ పార్టీ నోట విన్నా ఓబీసీలకు అన్యాయం జరిగిందని అంటున్నాయని, రాహుల్ గాంధీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ పార్టీలు ఓబీసీ గురించి మాట్లాడుతున్నాయన్నారు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.ఇవాళ ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. ఇన్ని ఏళ్ళు దేశాన్ని పరిపాలించింది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అని, ఇప్పుడు ఓబీసీ కులగణన వీళ్లకు గుర్తుకు వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. బ్రిటీష్ కాలంలో కులగణన జరిగిందని, 65 శాతం ఉన్న ఓబీసీల కులగణన ఎంతో తెలియదన్నారు శ్రీనివాస్ గౌడ్. ఓబీసీల కులగణన జరిగితే ప్రభుత్వాలపై తిరుగుబాటు వస్తుందని భయపడ్డారని, కులగణన చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీహార్, మహారాష్ట్ర ఓబీసీ కులగణన చేస్తామంటే కేంద్రం ఒప్పుకోలేదని, ఓబీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు శ్రీనివాస్ గౌడ్. బీహార్ లో 63.1 శాతం ఓబీసీలు ఉన్నట్లుగా కులగణనలో తేలిందని, మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు శ్రీనివాస్ గౌడ్.అంతేకాకుండా..'దేశంలో అన్ని వర్గాల లెక్కలు ఉండాలి. కులగణన చేసే అధికారం రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పింది. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ వలనే బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనపై ముందుకు వెళ్ళాలి. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో ఏదో సాకుతో తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు.' అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## సస్పెండ్‌ను నిరసిస్తూ 12వ బెటాలియన్ కానిస్టేబుళ్ల నిరసన



**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణ అదనపు డైరెక్టర్ జనరల్ పోలీసులు (ఏడీజీపీ) తమ సహోద్యోగులలో 39 మందిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ 12వ బెటాలియన్‌కు చెందిన తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) కానిస్టేబుళు నిరసన తెలిపారు.సస్పెండ్ చేసిన తమ సహోద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 27 ఆదివారం నల్గొండ జిల్లాలో నిరసన కార్యక్రమం జరిగింది. తమ ఫిర్యాదులను అధికారులు పరిష్కరించడం లేదని భావించిన పోలీసు యంత్రాంగంలో పెరుగుతున్న అసంతృప్తిని ఈ నిరసన హైలైట్ చేసింది. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని కానిస్టేబుళ్లు ప్రకటించారు. 39 మంది టీజీఎస్పీ పోలీసు కానిస్టేబుళ్లను దురుసుగా ప్రవర్తించడం, ప్రేరేపించడం వంటి ఆరోపణలపై సస్పెండ్ చేశారు.అక్టోబరు 26న, మెరుగైన పని పరిస్థితులను కోరుతూ సిబ్బంది భారీ నిరసనలు చేపట్టిన ఒక రోజు తర్వాత, తెలంగాణ స్పెషల్ పోలీస్ (%u+త్రా%)లోని 39 మంది సిబ్బందిని తెలంగాణ పోలీసు శాఖ సస్పెండ్ చేసింది. కానిస్టేబుళ్లు "అనుచితంగా" ప్రవర్తించారని డిపార్ట్‌మెంట్ తెలిపింది. %u+త్రా% సిబ్బంది , వారి కుటుంబ సభ్యుల నిరసనలు పెరగడంతో సస్పెన్షన్‌లు జరిగాయి. కానిస్టేబుళ్లు , హెడ్ కానిస్టేబుళ్లు పని పరిస్థితులపై సమస్యలను లేవనెత్తుతూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రదర్శనలో పాల్గొన్నారు. రాజన్న-సిరిసిల్ల జిల్లాలో ఒక కానిస్టేబుల్ ఐపీఎస్ అధికారిని, మరొకరు కమాండెంట్‌తో ఎమోషనల్‌గా ప్రాధేయపడుతున్నట్లు వీడియోలు ప్రసారం కావడంతో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

## నూతన కలెక్టర్‌గా హనుమంతరావు



**యాదాద్రి, అక్టోబరు28 శాసనసభ /** సమాచార, పౌరసంబంధాల, దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా పనిచేస్తున్న హనుమంతరావు జిల్లా కలెక్టర్‌గా నియమి తులయ్యారు. ఇంతకుముందు కలెక్టర్ హనుమంతు కె. జెండగే బదిలీ అయ్యారు. సోమవారం హనుమంతరావు బాధ్యతలు స్వీకరించారు. హనుమంతు కే.జెండగేను పర్యాటక శాఖ, దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. జెండగే జిల్లాలో సంవత్సరం కాలంగా పనిచేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషనర్ ఆదేశాలమేరకు ఆయన కలెక్టర్‌గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. కలెక్టర్‌గా, జిల్లా ఎన్నికల అధికారిగా శాసనసభ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థంగా నిర్వహించారు.అదనపు కలెక్టర్‌గా జి.వీరారెడ్డి

అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.బెన్‌షాలోం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హెచ్ఎండీఏలో ఎస్టేట్ ఆఫీసర్‌గా చేస్తున్న జి.వీరారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బెనషాలోమ్‌ను నారాయణపేట్ జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బదిలీ చేశారు. వీరారెడ్డి గతంలో యాదాద్రిభువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా బాధ్యతలు నిర్వర్తించి, ఎన్నికల సమంలో బదిలీ అయ్యారు. అదేవిధంగా భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.అమరేంద్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి సంక్షేమ అధికారిగా పనిచేస్తున్న కృష్ణారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అమరేందర్‌ను నల్లగొండ జిల్లా డీఆర్వోగా బదిలీ చేసింది.

# సమస్యల పరిష్కారమే రీ సర్వే లక్ష్యం రీ సర్వే డిటి సత్యమూర్తి



**బద్వేలు శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 28 :** భూ సమస్యలను శాశ్వతంగా నివారించేందుకు రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని గోపవరం రి సర్వే డిటి వి,సత్యమూర్తి తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని కాలువపల్లె లక్కవారిపల్లె గ్రామాలలో రీ సర్వే కార్యక్రమం పూర్తయిందన్నారు.అయితే ఇందులో పలు రకాలైన భూ సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు.అదేవిధంగా ఆయా గ్రామాలలో రిసర్వే విషయమై ప్రత్యేక గ్రామసభను నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో కాలువ పల్లె లో 37 సమస్యలు లక్కవారిపల్లెలో 39 సమస్యలతో కూడిన వినతి పత్రాలను స్వీకరించామన్నారు. ప్రధానంగా విస్తీర్ణంలో వ్యత్యాసం. ఆన్లైన్ నమోదు కొత్త పాత సర్వే నెంబర్ల వ్యత్యాసం లాంటి తదితర అంశాలతో కూడిన సమస్యలను గుర్తించామన్నారు. త్వరగా ప్రజలు ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యలు ఇంకా ఏమైనా ఉన్న తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు.

# కబ్జా కు గురైన రహదారి కాపాడాలంటూ తాసిల్దార్ కు వినతి



**గోపవరం శాసనసభ అక్టోబర్ 28 :** తమ గ్రామం నుంచి అటవీ సమీపము వరకు ఉన్న ప్రభుత్వ రహదారిని కబ్జాదారులు హస్తగతం చేసుకున్నారని సోమవారం గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డికి సోత్రియా రామాపురం ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. గ్రామ సమీపానున్న 61/1, అనే సర్వే నెంబర్లో ఉన్న ప్రభుత్వ దారి ని పూర్తిగా కబ్జా చేయడం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆ గ్రామానికి చెందిన సుబ్బయ్య వీరయ్య అనే వ్యక్తులు కబ్జాకు పాల్పడి రహదారికి ముళ్ల తీగ వేసి ప్రజలను అటుగా వెళ్ళనికుండా అడ్డుకొని దారి విషయమై దుర్భాషలాడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు. విషయాన్ని పరిశీలించి వెంటనే ప్రభుత్వ దారికి హద్దులు నిర్ణయించి ఆదుకోవాలని వారు తాసిల్దార్ ను కోరారు కోరారు. ఈ విషయంపై తాసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని మండల సర్వే రాజును ఆదేశించారు.ప్రభుత్వ రహదారికి హద్దులు కూడా నిర్ణయించాలని తెలిపారు.

# నడిరోడ్డుపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవు - అర్బన్ సీఐ రాజగోపాల్ .



**బద్వేలు, శాసనసభ, అక్టోబర్ 28 :** పట్టణంలో పలు ప్రధాన రహదారులలో వాహనాల తనిఖీ నిర్వహించి నడిరోడ్డు పై. ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడిన వాహనదారులకు సోమవారం సాయంత్రం అర్బన్స్ సిఐ రాజగోపాల్ జరిమానా విధించారు, వాహనదారులు పోలీస్ చట్టాలను అనుసరించి రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడవద్దన్నారు అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలు సంబంధించిన రికార్డులు ఎప్పుడు కప్పుడు సరిచేసుకుంటూ వాహనాలు నడపాలని అనంతరం వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు పై దృష్టి సారించండి టిడిపి నేత సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 28 :** సభ్యత్వ నమోదు పై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి ప్రధాన నాయకులు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే బద్వేల్ నియోజకవర్గం ప్రథమ స్థాయిలో ఉండేలా ప్రతి గ్రామంలోనూ సభ్యత్వలు నమోదు చేయాలన్నారు. నియోజకవర్గం లో నీ తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు, అభిమానులు పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆదేశానుసారం బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని , ప్రతి కార్యకర్త, ప్రతి మండల నాయకులు, ఆయా గ్రామ నాయకులు, బూత్ ఇన్చార్జిలు,సర్పంచ్ లు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎక్కువమంది చె సభ్యత్వ నమోదు చేయించాలని సూర్యనారాయణ రెడ్డి కోరారు.

# సోమిరెడ్డిపల్లి సచివాలయం -1 లో ఆధార్ ప్రత్యేక క్యాంపు



**బ్రహ్మంగారిమఠం శాసనసభ అక్టోబర్ 28 :** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన సోమిరెడ్డి పల్లె సచివాలయం -1లో నేడు,రేపు ఆధార్ ప్రత్యేక క్యాంపు ప్రక్రియను చేపడుతున్నట్టు మండల డెవలప్మెంట్ ఆఫీసర్(MDO) వెంగముని రెడ్డి,ఏఓ మల్లికార్జున తెలియచేశారు కావున మండలంలోని విద్యార్థులు,ప్రజలు ప్రతి ఒక్కరు ఈ ఆధార్ ప్రత్యేక క్యాంప్ కార్యక్రమంలో పాల్గొని మీ ఆధార్ కార్డులో ఏదైనా పేరు తప్పులు,పుట్టిన తేది తప్పులు,లేదా ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే వాటిని సవరించుకోగలరని ఈ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకోగలరని వారు తెలియజేశారు.ఈ ప్రత్యేక క్యాంపును ఎంపీపీ వీరనారాయణరెడ్డి ప్రత్యేకంగా పరిశీలించి ప్రజల ద్వారా వారి దృష్టికి వచ్చిన సమస్యలను తాధికారులతో మాట్లాడి పరిష్కారం చూపేలా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చాట్ల ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధికి ఆమడు దూరంలో భాగరాపేట దళితవాడ- పట్టణ సమస్యలపై సిపిఐ ప్రజా పోరు-వార్డుల్లో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సిపిఐ బృందం..



**బద్వేలు, శాసనసభ అక్టోబర్ 28:** పట్టణంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) బద్వేలు పట్టణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన వార్డుల పర్యటన సోమవారం బాకరాపేట దళిత వాడలో ప్రారంభమైంది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపేట దళిత ప్రజలకు గత రెండు నెలలుగా మంచినీళ్లు సరఫరా కావడం లేదని దీని కారణంగా అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు మున్సిపాలిటీ వాళ్లు వేసే ఇంటి పన్ను కులాయి పన్ను కడుతున్నప్పటికీ మాకు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గం నిర్లక్ష్యం చేస్తున్నదని మా ఓట్లతో అందలమెక్కిన నాయకులు అసలు పట్టించుకోవడంలేదని కనీసం నీళ్లు అడుగుతే కూడా ఇచ్చిన పాపాన పోలేదని వారు సిపిఐ బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ భాకరాపేట ప్రాంతానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నంపల్లి వాటర్ ట్యాంక్ నుండి నీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో ఎత్తు బాగాన ఉన్న ఈ ప్రాంతానికి నీరు సరిగా సరఫరా కావడం లేదని దీని కారణంగా ఎక్కడో కొండ కింద ఉన్న నీటి పంపు ద్వారా ఆ ప్రజలు నీళ్ళు తెచ్చుకుంటున్నారని, వర్షం వస్తే ఆ ప్రాంతమంతా జలమయమై రోడ్డు కూడా కనిపించక అనేక ప్రమాదాలకు గురవుతున్నారని దళితుల పట్ల చిన్నచూపు చూపించడం సరైనది కాదని తక్షణమే ప్రతిరోజు వారికి మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని లేకుంటే మళ్ళీ ఇదే సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. భాకరాపేట దళితులు అన్యాయం జరిగితే సహించబోమని వారికి మౌలిక సౌకర్యాలు కల్పించకపోతే ఇప్పటికే కడుతున్న పన్నులను కట్టకుండా ఆపివేయిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి సంబంధిత డీఈ కి పరిష్కారం చేయాలని ఆదేశించారని సోమవారం లోపు సమస్య పరిష్కారం కాకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు గత ప్రభుత్వ హయాంలో 170 కోట్ల రూపాయలు తీసుకొచ్చి ఎంతో ఆర్భాటంతో పనులు చేపట్టినప్పటికీ వాటికి సరైన బిల్లులు చెల్లించకపోవడంతో అవి మరుగున పడినాయని వెంటనే ప్రతి దళిత పేదల కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో వార్డుల పర్యటన చేసి వచ్చిన సమస్యలపై నవంబర్ 4వ తేదీన పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లె బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, పివి రమణ పట్టణ నాయకులు మునిరత్నం, రవణ,వెంకటేశు నాగరాజు, మధు ఓబుళపతి సలోమి, కుమారి ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు నవీన్ రాయల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుడైన వీర జవాన్ కుటుంబానికి అండగా ఉంటా... ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





**బ్రహ్మంగారిమఠం శాసనసభ అక్టోబర్ 28 :** చత్తీస్ గడ్ మావోయిస్టు దాడిలో వీర మరణం పొందిన కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామా వాసి కొడవటికంటి రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు.సోమవారం వారు వీర జవాన్ స్వగ్రామమైన పాపిరెడ్డి పల్లె గ్రామానికి పార్టీ నాయకులతో కలిసి చేరుకొని కుటుంబీకులతో కలిసి మొదటిగా వీర జవాన్ రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం వారి సభ్యులతో సమావేశమై వారిని ఓదార్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వీర జవాన్ రాజేష్ మరణ వార్త వినగానే తనను తీవ్రంగా కలచివేసిందని అయితే నేను అందుబాటులో లేకపోవడం నా దురదృష్టకరమని వారిని కడసారి చూడలేకపోయానని అందుకని నేను చింతిస్తున్నానని ఆయన అన్నారు దేశ రక్షణలో వీర మరణం పొందిన రాజేష్ ని జిల్లా ప్రజలు,నియోజకవర్గ ప్రజలు ఎప్పటికి మరచిపోరని ఆయన మరణం ఒక చరిత్ర అని వారు తెలిపారు వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రావాల్సిన అన్ని సదుపాయాలను జిల్లా కలెక్టర్‌తో,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల తో ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించి వారికి అందవలసి నటువంటి ప్రతి దానిని కూడా నేను దగ్గర ఉండి చేస్తానని వారి కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేటువంటి విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించి ఉద్యోగ నియామక విషయాన్ని అతి త్వరలో నెరవేరుస్తామని అంతేకాకుండా పిల్లల చదువుకు ఎన్టీఆర్ స్కూల్ తరపున పిల్లలకు ఉచితంగా విద్యను అందించేటువంటి కార్యక్రమాన్ని కూడా చేస్తామని నా నియోజకవర్గంలో ఇలాంటి వీర జవాన్ ఉండడం మాకందరికీ ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్,సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి,మండల టిడిపి సీనియర్ నాయకులు పోలిరెడ్డి,ఎస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి, బోలా శ్రీనివాసులు, పెంచల్ రెడ్డి,నాయకులు సాంబశివారెడ్డి, పూజ శివయ్య,మేకల సుధాకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు సంజీవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు,పురుగు మందులు మరియు విత్తన దుకాణాలను పరిశీలించిన నాణ్యత ప్రమాణాల అధికారి.



**జమ్మలమడుగు నియోజకవర్గము మద్దునూరు శాసనసభ అక్టోబర్ 28 :** ముద్దనూరు మండలము లోని ఉప్పలూరు గ్రామంలో ఎరువులు,విత్తనాలు,పురుగు మందుల దుకాణాలను పరిశీలించి విత్తన నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాల పరిశీలన నిమిత్తము ప్రయోగశాలకు పంపించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ప్రతీ నెల నమూనాలు సేకరించి ఆయా ప్రయోగశాలలకు పరిశీలనా నిమిత్తం పంపడం జరుగుతుంది అని తెలిపారు.డీలర్లు నాణ్యమైన ఉత్పత్తులు మరియు అనుమతి కలిగిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలని కోరారు.అనామక ఉత్పత్తులు విక్రయించరాదు అని సూచించారు.అలాగే స్టాక్ బోర్డ్ ,స్టాక్ రిజిస్టర్లు ప్రతి రోజు రాసి ఉంచాలని కోరారు.లైసెన్స్ కనపడేలా దుకాణం లో ఉంచాలని కోరారు.అమ్మిన ప్రతి రైతుకి నగదు బిల్లు ఇవ్వాలని కోరారు.వ్యవసాయ శాఖ ఆదేశాల ప్రకారం వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ వీరనారాయణ



**వల్లూరు అక్టోబర్ 28 శాసనసభ :** ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక స్పృహ అనే సర్వేలో మంచి ప్రతిభ కనిపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశార ని ప్రధానోపాధ్యాయురాలు రహమత్ బషీర తెలిపారు సోమవారం నలింగాపల్లి జిల్లా పరిషత్ స్కూల్ నందు అక్టోబర్ నెలకుసంబంధించిన సామాజిక అంశాలపై సర్వే ఏర్పాటు చేశారు ఈ సర్వే పైన జరిగిన కాంపిటీషన్లో విజేతలకు జూనియర్స్ విభాగంలో ముగ్గురికి సీనియర్స్ విభాగంలో ముగ్గురికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏకలవ్య ఫౌండేషన్ వారు ఇలాంటి సామాజిక స్పృహ అంశాలపై విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు ఈ సమస్త ద్వారా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు దీంతోపాటు పిల్లలకు దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్స్ సమయంలో తీసుకొని జాగ్రత్తలు పైన అవగాహన కార్యక్రమం మానవ హక్కుల సంఘం చైర్మన్ చిలుకూరి సిద్దయ్య తో అవగాహన కార్యక్రమం జరగడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఏ కలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరనారాయణ పాల్గొనారు

# చికెన్ షాప్ ల వలన ప్రజలకు అసౌకర్యం.వేరే ప్రాంతంలో తొందరలో ప్రత్యామ్నాయం చూపిస్తాం వెళ్లేందుకు సిద్ధంగా వుండండి. - మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి



**బద్వేలు, శాసనసభ అక్టోబర్ 28 :** పట్టణం లోని సిద్ధవటం రోడ్డులో గల చికెన్ షాప్ ల వద్ద పారిశుధ్య పనులు పరిశీలించిన మునిసిపల్ కమీషనర్ షాప్ ల ముందు అపరిశుభ్రత,ట్రాఫిక్ అంతరాయం,దుర్వాసన రావటం వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతుందనీ గుర్తించడం జరిగింది.చికెన్ షాప్ లు ఇక్కడ గాకుండా వేరే ప్రాంతంలో పెట్టుకోవటానికి ప్రత్యామ్నాయం చూపుతాం అక్కడికి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని షాప్ యజమానులకు సూచించడంతో వారు కూడా సానుకూలం వ్యక్తం చేశారు .చికెన్ షాప్ ల వద్ద ట్రాఫిక్ కి అంతరాయం కలిగేలా నిర్మాణాలు,బోర్డులు వున్నాయని గమనించి తక్షణమే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను అదేశించారు .అనంతరం శ్రీకృష్ణదేవరాయ నగర్ లో అపరిశుభ్రంగా గల ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకోవాలని తెలపడంతో వారు సానుకూలంగా స్పందించి వెంటనే తొలగించుకుంటామన్నారు.
పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవలసినది గా విజ్ఞప్తి చేశారు.

# 11 వ బెటాలియన్ లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు



**సిద్ధవటం శాసనసభ అక్టోబర్ 28 :** సిద్ధవటం మండలం భాకరాపేట 11వ బెటాలియన్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు 2024 లో భాగంగా ఇన్చార్జి కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ఆదేశాల మేరకు బెటాలియన్ నందు సోమవారం శ్రీరామ కళ్యాణ మండపము నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు, ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్లు హాజరై సేవలను అందించారు మెడికల్ క్యాంపు నందు దాదాపు 189 మంది వరకు ఆఫీసర్స్, కుటుంబ సభ్యులు, బెటాలియన్ చుట్టూ పక్కల ప్రజలందరికీ వైద్య పరీక్షలుచేసి ఉచిత మందులు పంపిణీ చేసారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది 29 మంది బ్లడ్ ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో ఏం.థియోఫిలాస, యూనిట్ మెడికల్ ఆఫీసర్ దివ్య రాణి, ఆర్ఐ లు, ఆర్ యస్ఐ లు, సిబ్బంది యూనిట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముడవరోజు భారీగా సభ్యత్వ నమోదు



**కంభం శాసనసభ అక్టోబర్ 28 :** మూడవరోజు కంభం పంచాయతీ పరిధిలోని 54 పోలింగ్ కేంద్రం పరిధిలోని చిన్న మసీద్ ఏరియాలో సభ్యత్వాలు జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా) ఆధ్వర్యంలో చేయడం జరిగింది యువత పెద్ద ఎత్తున హాజరై సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఖాదర్, నాగూర్ అలీ ఖాన్,సయ్యద్ ఖాసిం,సుభాని, తదితరులు పాల్గొన్నారు

# రహదారి ప్రమాదాలను అరికడుతున్న పోలీసుల పాత్ర అభినందనీయం అంటున్న వాహనదారులు:



**కలసపాడు శాసనసభ అక్టోబర్ 28 :** రహదారి ప్రమాదాలను అరికట్టులో పోలీసులు పాత్ర అభినందనీయమని వాహనదారులు ,ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు,ఆధ్వర్యంలో కలసపాడు ఎస్సై చిరంజీవి చేపట్టిన రోడ్డు ప్రమాదాల నివారణకు గురువారం ప్రధాన రహదారిలో వివిధ మలుపుల వద్ద ఉన్న ఇరువైపుల దట్టంగా పెరిగిన కంప చెట్లను తొలగించి వాహనదారుల ప్రమాదాలను పోలీసులు నిలువరించారు. ముందే ప్రమాద భరితంగా ఉన్న గుంతలకు తుఫాన్ల కారణంగా అవి ప్రమాదగంటికలుగా తయారయ్యాయి. ఉన్నఫలంగా శంఖవరం సమీపంలో కూలిన కల్వర్టును గాని అనేక చోట్ల గుంతలతో ప్రమాద భరితంగా ఉన్న ప్రధాన రహదారిని గాని ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం శోషనీయం. బుధవారం సింగరాయపల్లి దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు వెంటనే సింగరాయపల్లి నుంచి రెడ్డిపల్లి వరకు ప్రధాన రహదారిని పరిశీలించి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామన్నారు . సోమవారం ప్రమాద భరితంగా ఉన్న కల్వర్టును అక్కడక్కడ దెబ్బతిన్న ప్రధాన రహదారినీ ట్రాక్టర్ తో మట్టి తోలించి జెసిపి ద్వారా మరమ్మత్తులు చేయించారు . ఆ కల్వర్టు దగ్గరదూరప్రాంత ద్విచక్ర వాహనదారులు అయిఉండి గమనించకపోతే వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగేదే .ఈ ప్రమాదాలను అరికట్టేందుకు చేపట్టిన సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ చిరంజీవి, పోలీసులకు వాహనదారులు అభినందనలు తెలిపారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 29 అక్టోబర్ - 2024

## మంత్రి శ్రీనివాసరెడ్డి ని కలిసి బర్తడే శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శాంసన్ రాజ్





**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ / అల్వాల్ శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 28:** రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా సచివాలయం లో మంత్రి ని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు ఫౌండేషన్ చైర్మన్ శాంసన్ రాజ్ కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సికింద్రాబాద్ కంటోన్మెంట్ రసూల్ పుర లోని శాంసన్ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం వేడుకల్లో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి ఏఎన్నార్ జాతీయ అవార్డు ప్రదానం....



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/అల్వాల్ మలుపు ప్రతినిధి అక్టోబర్ 28:** 2024 సంవత్సరానికి గానూ మెగాస్టార్ చిరంజీవిని ఏఎన్నార్ జాతీయ అవార్డు వరించింది.అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ చిరంజీవి కి ఏఎన్ఆర్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ వేడుకలుకు చిరంజీవి కుటుంబ సభ్యులు, నాగార్జున కుటుంబ సభ్యులతోపాటు పలువురు సినీనటులు,నిర్మాతలు,దర్శకులు తదితరులు హాజరయ్యారు..

## ఆధార్ అప్డేట్ కొరకు



**AP అమరావతి, అక్టోబర్ శాసనసభ 28 :** రాష్ట్రంలోని విద్యార్థుల –ఆధార్ అప్డేట్కు పాఠశాల ధ్రువీకరణ పత్రాలను అనుమతించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శులు –మాగంటి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఓ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ.. 'రాష్ట్ర విద్యాశాఖ –తొమ్మిది, పదో తరగతులు చదువుతున్న విద్యార్థులకు 'అపార్' సంఖ్య కేటాయించాలని ప్రధానోపాధ్యాయు –ఆదేశించింది. దీనికి విద్యార్థి పేరు, పుట్టిన తేదీ వివరా పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్, యూడైస్ పోర్టల్, ఆధార్ కార్డులో ఒకేలా ఉండేలా చూడాలని పేర్కొంది. చాలా –మందికి ఆధార్లో తప్పుల సవరణకు అవసరం –ఏర్పడింది. దీంతో ఆధార్ అప్డేట్ చేయాలంటే –పంచాయతీ, మున్సిపాలిటీల్లో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్ –మాత్రమే కావాలని ఆధార్ కేంద్రాల వారు కోరుతున్నారు. చాలా మందికి బర్త్ సర్టిఫికెట్లు లేవు. దీంతో ఆధార్ –అప్డేట్ ప్రక్రియలో సమస్య ఏర్పడుతోందని' అన్నారు. –ఇప్పటికైనా దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం




**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మలమడుగు ఈరోజు NSS యూనిట్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ సెక్యూరిటీ మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమమునకు NSS ప్రోగ్రామ్ ఆఫీసర్ Dr.M సుధీర్ రెడ్డి vice principal డాక్టర్ S C సంజీవరెడ్డి ట్రాఫిక్ కానిస్టేబుల్స్ మరియు ఫిజికల్ డైరెక్టర్ S. షఫీ మరియ మరియు ఇతర అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

## జండా పండుగ లో పాల్గొన్న భూపేష్ రెడ్డి.



**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** కడప జిల్లా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని గడ్డ వీధి లో ఉన్న దస్తగిరి స్వామి దర్గాలో జండా పండగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత వ్యవసాయ రంగంపై మక్కువ పెంచుకొని పంటల సాగు పై దృష్టి సాధించాలి.







**జమ్మలమడుగు నియోజకవర్గంలో ముద్దనూరు శాసనసభ అక్టోబర్ 28 :** ముద్దనూరు మండలం కొలవలి గ్రామములో రైతు ఆర్.రాజ శేఖర్ (సాఫ్ట్ వేర్ ఇంజినీర్) నూతనముగా సాగు చేస్తున్న పొలాన్ని మరియు పైపు లైన్ నిర్మాణం పనులను మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకట క్రిష్ణారెడ్డి పరిశీలించి తగు సలహాలు సూచనలు అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాజశేఖర్ తన సాఫ్ట్ వేర్ ఉద్యోగం తో పాటు వ్యవసాయ ము పై మక్కువ పెంచుకొని తన కున్న బీడు పొలములో బోరు వేసి,పైపు లైను వేసి పంట సాగుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.ఇలాంటి యువ రైతులకు మేము మా సిబ్బంది అండగా ఉండి ప్రతి పనిలో వారికి మా సహాయ సహకారాలు,ఉంటూ వారికి అన్ని విధాలా సూచనలు సలహాలు అందిస్తూ వ్యవసాయ రంగంలో ముందుకు పోవుటకు నిత్యము అందుబాటులో ఉంటామని తెలిపారు. పొలములో మట్టి నమూనాలు తీసి భూసార పరీక్షలు చేయించి తదుపరి ఏ పంటలు సాగు చేసుకుంటే మంచిదో వివరిస్తామని తెలిపారు.చిన్న చిన్న కొండ రాళ్లు,గుండ్రాళ్ళు పొలంలో లేకుండా చూసుకోవాలి అని తెలిపారు .చౌడు నేల కు జిప్సం చల్లుకోవాలి అని సూచించారు.తదుపరి కొలవలి గ్రామంలో సాగు చేసిన కంది పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు.మంచి వర్షం పడినందువల్ల కంది పంట మండలం లో అన్ని చోట్ల కళ కళ లాడుతుంది అని తెలిపారు.రసం పీల్చే పురుగుల ఉధృతి నుండి పంటను కాపాడుకుంటే ఆశా జనకంగా దిగుబడులు ఉంటాయని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ సంవత్సరం కంది పంట మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంది.అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకుడు యన్.రామసుంధ ర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలలి




**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** జమ్మలమడుగు స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు సోమవారం మున్సిపల్ యూనియన్ నాయకులు సీ.శేఖర్ అధ్యక్షతన. ధర్నా నిర్వహించారు.అనంతరం సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విజయ్ కుమార్.స్థానిక సిఐటియు. నాయకులు జి ఏసుదాసు. దాసరి విజయ్. మున్సిపల్ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యం, పర్యావరణం,మున్సిపాలిటీ పరిశుభ్రత కోసం పారిశు ద్ధ్య,ఇంజనీరింగ్ కార్మికులతో పాటు పర్మినెంట్ సిబ్బంది,కోవిడ్ మరియు బదిలీ కార్మికులు,డ్రైవర్లు సేవలు చేస్తున్నారని అయితే కార్మికులకు చట్టబద్ధమైన భద్రతా సౌకర్యాలు కల్పించడం,వాహనాల మరమ్మత్తులు చేయించడం,రక్షణ పరికరాలు, పనిముట్లు, యూనిఫారాలు, చెప్పులు, సకాలంలో ఇవ్వాలని, వారాంతపు, క్యాజువల్, జాతీయ సెలవులు పక్కాగా అమలు చేయాలని,పండుగ కానుక వెయ్యి రూపాయలు వెంటనే చెల్లించాలని వారన్నారు. ఈపీఎఫ్,ఈఎస్ఐ అమలులో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని అన్నారు,ఆప్ కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించాలని,డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేది 01/03/2024 ప్రకారం రూ.24500/–లు వేతనం ఇవ్వాలని,ఇంజనీరింగ్ కార్మికులకు కూడా వేతనాలు పెంచి రూ.21000/–లు ఇవ్వాలని,పర్మినెంట్ సిబ్బందికి సరెండర్ లీవులు,డి ఎ బకాయిలు,జిపిఎఫ్ అకౌంట్లు తదితర సమస్యలు పరిష్కరించాలని,పట్టణ విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్య ఏళ్ళ తరపడి పెంచడం లేదని,నిబంధనలకు విరుద్ధంగా కార్మికులను ఇతర పనులకు వాడుకోవడం వల్ల మిగిలిన కార్మికుల పైన రోజు రోజుకూ పని భారం పెరుగి శ్రమ దోపిడీ జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల సంఖ్య వెంటనే పెంచాలన్నారు. మాస్టర్ పాయింట్ వద్ద మంచినీటి వసతి కానీ,కనీసం టాయిలెట్స్,మరుగుదొడ్ల సౌకర్యాలు కూడా లేక కార్మికులు,ముఖ్యంగా మహిళా కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.గత 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించి మినిట్స్ కాపీలో పేర్కొన్న ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వద్ద పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్,ప్రమాద మృతులకు ఎక్స్రేషియా 5 నుండి 7 లక్షలకు పెంపు,దహన సంస్కారాలకు ఆర్థిక సహాయము 15 నుండి 20 వేలకు పెంపు,ఇంజనీరింగ్ కార్మికుల జీతాల నిర్ణయం మొదలైన వాటికి వెంటనే జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, వేధింపులను నివారించడానికి సుప్రీంకోర్టు సూచనల మేరకు కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని అందులో మహిళా కార్మికులను సభ్యులుగా చేర్చాలన్నారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గతంలో పలు మార్లు విన్నవించినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఇప్పటికైనా 15 రోజుల లోగా సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఆందోళన పోరాటాలతో సహా సమ్మెకు పూనుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో మైఖేల్. బాలు. పుల్లమ్మ. లక్ష్మి. మరియమ్మ. తిరుపాలమ్మ. పాల్గొన్నారు.

## భూకబ్జాలపై ప్రత్యేక నిఘా

**- ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు**
**- ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలు**



జమ్మలమడుగు తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి

**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** పేదలకు అందించే రేషన్, అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభు త్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప ఎవని, జమ్మలమడుగు తహసిల్దార్ ౨ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివార 0 ఆయన (ఆంధ్రప్ర)తో ప్రత్యేకంగా మాట్లాడుతూ, జమ్మల మడుగు మండల పరిధిలో నెలకొన్న భూ సమస్యల పైన కానీ భూ ఆక్రమణ పట్ల కఠిన చర్యలు చేపడుతామని, ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నం చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్,అలాగే జమ్మలమడుగు ఆర్టీవో, ఆదేశాల మేరకు, స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల నుండి వచ్చే రెవెన్యూపరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం బక్కదారి పట్టకుండా డీలర్ల నుంచి నేరుగా ప్రజలకు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టమన్నారు. ప్రజలు కూడా అక్రమ రేషన్ రవాణా విషయం తెలిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలన్నారు. అక్రమంగా తరలిస్తున్న బియ్యంతో పాటు వాహనాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామ న్నారు. రేషన్ డీలర్లు ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఎన్ ఫోర్స్ మెంట్ డి టి)నీ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా రైతులకు ఎదురయ్యే సమస్యలను గ్రామస్థాయిలోనే ఆయా రెవెన్యూ అధికారుల ద్వారా సమాచారం సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపడుతున్నామని ఈ సర్వేలో తారుమారు రిజిస్టర్ తో లోపాలు గుర్తించి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు అందుబాటులో ఉంటాయ అన్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు 2024 సం,, ఎన్నికల ప్రచారంలో హామీలు ఇచ్చి ఇప్పుడు పేదల నడ్డి విరుస్తున్నారు- కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ధ న్నవాడ మహేశ్వర్ రెడ్డి



**జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం శాసనసభ అక్టోబర్ 28 :** వైయస్సార్ కడప జిల్లా మైలవరం మండల కన్వీనర్- జిల్లా ప్రధాన కార్యదర్శి దన్నవాడ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంతట ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము అధికారంలోకి వస్తే పెరిగిన విద్యుత్ చార్జీలను అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని మరియు పెంచమని పేద ప్రజలకు ఆశ చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు నెలలకే నవంబర్ ఒకటో తేదీ నుండి విద్యుత్ చార్జీలు 1-67 పైసలు పెంచుతున్నట్లు ప్రకటించారు. పేదల పక్షాన వైఎస్ఆర్సిపి ప్రజల మద్దతుతో ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించడం జరిగింది. అలాగే దీపావళి నుండి గ్యాస్ సిలిండర్ సంవత్సరం రూ.2400 ఇస్తూ మూడు సిలిండర్లతో కరెంటు చార్జీలు 70 శాతం ప్రజలకు రూ.400 నుండి రూ.500 వరకు నెలకు భారం పడుతుంది. అదే 2019-2024 సంవత్సరం లో చివర రెండు సంవత్సరాలు జగనన్న చార్జీలు కొద్దిగా పెంచడం జరిగింది. క్షవరశాల ధోబి ఘాట్, ఎస్సీ, ఎస్టీ వారికి ఉచిత విద్య ఇవ్వడం జరిగింది. అలాగే నవరత్నాలు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నెరవేర్చారు. 18 మెడికల్ కళాశాలలు రాష్ట్రానికి ఐదు సంవత్సరాలలో తీసుకురావడం జరిగింది. ప్రతి పంచాయతీకి సచివాలయం లు, రైతు భరోసా, హెల్త్ క్లినిక్, లైబ్రరీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మీరు అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీ ఇంతవరకు నెరవేర్చలేదు.1. తల్లికి వందనం గోవిందా ం1500ప్రతి విద్యార్థికి.2. ఆడపిల్లనిది ం గోవిందా3. నిరుద్యోగ భృతి3000/ గోవిందా 4. రైతు భరోసా( అన్నదాత సుఖీభవ)ం గోవిందా 5. ఉచిత గ్యాస్ గోవిందా ఇలా పైవన్నీ కాకుండా ఉచిత ఇసుక అందలేదు. ఇంటింటికి మద్యం సరఫరా చేస్తున్నావ్ తప్ప విద్య వైద్యం నిర్లక్ష్యం చేశారు. ప్రతిదీ అబద్ధాల పుట్ట తెలుగుదేశం పార్టీ ప్రజలకు మోసపు హామీలు చెప్పి అధికారంలోకి రావడం చంద్రబాబుకి వెన్నతో పెట్టిన విద్య అని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గం లో చూసిన ఇసుక మద్యం పేకాట క్లబ్లో మాఫియాలు విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో మాఫియా పాలన సాగుతుందని వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మైలవరం మండల కన్వీనర్ దన్నవాడ మహేశ్వర్ రెడ్డి అన్నారు.

## గండికోట జలాశయం నీటిమట్ట వివరాలివే.!



**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** గండికోట జలాశయంలో ప్రస్తుతం 26 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. గండికోట జలాశయం నుంచి 4 గేట్లు ఎత్తి మైలవరం రిజర్వాయర్కు 13,000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు DE ఉమామహేశ్వర్లు తెలిపారు. అవుకు రిజర్వాయర్ నుంచి 13,000 క్యూసెక్కుల నీరు గండికోట జలాశయంలోకి వస్తున్నట్లు పేర్కొన్నారు.

## హైదరాబాద్ లో రోడ్ ప్రమాదాల పై హైకోర్ట్ జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి కీలక వాఖ్యలు...



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/అల్వాల్ శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 28:** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో 55/60 పబ్బులు ఉన్నాయి. పబ్ ల బయట పోలీసులు డ్రైవ్ లు పెట్టి ప్రమాదాలను నివారించాలి.బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12,జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 లో ప్రతి రోజూ ఒక యాక్సిడెంట్ జరుగుతుంది. బడా బాబులు సంపాదిస్తుంటే, వారి పిల్లలు పబ్ లలో హంగామా చేస్తూ ర్యాశ్ డ్రైవింగ్ కు పాల్పడుతున్నారు.పబ్ లకు సైతం కొన్ని నిబంధనలు విధించాలని అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కు హైకోర్ట్ సూచించింది.

## రోజుల పాటు 144 సెక్షన్ విధింపు...!!



**సికింద్రాబాద్/కంటోన్మెంట్/అల్వాల్ శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 28:** హైదరాబాద్ లో నెల రోజుల పాటు 144 సెక్షన్ విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. హైదరాబాద్ సిటి లో నెలరోజుల పాటు పోలీస్ ఆంక్షలు ఉంటాయని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వాస నీయ సమాచారం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.యు/ఎస్ 163 బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం ఆంక్షలు, హైదరాబాద్ లో అమలు చేస్తామన్నారు.సభలు,సమావేశాలు,ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిషేధం అని తెలిపారు. ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నవంబర్ 28వరకు వరకు నెల రోజుల పాటు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు.సిటి పోలీస్ కమీషనర్ సివి ఆనంద్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు..

## ప్రొద్దుటూరు రోడ్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్న చర్చి కాంపౌండ్ వాల్



**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** జమ్మలమడుగు పట్టణంలోని గాంధీ బొమ్మసమీపంలో పాత బస్టాండ్ సర్కిల్లో 100 ఏళ్లకు పైగా మున్సిపాలిటీ స్థలంలోని డ్రైనేజీ కాలువలపై చిన్న బంకులు వేసుకొని వ్యాపారం చేసుకుంటున్న పూల అంగ్లపై పూల అంగల్ల వెనుక భాగాన ఉన్న ఎల్ఎంసి స్కూల్ యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతున్నారు.తమ స్థలంలో దుకాణాలు వేసుకుని మీ అంగళ్లు అడ్డం ఉండడంవల్ల మాకు ఆదాయం రావడంలేదని చెబుతున్నారు. ఈ పూల అంగళ్ళకు, ఎల్ఎంసీ స్కూలుకు సంబంధించిన స్థలానికి ఎటువంటి సంబంధం లేదు. 100 ఏళ్లకు పైగా తరతరాల నుంచి జమ్మలమడుగు మున్సిపాలిటీకి పన్నులు కడుతూ రోడ్డుపైన చిన్న బంకులు వేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై కాలువలపై దుకాణాల తొలగించాలి. ఊరు అభివృద్ధి చేయాలి అంటూ ఎల్ఎంసి స్కూల్ యాజమాన్యం హుకుమ్ జారీ చేస్తున్నారు. మున్సిపాలిటీకి పన్నులు కడుతూ 100 ఏళ్లకు పైగా జీవనం సాగిస్తున్న వారిపై ఎఫ్ఎంస్ స్కూలు యాజమాన్యం వారి బెదిరింపులు ఏమిటని పూల వ్యాపారులు వాపోతున్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజలకు పార్కింగ్ సమస్య తీర్చాలంటే ప్రొద్దుటూరు రోడ్డులోని టౌన్ చర్చ్ ఎదురుగా రోడ్డుకు అడ్డంగా ఉన్న చర్చికి సంబంధించిన కాంపౌండ్ వాల్ తొలగించి మార్పు చేయాలని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రొద్దుటూరు రోడ్డులో నేషనల్ హైవే రోడ్డు కట్టినప్పటికీ టౌన్ చర్చి వద్ద ఇప్పటివరకు చర్చికి సంబంధించిన స్థలంలో ఎంతో లోపలికి చర్చి బిల్డింగ్ ఉన్నా కూడా చర్చి కాంపౌండ్ వాల్ దాటి రోడ్డు ఒక్క అడుగు లోపలికి రాకుండా రోడ్డుకు మధ్యలో కాంపౌండ్ వాల్ ఉన్నా కూడా ఏ రాజకీయ నాయకుడు కానీ, ఏ ప్రభుత్వ అధికారి కానీ, మున్సిపల్ అధికారులు కానీ రోడ్డుకు అడ్డంగా ఉన్న కాంపౌండ్ వాల్ తొలగించడం లేదు. అలాగే తాడిపత్రి రోడ్డులో బస్టాండ్ కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహం వద్ద అలాగే అన్నా క్యాంటీన్ వద్ద మరియు స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ సమీపంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని దుకాణాల ఎదురుగా ప్రజలు, ప్రయాణికులు తమ వాహనాలు నిలిపితే ఆర్టీసీ బస్సులు సైతం ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోతున్నారు. తాడిపత్రి రోడ్డులో కూడలి నుంచి సంజామల మోటు వరకు దాదాపు అన్ని దుకాణాలు రోడ్డు మీదికి రావడంతో సింగల్ రోడ్డు ఉన్నదని ఈ రోడ్డులో ఆర్టీసీ బస్సులు, ప్రయాణికులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని తాడిపత్రి రోడ్డులో డబల్ రోడ్డు వేయిస్తే తప్ప ప్రయాణికుల ఇక్కట్లు తీరని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి లు దృష్టి సారించి పట్టణంలోని తాడిపత్రి రోడ్డు మరియు ప్రొద్దుటూరు రోడ్డు నందు రోడ్డుకు అడ్డంగా ఉ న్న అక్రమ కట్టడాలను తొలగించి ట్రాఫిక్ సమస్య, పార్కింగ్ సమస్య పరిష్కరించాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి



**కలసపాడు శాసనసభ అక్టోబర్ 28 :** శనివారం ఉదయం విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. గేదె మృతి చెందడం వలన 60 వేల రూపాయలు నష్టపోయామని ,గ్రామానికి చెందిన ముత్తుముల జయరామరెడ్డి తెలిపారు. గేదెనుమేతకు తోలుకు వెళుతుండగా సింగిల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫుర్మర్ దగ్గర విద్యు త్ ఘాతానికి గురై గేదె అక్కడికక్కడే మృతి చెందినది . ఈ పశు వులే మాకు జీవనా ధారమని ఉన్న రెండింటిలో ఒకటి ఈ ప్రమాదాన్ని గురై చనిపోయి నందు వలన మా కుటుంబానికి నష్టం వాటిల్లనదిఅని ప్రభుత్వంఆదుకోవాలని ఆయన కోరారు.

## ముద్దనూరు: అమర వీరుడి కుటుంబ సభ్యులకు సత్కారం



**ముద్దనూరు శాసనసభ అక్టోబర్ 28 :** ముద్దనూరు పట్టణంలోని సచివాలయం శు క్రవారం కడప 11వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ కె.వి రమణ ఆధ్వర్యంలో సీఐ దస్తగిరి శామ్యూల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. మండలంలోని శెట్టివారి పల్లె గ్రామానికి చెందిన శామ్యూల్ విధి నిర్వహణలో దేశం, రాష్ట్రం కోసం ప్రాణాలు కోల్పోయి అమరవీరుడయ్యాడని కొనియాడారు. కార్యక్రమంలో ASI శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దాదా ఆధ్వర్యంలో అట్టహాసంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కంభం శాసనసభ అక్టోబర్ 28 :** కంభం స్థానిక 54 పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన దాదా కంభం 54వ ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అత్తర్ షైక్ హుస్సేన్ (దాదా) మాట్లాడుతూ దేశంలోనే కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించినటువంటి పార్టీ భరోసా ఇచ్చినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు ఈసారి కార్యకర్తలకు ప్రమాద బీమా రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచడం జరిగింది. అదేవిధంగా మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతా ఉంది అలాగే విద్య వైద్యం ఉద్యోగానికి కూడా భరోసా కల్పించడం జరిగిందన్నారు 54 బూత్ కన్వీనర్ పి నాగూర్ వలి ఖాన్ సయ్యద్ ఖాసిం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గోవా మద్యం పట్టివేత



**కంభం శాసనసభ అక్టోబర్ 28 :** ప్రకాశం జిల్లా కంభం పట్టణంలో బజాజ్ రికవరీ ఏజెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా గోవా మద్యం నిల్వ ఉంచగా ఎక్సైజ్ శాఖ అధికారులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుంచి 50 (750 ఎంఎల్) ఫుల్ బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకే గోవా నుంచి మద్యం దిగుమతి చేసుకుని స్థానికంగా అమ్మేందుకు వ్యక్తి ప్రయత్నిస్తున్నట్లుగా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బాలయ్య, కంభం సిఐ కొండారెడ్డి, కంభం మరియు మార్కాపురం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైలవరం రిజర్వాయర్కు 13వేల క్యూసెక్కుల నీరు



**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** గండికోట జలాశయం నుంచి 4 గేట్లు ఎత్తి మైలవరం రిజర్వాయర్కు 13,000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు %ణజు% ఉమామహేశ్వర్లు శనివారం తెలిపారు. అవుకు రిజర్వాయర్ నుంచి 13,000 క్యూసెక్కుల నీరు గండికోట జలాశయంలోకి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం గండికోట జలాశయంలో 26 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూజాభిషేకాలు

**బద్వేలు శాసనసభ అక్టోబర్ 28 :** బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజభిషేకాలను నిర్వహింపజేశారు. ఆలయ పూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వివిధ పూలమాలలతో స్వామికి నిర్వహించిన





అలంకరణను భక్తులు కన్నులు పండుగగా దర్శించుకున్నారు. హాజరైన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ వచ్చే శుక్రవారం అమవాస్య స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకం కలదు,అలాగే కార్తీకమాసంలో స్వామివారికి విశేష పూజా కార్యక్రమం, అలాగే కోటి దీపోత్సవ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నా మని,కావున భక్తులందరూ కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకోవడం వలన గండ దోషాలు, చీడ పీడలు ఆర్థిక సమస్య లకి పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త గోపవరం వెంకట రామయ్య ధర్మపత్ని ఉమాదేవి అన్నదానానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమం లో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ భీమా కార్యకర్తలకు ధీమా...!

**టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కంభం లోని 53వ బూతు నందు టిడిపి నాయకులు నమోదు కార్యక్రమంలో పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తలతో సభ్యత్వము రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు**

**కంభం శాసనసభ అక్టోబర్ 28 :** టిడిపి సభ్యత్వ నమోదు అనేది ఒక బృహత్తర కార్యమని, ఈరోజు నుండి ప్రారంభం అవుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరడం ఒక వరంగా భావించాలని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడినటువంటి తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని భాగస్వామ్యం కావాలని కేవలం 100 రూపాయలతో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 10వేల రూపాయల మట్టి ఖర్చులను, 5లక్షల బీమా సౌకర్యమును కల్పించిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు తెలియజేయడం జరిగింది.ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డి.ఖాదర్ వలీ (చమన్),



ఖాదర్ హుస్సేన్ మాజీ ఎంపిటిసి, షేక్ రజాక్ భాష, సిరివెళ్ల రవి, షేక్ బషీర్, షేక్ ఇస్మాయిల్, రాజయ్య, హబీబుల్లా, డి. అలీషా, డి. ఖాసిం, షేక్ మోయిన్, డి. న్యామతుల్లా,ఇర్ఫాన్ ఖాన్, రసూల్, డి.ఫయాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఇద్దరు అంతరాష్ట్ర దొంగల అరెస్ట్

**కడప శాసనసభ అక్టోబర్ 28 :** సిద్ధవటం సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి శుక్రవార భాకరాపేట రోడ్డు మార్గాన వాహన తనిఖీలు చేస్తూ ఉండగా సాయంత్రము 4 గంటలకు ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై రాగా వారు పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా చుట్టిముట్టి పట్టుకుని విచారణ చేయగా వారి పేర్లు (1) గుమ్మల వెంకట సుబ్బయ్య, వయసు. 36 సం,,లు, చలంగారిపల్లి గ్రామము, అట్లూరు మండలము,YSR జిల్లా, ప్రస్తుతం కుమ్మరి కొట్టాలు,హొగుంతపల్లి, బద్వేల్ టౌన్ (2) గొర్ల కుమార్ అలియాస్ అమర్ రాజ్ కుమార్ వయస్సు 32 అత్తిరాల గ్రామము రాజంపేట మండలం అన్నమయ్య జిల్లా, పస్తుతము జగనన్న కాలనీ తిలక్ నగర్ కడప నగరం అని సిద్ధవటం PS Cr.No.63/2024U/s 457-380 IPC కేసులో మాధవరం గ్రామంలో జరిగిన రాత్రిపూట ఇంటి కన్నం వేసి దొంగతనాలకు పాల్పడిన ముద్దాయిలుగా గుర్తించి, తదుపరి విచారణలో, పలు కేసులలో కూడా దొంగతనాలలో పాల్గొని చేసినట్లు వారు స్వతహాగా ఒప్పుకున్నారు.వారి నుంచి సిద్ధవటం కలవాయి, ఓడిసి కేసులలో వారి స్వాధీనములో ఉండిన 96 గ్రాముల బంగారు ఆభరణములు, ముక్కుపుడకలు వాటి విలువ సుమారు Rs.6,72,000/- మరియు AP26-BC-7988 నెంబర్ గల అపాచీ మోటార్ సైకిల్ రికవరీ చేసుకుని తదుపరి కేసులలో రికవరీ నిమిత్తం సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ లకు తెలియజేశామని సిద్ధం ఎస్సై చిరంజీవి తెలిపారు. శనివారం ముద్దాయిలను సిద్ధపటం కోర్టులో



Golla Kumar @ Amar Raj Kumar
Age:32 yrs S/o Subbarayudu
Buchi Buchi, Nellor Dist.




Gumalla venkata subbiah
Age:37 Yrs S/o Subbarayudu
Chellamagari palli, Atluru[M], Kadapa Dt


హాజరుపరచడమైనదని

గతంలో కూడా వీరిద్దరు నేరస్తులపై కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, తిరుపతి జిల్లా, నెల్లూరు జిల్లా, అనంతపురం జిల్లాలలో మొదలగు చోట్ల కేసులు ఉండి పోలీసులు అరెస్టు చేసినారు. మొదటి ముద్దాయి వెంకటసుబ్బయ్య ఎర్రచదనం దొంగతనం కేసులలో అనేకసార్లు పట్టుబడి అతనిపై పీడీ యాక్ట్ కూడా మోపబడి జైలు శిక్ష వేయడం జరిగింది. రెండవ ముద్దాయి గొర్ల కుమార్ అలియాస్ అమర్ రాజ్ కుమార్ నెల్లూరు, విజయవాడ, తూర్పు గోదావరి, తిరుపతి, ప్రకాశం, మైదుకూరు తదితర ప్రాంతాలలో సుమారు 25 దొంగతనము కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ కేసులో ఇతనికి శిక్ష పడినదని తెలిపారు.

# గ్రామీణ రోడ్లను కప్పుకుపోయిన కంపచెట్లు

## పట్టించుకోని అధికారులు-ఆందోళనలో ప్రయాణికులు





**బద్వేలు శాసనసభ అక్టోబర్ 28 :**నియోజకవర్గంలోని గోపవరం మండలం పాయకట్టులో ఉన్న బ్రాహ్మణ పల్లె సూరిపల్లి కొత్త రేఖలకుంట ఎస్ రామాపురం లాంటి తదితర సుమారు 60 గ్రామాలకు ఉన్న రహదారి కి ఇరువైపులా కంపచెట్లు కప్పకు పోయాయి. గట్టుపల్లె పేరుమీద ఉన్న ఆర్టీసీ బస్సు ప్రతిరోజు ఈ రోడ్డు వెంబడి రాకపోకలు జరుగుతూ ఉంది. అయితే రహదారి కి ఇరువైపులా విపరీతంగా ఉన్న కంపచెట్ల వల్ల ఆర్టీసీ బస్సును రద్దు చేస్తామని డిపో అధికారి ప్రకటించాడని అక్కడ ఉన్న గ్రామీణులు లబోదిబోమంటున్నారు.కంప చెట్లను తొలగించమని పలుమార్లు ఉన్నత అధికారులతో పాటు స్థానిక అధికారుల ను పలుమార్లు కోరిన ఇంతవరకు ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లకు తోడు అడుగడుగునా స్పీడ్ బ్రేకర్లు వేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఒక పక్క స్పీడ్ బ్రేకర్లు మరోపక్క కంపచెట్లు ఉండడంతో ఆర్టీసీ బస్సును మేము ఈ రోడ్డు వెంబడి తిప్పలేమని అధికారులు పేర్కొంటున్నారు. అవసరం లేని చోట్ల రోడ్డు కు ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించమని అధికారులకు అర్జీ ద్వారా కోరమని ఇటు కంపచెట్లను తొలగించడం గాని అటు స్పీడ్ బ్రేకర్లను తొలగించే విషయంపై అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యలు ప్రారంభమయ్యాయని ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పాటు ఉన్నతాధికారులు కూడా స్పందించి వెంటనే రోడ్డుకు కప్పుకుపోయిన కమ్మ చెట్లతో పాటు అవసరం లేని చోట ఉన్న స్పీడ్ బ్రేకర్లను కూడా తొలగించి ఆదుకోవాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి : విషాదంలో బంధువులు:



**కలసపాడు శాసనసభ అక్టోబర్ 28 :** మండల పరిధిలోని పిడుగుపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒక రుమృతిచెందగా,మరొకరికి గాయా లయ్యాయి.శుక్రవారం రాత్రి జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో స్థానిక మండలం పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గురవయ్య (27 )అనే యువకుడు మృతి చెందాడు.గురవయ్యకి మూడు నెలల క్రితమే వివాహమైంది. మృతుడు గురవయ్య, స్వల్ప గాయాలు పాలైన మౌలాలి బద్వేల్ గోపురం మండలం సెంచరీ ప్లైవుడ్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించుకొని ఇంటికి బైక్ పై వస్తున్న గా పిడుగు దగ్గర ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన సెంచరీ ప్లైవుడ్ కంపెనీ హెచ్ఆర్ ఉత్తంకుమార్ రెడ్డి శనివారం ఉదయం ఫ్యాక్టరీ ఉద్యోగులు ,స్నేహితులతో కలిసి చనిపోయిన గురయ్య కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాలకై 40 వేల రూపాయలు అందజేసి ఉద్యోగుల నిజాయితీని చాటుకున్నారు .కంపెనీ కి సంబంధించినవి గురవయ్య కిరావాల్సినవి ఇప్పించేందుకు కృషి చేస్తామని ఆయన భార్యకి ,తల్లికి హామీ ఇచ్చారు. ఏది ఏమైనా ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు మృతి చెందడం పట్ల గురవయ్య భార్యా, తల్లి, బంధువులు విషాదంలో మునిగారు.

# అందమైన చేతిరాతను అలవర్చుకోండి



**కాశినాయన శాసనసభ అక్టోబర్ 28 :** కాశినాయన మండలం వరి కుంట్ల గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థినులకు చక్కని చేతిరాత కొరకు ఆల్ ఇండియా హ్యాండ్ రైటింగ్ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎం మల్లేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సులభతరంగా కాపీ రైటింగ్ ద్వారా చక్కని చేతి వ్రాత అలవర్చుకోవాలని శిక్షణ ఇచ్చి మెలకువలను తెలియజేశారు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో ప్రతి ఒక్కరికి అందమైన చేతి వ్రాత అవసరమన్నారు శిక్షణ అనంతరం విద్యార్థునులకు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో వచ్చిన వారికి హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి మెర్సీరాణి చేతుల మీదుగా విద్యార్థునులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు విద్యార్థునులు పాల్గొన్నారు.

# బాబాయిని చంపిన కేసులో వ్యక్తి అరెస్ట్



**బద్వేలు శాసనసభ అక్టోబర్ 28 :** ఈనెల 22వ తేదీ రాత్రి గోపవరం మండలం శ్రీనివాసపురం గ్రామంలో గత 22వ తేదీన తన చిన్నాన్న వెంకటసుబ్బారెడ్డి,ని కత్తెరతో పొడిచి హత్య చేసిన కేసు కు సంబంధించి ముద్దాయి అయిన భాస్కర్ రెడ్డిని శనివారం బద్వేలు నెల్లూరు రోడ్డులోని జిల్లా సరిహద్దు వద్ద బద్వేలు రూరల్ సిఐ నాగ భూషణ్ అరెస్టు అరెస్టు చేశారు.విచారణలో ముద్దాయి తాను గత పది సంవత్సరముల నుండి తాగుడుకు బానిస అయినట్లు, తనకు పెళ్లి కాకపోవడంతో తన తల్లిదండ్రులు తనకు పెళ్లి చేయడం లేదని వారిని తరచుగా వేధిస్తూ, తన తల్లిని కొట్టిన సందర్భంలోను, తాను తన తల్లిని కొడుతున్నపుడు ఆమె తనకు భయపడి తన చిన్నాయన ఇంటి వద్దకు వెళ్లిన ప్రతిసారి ఆతడు తనను తాగుబోతు అని తిడుతూ, మూడు నెలల క్రితం తనను చంప మీద కొట్టినట్లు అది మనసులో పెట్టుకొని అతనిపై కక్ష కట్టి కత్తెరతో పొడిచి హత్య చేసినట్లు తెలిపినాడు.అతని నుండి హత్యకు ఉపయోగించిన ఆయుధము అయినటువంటి కత్తెరను స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడమైనది.

# అధ్యక్షుడు తో సమావేశమైన కార్యకర్తలు



**ఒంగోలు శాసనసభ అక్టోబర్ 28 :** ఒంగోలు పార్టీ ఆఫీస్ లో నాయకులు కార్యకర్తలతో సమావేశం అయిన దర్శి ఎమ్మెల్యే. ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,రాష్ట్ర ఎస్.సి. సెల్ అధ్యక్షులు టి.జె.ర్ సుధాకర్ బాబు,రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్, మాజీ ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రాహ్మనంద రెడ్డి,ఒంగోలు పట్టణ అధ్యక్షులు కఠారి శంకర్ ,గిద్దలూరు నియోజకవర్గం వైస్సార్సీపీ యువ నాయకులు ఇర్ఫాన్ కొత్త పట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయండి




**జమ్మలమడుగు శాసనసభ అక్టోబర్ 28 :** జమ్మలమడుగు పట్టణంలో ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు గురుమూర్తి యాదవ్ శనివారం ఆర్డిఓ ఆదిమూలం సాయిశ్రీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల డేటాను నమోదు చేసుకొనేందుకు ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారన్నారు.

## తలుపు వెనకాల వస్తువులు,దుస్తులు పెడుతున్నారా.. అయితే ఇది మీకోసమే!



మామూలుగా మనం చాలా రకాల విషయాలలో వాస్తు నియమాలను పాటిస్తూ ఉంటాం. ముఖ్యంగా ఇంటి విషయంలో స్థలం కొనుగోలు చేసే విషయం నుంచి ఇంట్లోనే వస్తువుల అమరికా వరకు చాలా విషయాలలో వాస్తు చిట్కాలను ఉపయోగిస్తూ ఉంటారు.అయితే ఇంట్లో కొన్ని రకాల వస్తువులు ఎలా పడితే అలా పెడితే వాస్తు దోషాలను ఎదుర్కోక తప్పదు అంటున్నారు. అందుకే ఇంట్లో పెట్టే వస్తువుల విషయంలో కూడా వాస్తు నియమాలను పాటించాలని చెబుతున్నారు. పక్కా వాస్తు నియమాలు పాటించకపోయినా, ఇంట్లో చేసే కొన్ని చిన్న పనుల వల్ల వాస్తు దోషాలు అనేవి ఏర్పడతాయట.వీటి వల్ల ఇంట్లో చికాకులు, గొడవులు, దంపతుల మధ్య సఖ్యత లేకపోవడం, ఆర్థిక సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అయితే చాలా మంది ఇంటి మెయిన్ డోర్స్ లేదంటే బెడ్ రూమ్ డోర్స్ కి వాల్ హ్యాంగింగ్స్ ఏర్పాటు చేస్తారు. ఇలా చేయడం వల్ల మెస్సీగా కనిపించదు అనుకుంటారు. కానీ ఇలా పెట్టడం చాలా తప్పని వాస్తు శాస్త్రం చెబుతుంది. అదే విధంగా కొన్ని రకాల వస్తువులను కూడా తగిలిస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల పురోగతి అనేది కుంటు పడుతుందట. వాస్తు ప్రకారం ఇంటి ద్వారం లక్ష్మీ దేవికి స్థానంగా చెబుతూ ఉంటారు.ఇలా డోర్ వెనుక భాగంలో హ్యాంగర్లు ఏర్పాటు చేయకూడదట. అంతే కాకుండా ఖాళీగా ఉందని డోర్ల మీద కూడా టవల్స్, బట్టలు ఆరేస్తూ ఉంటారు. ఇలా కూడా చేయకూడదట. ఇలాంటి చిన్న తప్పుల వల్ల ఇంట్లో ఆర్థిక సమస్యలు, చికాకులు కూడా ఏర్పడతాయని వాస్తు శాస్త్రం చెబుతోంది. కాబట్టి ఇలా హ్యాంగర్లు ఏర్పాటు చేసుకోవాలి అనుకున్న వారు తలుపు వెనకాల కాకుండా వాస్తు ప్రకారంగా ఇంట్లోనే ఇతర ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవడం మంచిదని చెబుతున్నారు.

## వరుస నష్టాలకు బ్రేక్.. భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



దేశీయ స్టాక్ మార్కెట్‌లో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లోని ప్రతికూల పరిస్థితులు కారణంగా గత వారం సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి.అయితే ఈ వారం ఆసియా మార్కెట్‌లోని అనుకూల సంకేతాలు మన మార్కెట్‌కు కలిసొచ్చింది. దీంతో సోమవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు.. చివరి దాకా భారీ లాభాల దిశగా దూసుకెళ్లింది. ముగింపులో సెన్సెక్స్ 602 పాయింట్లు లాభపడి 80, 005 దగ్గర ముగియగా.. నిఫ్టీ 158 పాయింట్లు లాభపడి 24, 339 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ. 84.07 దగ్గర ముగిసింది.ఇక నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐషర్ మోటార్స్, అదానీ పోర్ట్స్ లాభపడగా.. కోల్ ఇండియా, బజాజ్ ఆటో, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్ నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 3 శాతం, మెటల్ ఇండెక్స్ 2 శాతం, ఫార్మా, మీడియా, రియాల్టీ 1 శాతం చొప్పున పెరగడంతో అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లో ముగిశాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1 శాతం లాభపడ్డాయి.

## రోజూ ఖాళీ కడుపుతో 2 లవంగాలను తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



మనం వంటల్లో లవంగాలని వాడుతూ ఉంటాము. లవంగాల వలన కలిగే మేలు గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. లవంగాలని తీసుకోవడం వలన వివిధ రకాల సమస్యలకు దూరంగా ఉండొచ్చు.

వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉంటాయి. ఆర్థరైటిస్‌తో బాధపడే వాళ్ళకి లవంగాలు చాలా చక్కగా పనిచేస్తాయి. గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి వాటి నుండి కూడా బయట పడేస్తాయి.

చాలామంది లవంగాలని నములుతూ ఉంటారు. అలా తీసుకోవడం వలన అనేక లాభాలని పొందవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మరి రోజూ ఉదయం పూట ఖాళీ కడుపు తో లవంగాలని నమిలితే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. రోజూ ఖాళీ కడుపుతో లవంగాలని నమలడం వలన లివర్ ఆరోగ్యం బాగుంటుంది.

అదేవిధంగా లవంగాలను తీసుకోవడం వలన షుగర్ లెవెల్స్ కంట్రోల్ లో ఉంటాయి. షుగర్ తో బాధపడే వాళ్ళకి ఇది ఔషధం అని చెప్పచ్చు. రోజు ఖాళీ కడుపుతో లవంగాలని నమలడం వలన వికారం తగ్గుతుంది. నోటి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. పంటి నొప్పి వంటి వాటిని కూడా లవంగాలు తొలగిస్తాయి. ఎన్నో ఏళ్ల నుండి పంటి నొప్పికి లవంగాలని ఔషధంలా వాడుతున్నారు. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు వీటిలో ఉండడం వలన నోరు శుభ్రంగా ఉంటుంది.

లవంగాల వలన అజీర్తి సమస్యలు కూడా తొలగిపోతాయి. డయేరియా, వాంతులు వంటి బాధల నుండి కూడా బయటపడవచ్చు. జాయింట్ పెయింట్స్ తో బాధపడే వాళ్ళకి కూడా లవంగాలు బాగా పనిచేస్తాయి. లవంగాల నూనెని రాసుకోవడం వలన జాయింట్ పెయిన్స్ బాగా తగ్గిపోతాయి. మలబద్ధకం సమస్య నుండి కూడా లవంగాలు మనల్ని బయటపడేస్తాయి. నాచురల్ పెయిన్ కిల్లర్ల లాగా పనిచేస్తుంది. ఆ శక్తిని కూడా ఇది పెంచగలదు. ఇలా వంగాలతో అనేక లాభాలని పొంది అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చు.

## బంగారం ధర: రూ.4,900 తగ్గుదల, బంగారం కొనుగోలుకు బంపర్ సమయం.



ఆభరణాల ప్రియులారా, బంగారం ప్రియులారా, ఇదిగో వినండి.. ఇక్కడ వినండి.. బంగారం ధర భారీగా పడిపోయింది. దీపావళికి ముందు బంగారం ధర భారీగా తగ్గడం బంగారం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న వారికి గొప్ప ఆనందం మరియు ఉత్సాహాన్ని కలిగించింది.బంగారం ధర నిరంతరం పెరుగుతుండడంతో బంగారం ఇంకా లక్ష రూపాయలకు చేరుతుందన్న వాతావరణం నెలకొంది. అలాంటి సమయంలో ఒక్కసారిగా బంగారం ధర రూ.49,000 తగ్గింది అంటే ఇప్పుడు బంగారం ధర ఎంత? తెలుసుకుందాం.బంగారం.. బంగారం.. బంగారం.. మహిళల దగ్గర కేజీ బంగారం ఉన్నా కోరిక మాత్రం తగ్గదు. బంగారం మరియు ఆభరణాల ప్రియులకు బంగారం ధర ఇంత కాలం ఎందుకు భారీగా పెరిగిందో తెలుసా? ఈ విధంగా, ప్రపంచ యుద్ధం చెలరేగితే, మొదట ప్రభావితం అయ్యేది బంగారం మరియు పెట్రోల్ & డీజిల్. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ రెండు విషయాలు ఎందుకు ఉన్నాయి అంటే బంగారం & పెట్రోల్ డీజిల్ లేకుండా ఏమీ జరగదు.అందుకే, యుద్ధాలు ప్రారంభమైన వెంటనే, ప్రజలు తమ సంపద మరియు డబ్బును బంగారం రూపంలో పొదుపు చేయడం ప్రారంభిస్తారు. యుద్ధ సమయం వచ్చినప్పుడు దేశాలు & ప్రభుత్వాలు కూడా భారీ మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తాయి. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం కారణంగా, బంగారం భారీ స్థాయిలో పెరిగింది. అయితే ఇప్పుడు ఒక్కసారిగా బంగారం కుప్పకూలింది! అయితే ఈ రోజు బంగారం ధర ఎంత? చదవండి.ఇప్పుడు బంగారం ధర చూడండి!స్వచ్ఛమైన బంగారంగా పిలువబడే 24 క్యారెట్ల బంగారం ధర తగ్గింది మరియు 24 క్యారెట్ల బంగారం ధర ఇప్పుడు 100 గ్రాములకు రూ.4,900 తగ్గింది, దీంతో స్వచ్ఛమైన బంగారం ధర 100 గ్రాములు రూ.7,98,000గా ఉంది.ఆభరణాలు, బంగారం ధరలు కూడా తగ్గాయి అదేవిధంగా స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు 79,800కి పడిపోయింది. ఆభరణాల బంగారం, 22 క్యారెట్ల బంగారం ధరలు మార్కెట్‌లో భారీగా పతనమయ్యాయి. ఆభరణాల బంగారం 100 గ్రాముల ధర ఇప్పుడు రూ.4500 తగ్గింది. ఆభరణాల బంగారం ధర ఇప్పుడు 10 గ్రాములకు 450 రూపాయలకు తగ్గింది, ఇది మళ్లీ దృష్టిని ఆకర్షించింది. తగ్గిన తర్వాత ఆభరణాల బంగారం ధరలు 10 గ్రాములకు రూ.73,150కి తగ్గాయి.

## దీపావళి పండగ నుంచి ఈ రాశులవారికి తిరుగులేదు.. మీ రాశి ఉందా?



దీపావళి పండగ నుంచి ఈ రాశులవారికి తిరుగులేదు.. మీ రాశి ఉందా..దసరా పండుగ తర్వాత వచ్చే దీపావళి అంటే పిల్లలకే కాదు పెద్దలకు కూడా సంబరమే.ఆ రోజు లక్ష్మి పూజ చేసుకొని టపాసులు కాల్చుకొని మిఠాయిలు తింటారు. అయితే ఈ దీపావళి పండుగ తర్వాత కొన్ని రాశుల వారికీ బాగా కలిసిరావటమే కాకుండా ఎంతో అదృష్టాన్ని తెచ్చిపెడుతుంది.ఇప్పుడు ఆ రాశుల గురించి తెలుసుకుందాం. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో గాని ఈ రాశుల వారికీ రాహు కేతువుల అనుగ్రహం సంపూర్ణంగా ఉండటం వలన వీరికి ధనయోగం పడుతుంది. ఎందుకంటే రాహు,కేతువుల అనుగ్రహం ఉంటే ఎంతటి ప్రమాదం నుండి అయినా సులువుగా బయట పడతారు.నవంబర్,డిసెంబర్ నెలలో వీరి చేసే ప్రతి పని కలిసి రావటమే కాకుండా పట్టిందల్లా బంగారం అనే విధంగా ఉంటుంది. ఈ రెండు నెలల్లో కేతువు ఆధ్యాత్మిక శక్తిని,మానసిక శక్తిని,శారీరక శక్తిని ఇస్తున్నాడు. రాహువు ఆరోగ్య సమస్యలు లేకుండా మరియు అప్పుల బాధలు లేకుండా చేస్తున్నాడు.ఇంటిలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చేస్తున్నాడు. అలాగే కోర్టు కేసులు వంటి తలనొప్పులు లేకుండా చేస్తున్నాడు. అయితే ఆ రాశులు ఏమిటో వివరంగా తెలుస్కుందాం.వృశ్చిక రాశి ,మీన రాశి ,వృషభ రాశి ఈ రాశులకు రాహువు అద్భుతమైన యోగాన్ని ఈ రెండు నెలల పాటు ఇవ్వనున్నాడు. వృశ్చిక రాశి ,కన్యా రాశి ,వృషభ రాశి ఈ రాశులకు కేతువు ధన యోగాన్ని,ఆధ్యాత్మిక శక్తిని ఇవ్వనున్నాడు.ఈ నాలుగు రాశుల వారు ఈ రెండు నెలల్లో ఏ పని చేసిన రాహు కేతు ప్రభావం వలన సక్సెస్ అవుతాయి. ఉద్యోగం చేసే వారికీ ఈ సమయం చాలా అనుకూలంగా ఉంటుంది. జీతాలు పెరగటం,మంచి ప్రమోషన్స్ రావటం, వారు కోరుకున్న చోటుకి ట్రాన్స్ఫర్ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. సొంతంగా వ్యాపారం చేసే వారికీ సమయం అనుకూలంగా ఉండుట వలన అదనపు పెట్టుబడి పెట్టవచ్చు. మొండి బకాయిలు అన్ని వచ్చేస్తాయి. దాంతో ప్రశాంతంగా ఉంటారు. అంతేకాక ఈ రాశులవారు జీవితంలో అత్యున్నమైన స్థితిలో ఉంటారు.దీపావళి రోజు ఇల్లంతా వెలుగు నిండేలా దీపాలను వెలిగించాలి. దీపాలు వెలిగించటానికి ఆవునెయ్యిని ఉపయోగించాలి. లక్ష్మీదేవిని భక్తి శ్రద్దలతో పూజించాలి. అలాగే పేదవారికి తోచిన సహాయం చేయాలి.

## రూ. 699కే జియో 4G ఫోన్..

దీపావళి ధమాకా ఆఫర్ తో ముందుకొచ్చింది. 4G నెట్వర్క్ యాక్సిస్ చేయగల జియో భారత్ కీప్యాడ్ ఫోన్ భారీ తగ్గింపుతో మార్కెట్ లో విడుదలైంది. రూ.999 ధర కలిగిన ఈ కీప్యాడ్ ఫోన్ ఇప్పుడు రూ.699 కే విక్రయిస్తున్నట్లు రిలయన్స్ జియో ప్రకటించింది.అంతేకాకుండా ఈ ఫోన్ కొన్న వారికి మరిన్ని ఆఫర్లు ప్రకటించింది. ప్రతి ఒక్కరూ డిజిటల్ సేవలు పొందాలని, తమ ప్రియమైన వారితో ఎల్లప్పుడూ కనెక్ట్ అయి ఉండేందుకు ఈ ప్రత్యేక దీపావళి ఆఫర్ ఇస్తున్నట్లు జియో ప్రతినిధులు తెలిపారు.జియో సిమ్ కార్డుతో మాత్రమే వర్క్ చేసే ఈ ఫోన్లను జియో మార్ట్, రిలయన్స్ స్టోర్, అమెజాన్ వెబ్‌సైట్ లో కొనుగోలు చేయవచ్చని పేర్కొంది. ఇతర నెట్ వర్క్ రీఛార్జిలతో పోలిస్తే ఈ మొబైల్ లో ప్లాన్లు తక్కువ రేట్ కు లభిస్తాయని తెలిపింది. కేవలం రూ. 123 నెలవారీ ప్లాన్‌తో వినియోగదారులు అపరిమిత వాయిస్ కాల్స్ చేయొచ్చు.14 జీబీ డేటాతో పాటు 455 కంటే ఎక్కువ టీవీ ఛానెల్‌లు మీరు లైవ్ చూడొచ్చు. ఇవే కాకుండా సినిమా ప్రీమియర్లు, తాజా సినిమాలు కూడా మీరు జియో భారత్ ఫోన్ ఉపయోగించి చూడొచ్చు. కాగా జియో భారత్ ఫోన్లను ఇండియాలో సుమారు 25 కోట్ల మంది ఉపయోగిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ లేకపోయినా జియో ఫోన్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. అలాగే యూపీఐ, జియో సినిమా, జియో టీవీ వంటి పలు అద్భుత ఫీచర్లు ఉన్నాయి.

# దేశంలో అత్యంత సురక్షితమైన కారు ఇదే.. అన్ని క్రాష్ టెస్ట్‌ల్లో 99 % మార్కులు.. అమ్మకాల్లోనూ జేజమ్మ!

ప్రస్తుతం జనాలు కార్లను కొనేముందు దాని బిల్డ్ క్వాలిటీ, సేఫ్టీ ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. ముఖ్యంగా దేశంలో ఎక్కువగా సేఫ్టీ కార్ల ట్రెండ్ మాత్రమే నడుస్తోంది.దీంతో కార్ల తయారీ కంపెనీలు సైతం ఎక్కువగా సేఫ్టీపైనే ఫోకస్ పెడుతున్నాయి. సేఫ్టీలో టాటా మోటార్స్ నంబర్ 1 అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ కంపెనీ నుంచి అందుబాటులో ఉన్న కార్లన్నీ మంచి సేఫ్టీ ఫీచర్లను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం దేశంలోనే అత్యంత నమ్మదగిన కార్లను అందిస్తూ భారతీయులకు ఓ సెంటిమెంట్‌గా మారింది. ఈ కారు కంపెనీలు అన్ని రకాల సేఫ్టీ టెస్ట్‌ల్లో సత్తా చాటుతున్నాయి.పైన చెప్పిన విధంగా ఆ కంపెనీ నుంచి అందుబాటులో ఉన్న కార్లలో టియాగో నుంచి సఫారీ వరకు అన్ని కార్లు మంచి సేఫ్టీ రేటింగ్స్‌ని కలిగి ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు నిర్వహించిన క్రాష్ టెస్ట్‌ల్లో ఏ టాటా కారు భారీ స్కోర్‌ని సాధించిందో తెలుసా? ఇప్పటి వరకు క్రాష్ టెస్ట్‌లలో 5-స్టార్ రేటింగ్ సాధించిన వాటిలో ఎంట్రీ లెవల్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ పంచ్ ఈవీ అదరగొట్టింది.అవును మీరు విన్నది నిజమే ఆ కంపెనీ నుంచి నెక్సాన్, కార్వ్, సఫారీ హారియర్‌ల కంటే ఎక్కువ స్కోర్‌ని పంచ్ మాత్రమే సాధించింది. అంటే ఈ లెక్కన నెక్సాన్, హారియర్ ఇతర ఫేమస్ లైనప్స్ కంటే పంచ్ ఈవీ సురక్షితమైన కారుగా ఉంది. ఈ మైక్రో-ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ అన్ని సేఫ్టీ టెస్ట్‌ల్లో మంచి మార్జిన్ స్కోర్‌తో 5-స్టార్ రేటింగ్స్‌ని సాధించింది.GNCAP క్రాష్ టెస్ట్‌లో అడల్ట్స్ (పెద్దల) ప్రయాణికుల సేఫ్టీలో 32కు 31.46 పాయింట్లు సాధించింది. అదేవిధంగా పిల్లల సేఫ్టీలోలో 49కి 45 పాయింట్లు




సాధించి సత్తా చాటింది. ఇప్పటి వరకు టాటా కార్లు ఎదుర్కొన్న క్రాష్ టెస్ట్‌ల్లో మరే ఇతర టాటా కారు ఈ స్కోర్‌ని సాధించలేదు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం టాటా మోటార్స్ ప్రత్యేక ప్లాట్‌ఫామ్ యాక్టి.ఈవీ ఆధారంగా రూపొందించారు.

ఈ ప్లాట్‌ఫామ్ ఆధారంగా వచ్చిన మొదటి ఎలక్ట్రిక్ కారుగా పంచ్ ఈవీ నిలిచింది. ఇందులో సేఫ్టీ విషయానికి వస్తే ఆరు ఎయిర్‌బ్యాగ్స్, యాంటీ బ్రేకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, త్రీ పాయింట్ సీట్ బెల్ట్ వంటి సేఫ్టీ ఫీచర్లను స్టాండర్డ్‌గా అందించారు. పంచ్ ఈవీ స్మార్ట్, స్మార్ట్ ప్లస్, అడ్వెంచర్, ఎంపవర్డ్, ఎంపవర్డ్ ప్లస్ అనే ఐదు వేరియంట్లలో లభిస్తుంది.ఈ తాజా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్లతో కొనుగోలు చేయవచ్చు. ఇది చూడటానికి ఆకర్షణీయమైన లుక్‌లో ఉంటుంది. దీని స్టాండర్డ్



వేరియంట్‌లలో 25 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, లాంగ్ రేంజ్ వేరియంట్ 35 కిలోవాట్ల బ్యాటరీతో వస్తుంది. ఈ పంచ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ స్టాండర్డ్ వెర్షన్ 315 కిలోమీటర్ల రేంజ్‌ని అందిస్తుంది. లాంగ్-రేంజ్ వేరియంట్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 421 కిలోమీటర్ల రేంజ్‌ని అందిస్తుంది.దీనిని 7.2 kWh ఏసీ ఫాస్ట్ ఛార్జర్‌తో 5 గంటల్లో 0 నుంచి 100 శాతం ఛార్జింగ్ చేయవచ్చు. అలాగే 50 kWh డీసీ ఛార్జర్ సహాయంతో దీనిని కేవలం 56 నిమిషాల్లో ఫుల్ ఛార్జ్ చేయవచ్చు. ఈవీని ఈవీ ధరలు రూ .9.99 లక్షల నుంచి రూ .14.29 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ఉన్నాయి.ఇందులో 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 360 డిగ్రీల సరౌండ్ వ్యూ కెమెరా, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, వైర్‌లెస్ ఛార్జర్, 10.25-టచ్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, ఎయిర్ ప్యూరిఫైయర్, సింగిల్



పేన్ పనోరమిక్ సన్‌రూఫ్, క్రూయిజ్ కంట్రోల్, వైర్‌లెస్ స్మార్ట్ ఫోన్ ఛార్జర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. బ్లైండ్ స్పాట్ మానిటర్, 360 డిగ్రీల సరౌండ్ కెమెరా, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఉన్నాయి.దీంతో పాటు రీజియన్ మోడ్స్ కోసం ప్యాడిల్ షిఫ్టర్స్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, టచ్ బేస్డ్ HVAC ప్యానెల్ వంటి ఫీచర్లు ఈ కారుని ప్రత్యేకంగా నిలుపుతాయి. ఇందులో ఇంకా మరెన్నో స్మార్ట్ ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ ఫీచర్లు, సేఫ్టీతో పంచ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ టాటా మోటార్స్ నుంచి అత్యంత సురక్షితమైన ఈవీగా నిలిచింది.

# 17 కిలోల బరువు తగ్గి.. ఆసీస్ టూర్‌కు ఎంపికైన పేసర్

క్రికెటర్లలో తరచూ గాయాలబారిన పడే వారి జాబితాలో ఫాస్ట్‌బౌలర్లే ఎక్కువగా ఉంటారు. పేసర్లు సుదీర్ఘకాలం కెరీర్ కొనసాగించాలంటే తగినంత విశ్రాంతి తీసుకుంటూనే ఫిట్‌నెస్ కూడా కాపాడుకోవాలి. అందుకోసం వారు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. తాను కూడా ఆ కోవకే చెందిన వాడిని అంటున్నాడు హర్షిత్ రాణా. న్యూఢిల్లీకి చెందిన ఈ 22 ఏళ్ల రైటార్మ్ ఫాస్ట్ మీడియం పేసర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యాడు. దేశవాళీ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో సత్తా చాటి టీమిండియా సెలక్టర్ల దృష్టిని ఆకర్షించిన హర్షిత్ రాణా.. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే భారత జట్టుకు ఎంపికయ్యాడు. కంగారూ జట్టుతో ప్రతిష్టాత్మక బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో పాల్గొనే సువర్ణావకాశం ముంగిట నిలిచాడు. మా నాన్న కల ఈ నేపథ్యంలో హర్షిత్ రాణా ఇప్పటిదాకా క్రికెటర్‌గా తన ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్ల గురించి పంచుకున్నాడు. “నేను తరచూ గాయాల బారిన పడేవాడిని. అప్పుడు మా నాన్న కొండంత అండగా నిలబడ్డారు. ప్రతి అడుగులోనూ నన్ను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపారు. ఇంగ్లండ్ గడ్డపై నేను టీమిండియాకు ఆడితే చూడాలనేది మా నాన్న కల. నాకైతే ఎల్లప్పుడూ ఆస్ట్రేలియాలో ఆ జట్టుతో పోటీ పడటం అంటేనే ఇష్టం. ఏదేమైనా ఈరోజు నేను ఈ స్థాయికి చేరానంటే దానికి కారణం మా నాన్నే. ఆస్ట్రేలియా ఆటగాళ్లు మైదానంలో దూకుడుగా ఉంటారు. వారికి అన్నిరకాలుగా పోటీ ఇచ్చేందుకు నేను కూడా సిద్ధంగానే ఉన్నాను” అని హర్షిత్ రాణా పేర్కొన్నాడు. కాగా టీనేజ్‌లో హర్షిత్ ఎదుర్కొన్న ఫిట్‌నెస్ సమస్యల గురించి అతడి తండ్రి ప్రదీప్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు వెల్లడించారు. తరచూ గాయాలు “ముందు వెన్ను నొప్పి, తర్వాత తొడ కండరాల గాయం.. ఆ తర్వాత మోకాలి గాయం.. అనంతరం భుజం నొప్పి.. శరీరంలోని దాదాపు ప్రతీ అవయవానికి ఏదో ఒక సందర్భంలో గాయమైంది. గాయపడ్డ ప్రతిసారీ నేను తనను ఆస్పత్రికి తీసుకువెళ్లేవాడిని. ఆయుర్వేద వైద్యులను కూడా సంప్రదించాను.




ఎవరు ఏ సలహా ఇచ్చినా పాటించేవాడిని. హర్షిత్ ఫిట్‌గా మారేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాము” అని ప్రదీప్ పేర్కొన్నారు. 17 కిలోల బరువు తగ్గి.. లక్కీ ఛాన్స్ కాగా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించేందుకు హర్షిత్ రాణా 17 కిలోల మేర బరువు తగ్గాడు. కఠిన సవాళ్లను అధిగమిస్తూ టీమిండియా తరఫున అరంగేట్రం చేసే దాకా చేరుకున్నాడు. ఇక జింబాబ్వే పర్యటన సందర్భంగా హర్షిత్ తొలిసారి టీమిండియాకు ఎంపికయ్యాడు. ఆ తర్వాత కూడా జట్టుతో ప్రయాణించాడు. కానీ.. తుదిజట్టులో ఆడే అవకాశం మాత్రం రాలేదు. అయితే, మహ్మద్ షమీ ఫిట్‌నెస్ కారణాల దృష్ట్యా జట్టుకు దూరమైన కారణంగా.. ఆస్ట్రేలియా టూర్‌కు ఎంపికయ్యే లక్కీ ఛాన్స్ కొట్టేశాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్–గావస్కర్ ట్రోఫీకి బీసీసీఐ ప్రకటించిన జట్టు రోహిత్ శర్మ (కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్.

# ఆశీష్ మెరిసే.. టైటాన్స్ మురిసే. పట్నా పైరేట్స్‌పై తెలుగు టైటాన్స్ విజయం

ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో ఆతిథ్య తెలుగు టైటాన్స్ ఎట్టకేలకు రెండో విజయం సాధించింది. వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమి నుంచి పుంజుకున్న తెలుగు టైటాన్స్.. సోమవారం హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన లీగ్ దశ మ్యాచ్‌లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌పై మెరుపు విజయం సాధించింది. ప్రథమార్ధంలో వెనుకంజ వేసిన టైటాన్స్.. ద్వితీయార్ధంలో దుమ్మురేపే ప్రదర్శన చేసింది. 2 పాయింట్ల తేడాతో సీజన్లలో రెండో విజయం సాధించి.. వరుస పరాజయాలకు చెక్ పెట్టింది. తెలుగు టైటాన్స్ రెయిడర్లు ఆశీష్ నర్వాల్ (9 పాయింట్లు), పవన్ సెహ్రావత్(5 పాయింట్లు), డిఫెండర్ అంకిత్ (4 పాయింట్లు) రాణించారు. పట్నా పైరేట్స్ తరఫున రెయిడర్లు దేవాంక్(7 పాయింట్లు), అయాన్ (6 పాయింట్లు) రాణించారు. పట్నా పైరేట్స్‌కు మూడు మ్యాచుల్లో ఇది రెండో ఓటమి కాగా.. తెలుగు టైటాన్స్‌కు ఐదు మ్యాచుల్లో ఇది రెండో విజయం కావటం విశేషం. ప్రథమార్ధం హోరాహోరీ :వరుసగా మూడు మ్యాచుల్లో పరాజయం చవిచూసిన తెలుగు టైటాన్స్.. పట్నా పైరేట్స్‌తో మ్యాచ్‌లో సైతం శుభారంభం చేయలేదు. స్టార్ రెయిడర్ పవన్ సెహ్రావత్ తొలి కూతలోనే అవుట్ కాగా.. ఐదు నిమిషాల వరకు అతడు బెంచ్‌పైనే కూర్చుకున్నాడు. ఆరో నిమిషంలో పవన్ సెహ్రావత్ రాకతో తెలుగు టైటాన్స్ పాయింట్ల వేట మొదలైంది. పది నిమిషాల అనంతరం 5–7తో టైటాన్స్ రెండు పాయింట్ల వెనుకంజలో నిలిచింది. కానీ ఆ తర్వాత పట్నా పైరేట్స్‌కు గట్టి పోటీ ఇచ్చింది. పైరేట్స్ రెయిడర్లలో అయాన్, దేవాంక్‌లు మెరువగా.. డిఫెండర్లు దీపక్, అంకిత్‌లు ఆకట్టుకున్నారు. దీంతో ప్రథమార్ధం అనంతరం పట్నా పైరేట్స్ 13–10తో మూడు పాయింట్ల ముందంజలో నిలిచింది. రెయిడింగ్, డిఫెన్స్‌లో పైరేట్స్‌తో సమవుజ్జీగా నిలిచిన టైటాన్స్.. అదనపు పాయింట్ల రూపంలో



ఆధిక్యాన్ని కోల్పోయింది. పుంజుకున్న టైటాన్స్ :విరామం అనంతరం తెలుగు టైటాన్స్ గొప్పగా పుంజుకుంది. ఓ ట్యాకిల్, ఓ రెయిడ్ పాయింట్‌తో 12–13తో పాయింట్ల అంతరాన్ని కుదించింది. పవన్ సెహ్రావత్‌కు ఆశీష్ నర్వాల్ జతకలిశాడు. దీంతో టైటాన్స్ వరుస పాయింట్లు ఖాతాలో వేసుకుంది. ద్వితీయార్ధం తొలి పది నిమిషాల్లో పది పాయింట్లు సాధించిన టైటాన్స్ 20–18తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇదే సమయంలో పట్నా పైరేట్స్ కేవలం ఐదు పాయింట్లు మాత్రమే సొంతం చేసుకుంది. పట్నా పైరేట్స్ రెయిడర్లు దేవాంక్, అయాన్‌లు మెరవటంతో తెలుగు టైటాన్స్‌పై ఒత్తిడి పెరిగింది. 22–21తో ఆధిక్యం ఒక్క పాయింట్‌కు చేరుకుంది. ఈ సమయంలో ఆశీష్ నర్వాల్ సూపర్ రెయిడ్‌తో అదరగొట్టాడు. మూడు పాయింట్లు తీసుకొచ్చి 25–21తో టైటాన్స్‌ను ఆధిక్యంలో నిలిపాడు. పైరేట్స్‌కు అయాన్ సూపర్ రెయిడ్ ఇవ్వగా.. ఆ జట్టు 25–25తో స్కోరు సమం అయ్యింది. ఆఖరు నిమిషంలో ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించిన తెలుగు టైటాన్స్ చివరి రెండు కూతల్లో పాయింట్లు సాధించింది. 28–26తో పట్నా పైరేట్స్‌పై గెలుపొందింది.

# అతి విశ్వాసంతో ఆడటం వల్లే భారత్ ఓడింది: పాక్ మాజీ క్రికెటర్

సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు టెస్టు సిరీస్‌లో భారత్‌కు షాక్ తగిలింది. సునాయసంగా సిరీస్ కైవసం చేసుకుంటుందనుకుంటే ఒక మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను చేజార్చుకుంది. దీంతో భారత జట్టుపై మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతివిశ్వాసంతో ఆడటం వల్లే టీమ్‌ఇండియా ఈ పరాభవాన్ని ఎదుర్కొందని పాక్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ విమర్శించాడు. “350 పైచిలుకు స్కోరును ఛేదించడం చాలా కష్టమని నేను చెప్పాను. ఈ టార్గెట్‌ను అందుకోవాలంటే మొదటి ముగ్గురు బ్యాటర్లలో ఒకరు సెంచరీ చేయాలి. కానీ, భారత బ్యాటర్లు విఫలమయ్యారు. మొదటి టెస్టులో కివీస్ పేసర్లు 17 వికెట్లు తీశారు. రెండో టెస్టులో ఆ జట్టు స్పిన్నర్లు 18 వికెట్లు పడగొట్టారు. భారత ఆటగాళ్లు పేసర్లతోపాటు స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కోలేకపోయారు. బెంగళూరు పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలించగా.. పుణె పిచ్ స్పిన్నర్లకు సహకరించింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో భారత్ ఓటమిపాలైంది. బంగ్లాదేశ్‌పై రెండు రోజుల్లో విజయం సాధించిన భారత్.. శ్రీలంక చేతిలో 2–0తో సిరీస్‌ను కోల్పోయిన న్యూజిలాండ్‌ను తేలిగ్గా ఓడించొచ్చని భావించి




ఉండొచ్చు. దీన్ని బట్టి టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు అతివిశ్వాసంతో ఉన్నారని అర్థమవుతోంది. న్యూజిలాండ్ బాగా కసరత్తు చేసింది. కివీస్ భారత్‌ను ఓడించగలదని ఎవరూ ఊహించి ఉండరు’ అని బసిత్ అలీ పేర్కొన్నాడు. బోర్డర్–గావస్కర్ ట్రోఫీకి మహ్మద్ షమిని ఎంపికచేయకపోవడంపై బసిత్ అలీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. షమి లేకపోవడంతో ఆస్ట్రేలియాలో భారత పేస్ దళం సమస్యలు ఎదుర్కొంటుందని తెలిపాడు.

# టీమిండియాతో సిరీస్‌కే ప్రాధాన్యం.. కెప్టెన్ లేకుండానే టీ20 స్క్వాడ్

నవంబర్‌లో టీమిండియాతో బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీకి ఆస్ట్రేలియా తొలి ప్రాధాన్యం ఇస్తోంది. రెండుసార్లు ఓటమితో సరిపెట్టుకున్న ఆసీస్ జట్టు ఇప్పుడు విజయంతో మురవాలని పట్టుదలతో ఉంది. అందుకనే పాకిస్థాన్‌తో పొట్టి సిరీస్ కోసం టెస్టు ఆటగాళ్లను ఎంపిక చేయలేదు. సోమవారం ఆస్ట్రేలియా సెలెక్టర్లు ప్రకటించిన 13 మందితో కూడిన బృందంలో పలువురు స్టార్ క్రికెటర్లు లేరు. విచిత్రం ఏంటంటే.. పాకిస్థాన్‌తో జరిగే టీ20 సిరీస్‌కు కంగారూ సారథి ఎవరు? అనేది ఇంకా తేలలేదు. త్వరలోనే 13 మందిలో ఒకరిని కెప్టెన్‌గా ప్రకటించే అవకాశముంది. బోర్డర్ గవాస్కర్ సిరీస్ నేపథ్యంలో పాక్‌తో పొట్టి సిరీస్‌కు ఆసీస్ సెలెక్టర్లు సీనియర్లకు విశ్రాంతినిచ్చారు. టీ20 సిరీస్‌లో పొరపాటున గాయపడితే భారత జట్టుతో సిరీస్‌కు కష్టమనే భావనతో కెప్టెన్ ప్యాట్ కమిన్స్, పేసర్లు మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లతో పాటు ఓపెనర్ ట్రావిస్ హెడ్‌లను పక్కన పెట్టేశారు. అయితే.. మ్యాక్స్‌వెల్, ఆడం జంపా వంటి టీ20 స్పెషలిస్ట్‌లను జట్టులోకి తీసుకున్నారు.




ఐపీఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున దంచికొట్టిన యువకెరటం జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. ఆసీస్, పాక్‌ల మధ్య నవంబర్ 16న సిడ్నీ మైదానంలో తొలి టీ20, అనంతరం 18వ తేదీన ఓవల్‌లో రెండో టీ20 జరుగనున్నాయి. ఆస్ట్రేలియా స్క్వాడ్ : జోష్ ఇంగ్లిస్, మాథ్యూ షార్ట్, జేక్ ఫ్రేజర్, అరోన్ హార్డీ గ్లెన్ మ్యాక్స్‌వెల్, స్టోయినిస్, టిమ్ డేవిడ్, సియాన్ అబాట్, గ్జావియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నొలి, నాథన్ ఎల్లిస్, స్పెన్సర్ జాన్సన్, ఆడం జంపా.

# ‘ముంబయి రిటైన్ లిస్ట్‌లో ఆ ముగ్గురు పక్కా- రోహిత్ విషయంలో అలా చేస్తారేమో!’- హర్భజన్




ముంబయి ఇండియన్స్ రిటెన్షన్స్– రోహిత్‌పై హర్భజన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ముంబయి ఇండియన్స్ రిటైన్ చేసుకునే ప్లేయర్ల గురించి సర్వత్రా ఆసక్తి నెలకొంది. అన్ని ఫ్రాంచైజీలు అక్టోబర్ 31 సాయంత్రం వరకు అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాను బోర్డుకు సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ ముంబయి ఫ్రాంచైజీ ఏయే ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటుందో అంచనా వేశాడు. ఈ క్రమంలోనే స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ రిటెన్షన్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ ఈ ముగ్గురు ప్లేయర్లు రిటెన్షన్ లిస్ట్‌లో ఉండడం పక్కా అని హర్భజన్ భావించాడు. అయితే మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను ముంబయి అట్టిపెట్టుకుంటుందా? లేదా అనేది ఆసక్తిగా ఉందన్నాడు.’గత మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్ సరిగ్గా ఆడలేదు. కానీ, అది ఒక ఛాంపియన్ టీమ్. చాలా బలమైన జట్టు. నాకు తెలిసినంతవరకు వారు కచ్చితంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని జట్టును నిర్మించాలని ఆలోచిస్తారు. అయితే, ఈ సంవత్సరం అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తీసుకోదని భావించలేం. గతేడాది హార్దిక్ పాండ్యను కెప్టెన్‌గా నియమించారు. దీంతో అతడిని రిటైన్ చేసుకుంటారని భావిస్తున్నాను. బుమ్రా, సూర్యకుమార్ యాదవ్‌ను కొనసాగిస్తారు. రోహిత్ శర్మను రిటైన్ చేస్తారా? లేదా అనే ప్రశ్న మిగిలి ఉంది”రోహిత్ కెప్టెన్‌గా ఇటీవల టీ20 వరల్డ్ కప్ సాధించాడు. కాబట్టి అతడిని కొనసాగిస్తారనే అనుకుంటున్నా. దీంతో రిటైన్ చేసుకున్న ప్లేయర్ల సంఖ్య నాలుగుకి చేరుతుంది. ఐదో ప్లేయర్ కావాలనుకుంటే మాత్రం తిలక్ వర్మను తీసుకోవచ్చు. ఫ్యూచర్‌లో ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లు గెలవడానికి ఉపయోగపడే ఆటగాళ్లలో తిలక్ వర్మ ఒకరు. బౌలింగ్‌లో వారు రిటైన్ చేసుకోవడానికి చెప్పుకోవడానికి ఎవరూ లేరు. దీంతో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ నేహాల్ వధేరా వారికి మంచి ఆప్షన్’ అని హర్భజన్ పేర్కొన్నాడు. కాగా నవంబర్ చివరి లేదా డిసెంబర్ తొలి వారంలో మెగా వేలం జరగనుంది.

# ఉండేదెవరు? వెళ్లేదెవరు?




ముంబై: వచ్చే ఐపీఎల్ సీజన్ కోసం త్వరలో జరగాల్సి ఉన్న మెగా వేలానికి ముందే పది ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉన్న రిటెన్షన్ జాబితాకు తుది గడువు ముంచుకొస్తోంది.

అక్టోబర్ 31 సాయంత్రం 5 గంటల నాటికి ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్లతో పాటు వదిలేసే క్రికెటర్ల జాబితాను బీసీసీఐకి అందజేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఏ జట్టు ఏ ఆటగాడిని రిటైన్ చేసుకోనుంది? ఎవరిని వదిలించుకోనుంది? ఏ ప్లేయర్ వేలంలోకి వెళ్లనున్నాడు? ఎవరు కోట్లు కొల్లగొట్టే అవకాశముంది? అన్న చర్చోపచర్చలు సాగుతున్నాయి. రిటెన్షన్ నిబంధనల ప్రకారం ప్రతి జట్టు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉండగా ఆయా జట్లు నిలుపుకోబోయే ఆ ఆరుగురు ఎవరు? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

మరికొన్ని గంటల్లో రిటెన్షన్ ప్లేయర్లపై స్పష్టత రానున్నప్పటికీ పలు ఫ్రాంచైజీలు ఇప్పటికే ఆ జాబితాను పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. కీలక ఆటగాళ్లను అట్టిపెట్టుకునే ఫ్రాంచైజీలు పలువురు స్టార్ ప్లేయర్లను వేలానికి వదిలేయడమో లేక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) ఆప్షన్ ద్వారా తిరిగి దక్కించుకోవాలనో చూస్తున్నాయి. వేలానికి వస్తారని అంచనా వేస్తున్న వారిలో రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్), రిషభ్ పంత్ (ఢిల్లీ క్యాపిటల్స్), కేఎల్ రాహుల్ (లక్నో సూపర్ జెయింట్స్) పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గతేడాది హార్దిక్‌ను సారథిగా నియమించిన ముంబై.. రోహిత్‌ను వదిలేస్తుందని గత కొంతకాలంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అటు ముంబై గానీ ఇటు రోహిత్ గానీ బహిరంగంగా ఏ ప్రకటనా చేయలేదు. పంత్ వేలంలోకి వస్తే దక్కించుకోవడానికి చెన్నై సూపర్ కింగ్స్ రెడీగా ఉన్నట్టు సీఎస్కే వర్గాల సమాచారం. ధోనీ ఐపీఎల్ కెరీర్ చరమాంకంలో ఉండటంతో ఆ జట్టు పంత్‌ను దక్కించుకుని వికెట్ కీపర్‌తో పాటు సారథ్య పగ్గాలు అప్పజెప్పుతుందని చర్చ జరుగుతోంది.

ఆరెంజ్ ఆర్మీ నుంచి ఎవరు?

గత సీజన్ ఫైనలిస్టులు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ జట్టు పవర్ హిట్టర్ హెన్రిచ్ క్లాసెన్, సారథి పాట్ కమిన్స్, అభిషేక్ శర్మను రిటైన్ చేసుకోనున్నట్టు వినికిడి. ట్రావిస్ హెడ్, నితీశ్ రెడ్డి కూడా జాబితాలో ఉన్నట్టు తెలుస్తోంది.

రాహుల్‌కు లక్నో కటీఫ్?

2022 సీజన్‌లో కేఎల్ రాహుల్‌కు భారీ ధర చెల్లించి సొంతం చేసుకోవడమే గాక సారథ్య పగ్గాలు అప్పగించిన లక్నో యాజమాన్యం.. అతడిని వదిలించుకునేందుకే సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. విండీస్ ఆటగాడు నికోలస్ పూరన్‌ను టాప్ రిటెన్షన్ (రూ.18 కోట్లు)గా యువ ఆటగాళ్లు రవి బిష్ణోయ్, అయూష్ బదోని, మోహ్సిన్ ఖాన్, మయాంక్ యాదవ్‌ను మిగిలిన ఆప్షన్స్‌గా చేసినట్టు తెలుస్తోంది. గత మూడు సీజన్లలో రెండుసార్లు లక్నోను ప్లేఆఫ్స్ చేర్చినా 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ సందర్భంగా లక్నో యజమాని సంజీవ్ గోయెంకా అందరూ చూస్తుండగానే రాహుల్‌పై దురుసుగా మాట్లాడటం వివాదాస్పదమైంది. అప్పుడే లక్నోను వదిలేసేందుకు రాహుల్ సిద్ధమైనట్టూ గుసగుసలు వినిపించాయి. ఒకవేళ అతడు వేలంలోకి వస్తే సొంతం చేసుకోవడానికి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) సిద్ధంగా ఉన్నట్టు సమాచారం.

# పదేండ్లుగా ఆడుతున్నా.. అతడు వైదొలిగితే నేనే కెప్టెన్



తనదైన రోజున నీళ్లలో ముసలి మాదిరిగా ఎంతటి పెద్ద జట్టునైనా వణికించే బంగ్లాదేశ్ ప్రస్తుతం కెప్టెన్సీ సమస్య ఎదుర్కొంటోంది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో తొలి టెస్టు ఓటమి అనంతరం ‘మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా నేను ఉండలేను’ అంటూ నజ్ముల్ హుసేన్ శాంటో స్పష్టం చేశాడు. దాంతో, అతడి వారసుడిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీనియర్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్ వీడ్కోలు పలకడంతో.. క్రికెటర్లలో ఒకరిని సారథిగా ప్రకటించే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ టెస్టు కెప్టెన్సీపై స్పిన్నర్ తైజుల్ ఇస్లాం ఆసక్తి చూపిస్తున్నాడు. శాంటో పగ్గాలు వదిలేస్తే.. నేనున్నాగా అంటూ సెలెక్టర్లకు ఈ స్పిన్నర్ చెప్పాడు. ‘శాంటో టెస్టు కెప్టెన్‌గా తప్పుకుంటాడనే విషయం నా చెవిన పడలేదు. నిజం చెబుతున్నా అతడు సుదీర్ఘ ఫార్మాట్ పగ్గాలు వదిలేస్తాడని నాకు ఎవరూ చెప్పలేదు. నేను 10 ఏండ్లుగా జాతీయ జట్టుకు ఆడుతున్నా. టెస్టు కెప్టెన్సీ చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. క్రికెట్ అనేది బృందంగా ఆట. ముఖ్యమైన విషయం ఏంటంటే.. జట్టు ఎల్లప్పుడు మంచి స్థితిలో ఉండాలి. అయితే.. బయట జరిగే సంఘటనల వల్ల కొందరు ఆటగాళ్లు ప్రభావితం అవుతుంటారు. మరికొందరు మాత్రం అవేమీ పట్టనట్టు మౌనంగా తమ పని తాము చూసుకుంటారు. తైజుల్ ఇస్లాం నా విషయానికొస్తే.. రిలాక్స్‌గా ఉండాలనుకుంటా. నా పనేంటో దానిపై శ్రద్ధ పెడుతా. కానీ, టీమ్‌లో ఎవరు ఏం అనుకుంటున్నారో తెలియదు. ఎందుకంటే.. ప్రతి ఒక్కరి ఆలోచన తీరు విభిన్నంగా ఉంటుంది. మేము బోర్డు సమావేశాల్లో పాల్గొనం కదా’ అని తైజుల్ తెలిపాడు. శాంటో తర్వాతి కెప్టెన్ అనిపించుకునేందుకు తైజుల్ ఉత్సాహంగా ఉన్నా బోర్డు మాత్రం ఇంకా స్పందించలేదు. ఒకవేళ శాంటో ఎవరి పేరైనా చెబుతాడా అని సెలెక్టర్లు, బోర్డు సభ్యులు వేచి చూస్తున్నారా? అనేది తెలియాల్సి ఉంది. టీమిండియా చేతిలో వైట్‌వాష్ నెల క్రితం పాకిస్థాన్‌పై సొంతగడ్డపై విజయంతో ఆ బాధను మర్చిపోవాలనుకున్నా బంగ్లా ఆటగాళ్ల ఆశ నెరవేరలేదు. మిర్పూర్‌లో జరిగిన తొలి టెస్టు మర్క్‌రమ్ సారథ్యంలోని దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. 7 వికెట్ల తేడాతో విజయం సాధించి 12 ఏండ్ల తర్వాత ఆసియా గడ్డపై మొదటి టెస్టు గెలిచింది. సిరీస్‌లో కీలమైన రెండో టెస్టు అక్టోబర్ 29న ఛత్రోగ్రామ్ వేదికగా మొదలవ్వనుంది. అందువల్ల సఫారీలతో టెస్టు సిరీస్ ముగిశాక నయా కెప్టెన్‌పై బంగ్లా క్రికెట్ బోర్డు ఓ నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

శాసనసభ

మంగళవారం 29 అక్టోబర్ - 2024



## ఎట్టకేలకి శుభం కార్డ్ పలికిన అభిషేక్. నోరెల్లపెడుతున్న నెటిజన్స్

ఇటీవలి కాలంలో సెలబ్రిటీల విడాకుల వార్తలు ఎక్కువగా వింటున్నాం. ఎంతో ప్రేమించి పెళ్లి చేసుకున్నవారు కూడా ఊహించని విధంగా విడిపోతున్నారు.ఈ క్రమంలోనే అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకుల వార్త కొన్నాళ్లుగా దేశం మొత్తాన్ని ఓ ఊపు ఊపేసింది.వీరిద్దరి డైవోర్స్ విషయంలో రోజుకో విషయం వెలుగులోకి వస్తున్నది. అయితే వీరి మధ్య నెలకొన్న దాంపత్య వివాదంలో అసలు విషయం ఏమిటో క్లారిటీ లేకపోవడం గందరగోళంగా మారింది. వీరి విడాకులకి అనేక కారణాలు చెబుతూ వస్తున్నారు. సవ్యంగా సాగుతున్న అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య దాంపత్య జీవితంలో కలతలకు అత్త జయబాదురి, మరదలు నవ్య నందా కారణమనే అంశం అని కొన్ని వెబ్ సైట్స్ ప్రచురించాయి.మరికొందరు ఐశ్వర్యరాయ్.. ఓ డాక్టర్‌తో రిలేషన్ షిప్ పెట్టుకుందని అందుకే అభిషేక్ బచ్చన్ విడాకులు ఇచ్చాడని రాసారు. అనంత్ అంబానీ పెళ్లి వేడుకలలో కూడా ఐశ్వర్యరాయ్ భర్తతో కాకుండా రేఖా తో కలిసి ఫోటోలు దిగడంతో అనుమానాలు మరింత ఎక్కువయ్యాయి. ఇలా రోజుకొక వార్త వినిపించడంతో అందరూ వీరిద్దరూ విడిపోతున్నారు అంటూ రకరకాల వార్తలు వినిపించాయి. ఈ క్రమంలో తాజాగా బాలీవుడ్ ఇంటర్వ్యూ లో పాల్గొన్న అభిషేక్ కి .. ఐశ్వర్యతో 15 సంవత్సరాల వైవాహిక జీవితంలో మీ అందమైన ప్రయాణం ఎలా అనిపించింది..? అని ప్రశ్నించగా.. దానికి అభిషేక్ మాట్లాడుతూ.. నా భార్య అసాధారణమైనది. ఆమె నాకు ఎప్పటికీ మద్దతుదారుగా నిలుస్తుంది అని తెలిపాడు.ముఖ్యంగా సినీ పరిశ్రమ నుండి భాగస్వామిని కలిగి ఉండడం ఎంత గొప్ప ప్రయోజనమో అనేది అర్ధమైంది. ఐశ్వర్య నాకంటే ఎక్కువ కాలం నటనా రంగంలోనే ఉంది. కాబట్టి తాను ప్రతీదీ కూడా అర్థం చేసుకుంటుంది. తాము మాత్రం ఎప్పటికీ కలిసే ఉంటామని గత కొద్ది రోజులుగా నెట్టింట జరుగుతున్న అనేక ప్రచారాలకి శుభం కార్డ్ పలికారు అభిషేక్ బచ్చన్. మరి ఇప్పటికీ రూమర్స్‌కి చెక్ పడుతుందా లేదా అనేది చూడాలి.

## 'రామోజీ ఫిల్మ్ సిటీ' తరహా స్టూడియో ని నిర్మించబోతున్న బాలయ్య.. భూమి ఇప్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్!



5 దశాబ్దాల బాలయ్య బాబు సినీ కెరీర్ లో ఎన్నో ఎత్తుపల్లాలను చూసాడు. సూపర్ హిట్స్, బ్లాక్ బస్టర్స్, ఇండస్ట్రీ హిట్స్ తో పాటు ఘోరమైన డిజాస్టర్ ఫ్లాప్స్ ని కూడా ఎదురుకున్నాడు.అదే విధంగా ఆయన చేయని జానర్ అంటూ ఏది మిగలలేదు. ఆయన తండ్రిగారు ఎన్టీఆర్ తర్వాత అన్ని రకాల పాత్రలు, జానర్స్ చేసిన ఏకైక హీరో బాలకృష్ణ మాత్రమే. కేవలం ఒక నటుడిగా మాత్రమే కాదు, సేవ కార్యక్రమాల్లో కూడా బాలయ్య బాబు తన మార్కుని ఏర్పాటు చేసుకున్నాడు. తన తల్లి బసవతారకం పేరు మీద క్యాన్సర్ హాస్పిటల్ ని నడుపుతూ ఎంతో మంది ప్రాణాలను కాపాడాడు. అర్హత ఉన్నవారికి ఉచితంగా ఎన్నో వేల ఆపరేషన్స్ చేయించాడు. అలాగే రాజకీయ నాయకుడిగా కూడా తనదైన ముద్ర వేసిన సంగతి తెలిసిందే.హిందూపురం నుండి ఏకంగా మూడు సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేసి గెలుపొందిన చరిత్ర ఆయనది. 2019 ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ రాయలసీమ జిల్లాలో కేవలం నాలుగు ఎమ్మెల్యే సీట్స్ మాత్రమే గెలిచింది. ఆ నాలుగు సీట్స్ లో బాలయ్య హిందూపురం సీటు కూడా ఒకటి అంటేనే అర్థం చేసుకోవచ్చు, ఆయనకు జనాల్లో ఎంతటి ఆదరణ ఉంది అనేది. ఇలా ఒక వ్యక్తిగా, నటుడిగా, రాజకీయ నాయకుడిగా బాలయ్య చూడాల్సినవన్నీ చూసేసాడు. అయితే ఆయనకి ఒక కల మిగిలిపోయింది. సినిమా ఇండస్ట్రీ కోసం 'రామోజీ ఫిల్మ్ సిటీ' లాంటి భారీ సినీ స్టూడియో ని నిర్మించాలి అనేది ఆయన చిరకాల కోరిక. కేవలం ఆంధ్ర లోనే కాదు, తెలంగాణ లో కూడా నిర్మించాలని అనుకున్నాడు. కానీ ఆంధ్ర ప్రదేశ్ లో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్థలాలు ఇవ్వలేదు. రీసెంట్ గానే తెలంగాణ లో స్టూడియో కట్టుకోవడానికి రెవిన్యూ శాఖ అనుమతిని ఇచ్చినట్టు తెలుస్తుంది. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ లో కూడా స్థలాలు మంజూరు చేశారట. విజయవాడ, హైదరాబాద్ కి మధ్యలో ఈ స్థలాన్ని కేటాయించినట్టు, అందుకోసం ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేసినట్టు తెలుస్తుంది.కాబట్టి త్వరలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో బాలయ్య సినీ స్టూడియోస్ ప్రారంభం కాబోతున్నాయి అన్నమాట. ప్రస్తుతం హైదరాబాద్ లో టాప్ 2 స్టూడియోస్ అంటే రామోజీ ఫిల్మ్ సిటీ,అన్నపూర్ణ స్టూడియోస్. ఆ తర్వాత రామానాయుడు స్టూడియోస్, సారధి స్టూడియోస్ వంటివి ఉన్నాయి. కానీ ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రం ఒక్క స్టూడియో కూడా లేదు. ఆంధ్ర ప్రదేశ్ లో అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో స్టూడియో ని నిర్మిస్తే సినీ ఇండస్ట్రీ ఇక్కడికి షిఫ్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇండస్ట్రీ మొత్తం ఇక్కడికి షిఫ్ట్ అయ్యాక, రాష్ట్ర అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుంది. మరి బాలయ్య నిర్మించబోయే స్టూడియోస్ ఆంధ్ర ప్రదేశ్ కి సినీ ఇండస్ట్రీ ని షిఫ్ట్ చేసే రేంజ్ ప్రభావం చూపిస్తుందా లేదా అనేది చూడాలి.

## నితిన్ హీరోయిన్ ఇంత దారుణంగా మారిపోయిందేంటి..?





హీరోయిన్ అదా శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన హార్ట్ ఎటాక్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది ఈ భామ.నితిన్ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. నటించిన తొలి సినిమాతోనే సూపర్ హిట్ కావడంతో అదా శర్మ కెరీర్ దూసుకుపోతుందని అనుకున్నారంతా. అయితే ఆమెకు అనుకున్నంత క్లిక్ కాలేకపోయింది. అదా శర్మకు తెలుగులో పెద్దగా ఆఫర్లు దక్కలేదు. ఇదే సమయంలో సెకండ్ హీరోయిన్‌గా నటించడంతో ఆమెకు మెయిన్ హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు.దీంతో బాలీవుడ్ బాటపట్టిన అదా శర్మ, అక్కడ బాగానే ఆఫర్లు పట్టేసింది. తన టాలెంట్‌తో వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ముఖ్యంగా 'ది కేరళ స్టోరీ' సినిమా అదా శర్మ మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఈ సినిమా తర్వాత అదా శర్మ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా మారింది. ప్రస్తుతం అన్ని భాషల్లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అదా శర్మ ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత విషయాలను సైతం పోస్ట్ చేస్తుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలతో పాటు, తన సినిమా విశేషాలను కూడా అభిమానులతో పంచుకుంటుంది ఈ హాట్ బ్యూటీ.అదా శర్మ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోలు చేశారు. ఈ ఫొటోల్లో అదా శర్మ గుర్తు పట్టలేని విధంగా మారిపోయింది. ఈ ఫొటోల్లో అదా శర్మ బామ్మ గెటప్ వేసుకుని ఉంది. "ఎవరో గుర్తుపట్టండి. తప్పు సమాధానం చెబితే హెలికాప్టర్ గిఫ్ట్‌గా ఇస్తాను. మా కొత్త ఎపిసోడ్‌లు వస్తున్నాయి. వచ్చి చూసి ఎంజాయ్ చేయండి. అవి వస్తూనే ఉంటాయి" అంటూ తన పోస్ట్‌కు క్యాప్షన్ జత చేసింది. ప్రజెంట్ అదా శర్మ ఫొటోలు చూసిన వారంతా ఇలా గుర్తుపట్టలేనంతగా మారిపోయిందేంటని అంటున్నారు. 2024లో అదా శర్మ 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చిత్రంతో ప్రేక్షకులను మెప్పించింది. ప్రజెంట్ ఈ అమ్మడు నటించిన 'రీటా సన్యాల్' అనే వెబ్‌సిరీస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ వెబ్ సిరీస్‌లోని ఫొటోలే అదా శర్మ తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం అదా శర్మ షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## ANR జాతీయ అవార్డు అందుకున్న చిరంజీవి



నేడు ఏఎన్నార్ జాతీయ అవార్డ్‌ని మెగాస్టార్ చిరంజీవికి అందించారు. అందుకు సంబంధించిన ఒక ఘనమైన వేడుక కూడా నిర్వహించారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ లో జరిగిన ఈ వేడుకలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తన చేతులమీదుగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఏఎన్నార్ అవార్డును అందజేశారు.నిజానికి 2024 సంవత్సరానికిగానూ మెగాస్టార్ చిరంజీవిని ఏఎన్నార్ జాతీయ అవార్డు వరించింది.ఈ విషయాన్ని శతజయంతి రోజునే అక్కినేని నాగార్జున అధికారికంగా ప్రకటించారు. అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ చిరంజీవికి పురస్కారాన్ని అతిరథ మహారథుల సమక్షంలో ప్రదానం చేశారు. ఈ వేడుకకు చిరంజీవి కుటుంబ సభ్యులు, నాగార్జున కుటుంబ సభ్యులతోపాటు పలువురు నటీనటులు, దర్శక నిర్మాతలు సహా పలు రంగాల ప్రముఖులు హాజరయ్యారు.



## ప్రేక్షకులకు బోర్ కొట్టించొద్దు.. రిస్క్ అనే ఫీలింగే లేదు: మీనాక్షి చౌదరి ఇంటర్వ్యూ

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రానికి, జి.వి. ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించారు మీనాక్షి చౌదరి.లక్కీ భాస్కర్ ఎలా మొదలైంది?గుంటూరు కారం తర్వాత సితార ఎంటర్టైన్మెంట్స్ లో ఇది నా రెండో సినిమా. ఈ మంచి సినిమాలో భాగం కావడం సంతోషం. బాగా ప్రిపేర్ అయ్యి ఈ సినిమాని ప్రారంభించడం గొప్ప విశేషం. అందువల్ల నాది, దుల్కర్ గారిది తెలుగు మాతృభాష కానప్పటికీ మేము ఒక్కరోజు కూడా ఇబ్బంది పడలేదు. దుల్కర్ సల్మాన్ గారు గొప్ప నటుడు. అలాగే మంచి మనిషి. ఆయనతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది.పాత్ర కోసం హోంవర్క్ డబ్బు కారణంగా మధ్యతరగతి మనిషి జీవితంలో, అతని కుటుంబంలో ఎలాంటి మార్పులు వచ్చాయనే దాని చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నేను మొదటిసారి తల్లి పాత్ర పోషించా. ఇది నాకు కొంచెం ఛాలెంజింగ్ గా అనిపించింది. నా చిన్నప్పుడు మా అమ్మ ఎలా ఉండేదో తెలుసుకొని, అందుకు తగ్గట్టుగా పాత్రలో ఒదిగిపోయా, ఇందులో నేను పోషించిన సుమతి పాత్ర ప్రేక్షకులకు చేరువవుతుందనే నమ్మకం ఉంది.కెరీర్ స్టార్టింగ్ లో తల్లి పాత్ర రిస్క్ అనిపించలేదా?మొదటి నుంచి నా ఆలోచన ఏంటంటే మంచి కథలు చేయాలి, మంచి టీంతో పని చేయాలి. వయసుకు తగ్గ పాత్రలే చేయాలని పరిమితిని నటులు పెట్టుకోకూడదు. ఒకే తరహా పాత్రలు చేస్తే నటీనటులకు కాదు, ప్రేక్షకులకు కూడా బోర్ కూడా కొడుతుంది. అందుకే నటిగా పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపించాలని అనుకుంటున్నాను. అందుకు తగ్గట్టుగానే సినిమాలు ఎంచుకుంటున్నాను.సుమతి పాత్ర ఎలా ఉండబోతుంది? భాస్కర్ దగ్గర ఏమీ లేనప్పుడు తనని తనగా ఇష్టపడుతుంది సుమతి. ప్రేమను పంచే కుటుంబం, బ్రతకడానికి అవసరమైనంత డబ్బు ఉంటే చాలు అనుకునే స్వభావం తనది. అయితే దురాశ, డబ్బు కారణంగా భాస్కర్-సుమతి మధ్య ఏం జరిగింది అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమాతో నాకు చిక్ ఒకడు. ఎంతో ప్రతిభ ఉంది. డైలాగ్ లు మర్చిపోకుండా చెబుతాడు. ఎక్స్ ప్రెషదరం ఎంతో నమ్మకంగా ఉన్నాము.

లక్కీ భాస్కర్ ఎలా ఉండబోతుంది?ఎమోషన్స్ బాగుంటాయి. ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఉంటాయి. చూసిన ప్రతి ఒక్కరికి సినిమా కనెక్ట్ అవుతుంది. ఇదొక కామన్ మ్యాన్ కథ. అందరికీ నచ్చుతుంది.



## నేనూ తిరిగి పోరాడగలను!

కన్నీళ్లతో పోరాడేంత ధైర్యం తనలో ఉందని అంటోంది అగ్రతార సమంత. మరి ఆమె పోరాటం ఎవరి కోసమో తెలుసుకోవాలంటే 'సిటాడెల్:హనీ బన్నీ' చూడాల్సిందే.ఆమె, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్‌సిరీస్ ఇది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సిరీస్‌కు రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. విడుదల సమయం దగ్గర పడుతున్న వేళ ప్రచార కార్యక్రమాల్ని పరుగులు పెట్టిస్తోంది సిరీస్ బృందం. తాజాగా ఇందులోని తన పాత్రను పరిచయం చేస్తూ "ఏజెంట్ హనీని కలవండి" అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను పంచుకుంది సమంత."నేనూ తిరిగి పోరాడగలను.. బతకగలను', 'నా కూతుర్ని వీటన్నింటికీ దూరంగా ఉంచడం నా బాధ్యత" లాంటి సంభాషణలతో సాగుతున్న ఈ వీడియోలో సమంత తన యాక్షన్ సన్నివేశాలతో అదరగొడుతుంది. కేకే మేనన్, సిమ్రన్ తదితరులు నటించిన ఈ సిరీస్ వచ్చే నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.